
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
13-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 133, పేజీలు : 10+4 వెల : 6.50

ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ కన్నుమూత

5లో

కోర్టుకు హాజరుపై రాహుల్‌కు మినహాయింపు

# బాలలకు కొత్త భవిష్యత్తు



సోమవారం యర్రగొండపాలెంలో జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేస్తున్న మంత్రి ఆదిమూలపు

## విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం

### పట్టణాభివృద్ధి మంత్రి ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి విద్యార్థులను తయారు చేసేలా విద్యారంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాబివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం యర్రగొండపాలెం నియోజక వర్గ కేంద్రంలోని జడ్పి హైస్కూల్ ఆవరణంలో జగనన్న విద్యాకానుక కిట్లను కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కూమార్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ సోమవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో కిట్లను పంపిణి చేయడం జరిగిందన్నారు. పేదలెవ్వరూ విద్యకు దూరం కాకుండా చేయడంతో పాటు అంతార్జాతీయప్రమాణాలతో వారు

≫2



సోమవారం పల్నాడుజిల్లా క్రోసూరులో 'జగనన్న విద్యాకానుక' కిట్లను విద్యార్థులకు అందజేస్తున్న సిఎం జగన్

స్కూళ్లు ప్రారంభమైన రోజునే 'జగనన్న విద్యాకానుక' కిట్లు పంపిణీ చేసిన సిఎం జగన్

నాలుగేళ్లలో విద్యారంగంపై చేసిన ఖర్చు రూ. 60,329 కోట్లు

విద్యాకానుక కిట్ల కోసం ఈ యేడాది 1,042 కోట్లు

ఈ యేడాది నుంచి టోఫెల్ పరీక్షలకు సిద్ధంచేసే కార్యక్రమం

అమెరికా సంస్థతో ఒప్పందం

**గుంటూరు, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** మన పిల్లలు ప్రపంచంతో పోటీపడాలని, ప్రపంచంలోనే అగ్రగామిగా మన పిల్లలు ఎదగాలని, మన పిల్లలు ఏస్థాయికి వెళ్లినా ప్రపంచాన్ని ఏలే స్థితిలో ఉండాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిపిల్లల చదువుల కోసం, వారి వేసే ప్రతి అడుగునూ నిశితంగా పరిశీలిస్తూ. ఆ ప్రతి అడుగులోనూ వారి విజయాన్ని, కోరుకుంటూ మీ మేనమామ ప్రభుత్వం అడుగులు వేస్తోందని సిఎం అన్నారు. కేవలం నాలుగేళ్ల పాలనలోనే విద్యారంగంపై, పిల్లల కోసం వైఎస్సార్సీ ప్రభుత్వం చేసినఖర్చు రూ.60,329 కోట్లు అని చెప్పటానికి సంతోషిస్తున్నానని అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరులో వరుసగా నాల్గవ ఏడాది 'జగనన్న విద్యా కానుక' కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించారు. ఈసందర్భంగా క్రోసూరులో ఏర్పాటు

≫2

# ఎస్సీ ప్రాంతాల్లో ఇంటింటికి కొళాయి

- రూ. 3,853.93 కోట్లతో మంచినీటి వ్యవస్థ
- 45,13,256 కుటుంబాలకు లబ్ధి
- పటిష్టమైన డ్రైనేజి వ్యవస్థ: సిఎం జగన్

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏస్సీ ఆవాశిత ప్రాంతాల్లో మంచినీరు సరఫరా పకడ్బందిగా అందించేందుకు సిఎం జగన్ కీలకాదేశాలను అనుసరించి ప్రభుత్వ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారం అందించిన వివరాలను బట్టి ఏస్సీ కాలనీల్లో ప్రతి ఇంటికి కుళాయి ఉండాలన్నది సిఎం జగన్ ఆదేశం. మంచినీటి పైపులైన్ల ఏర్పాటుతో పాటుగా మురుగు నీటి వ్యవస్థను పటిష్టంగా రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఏస్సీ ఆవాశిత ప్రాంతాల్లో ఎన్ని ఇళ్లు ఉన్నది గుర్తించి, ప్రతిఇంటికి మంచినీటి పైపులైను ఏర్పాటు చేయాలన్నారు.ఇందు కోసం జల్‌జీవన్ మిషన్ (జెఎంఎం) రూ.3,853.93 కోట్లు నిధులతో 45,13,256 మంది ఎస్సీ కుటుంబాలకు మేలు చేయాలని ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో చేపట్టిన పనులన్ని వేగవంతంగా పూర్తి చేసుందుకు చేపట్టే చర్యలు సతర్వం జరగాలన్న సిఎం జగన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన క్రమంలో అధికార యంత్రాంగ సంబంధింత పనులను చేపట్టింది. అత్యవసరమైన రక్షిత మంచి నీటి సౌకర్యాన్ని మెరుగు పరచాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులను ఆదేశించారు.

పనులకు అడ్డంకులు లేకుండా చూడటం, వేగంగా జరిగేలా చూడటం, బిల్లు చెల్లింపు వంటి అన్ని అంశాలను ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్ర స్థాయి నుంచి పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, మైదాన ప్రాంతాల్లో అవసర మైన మేరకు మంచినీటిని అందించడం కోసం కృషి చేస్తోంది. గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) యంత్రాంగం సమన్వయంతో ప్రస్తుత వేసవిలో ఎక్కడా మంచినీటి కొరత తలెత్తకుండా అధికార యం త్రాంగం వ్యవహరించడం అభినందనీయమని అధికారులను సిఎం జగన్ అభినందించారు. రాష్ట్రంలో జల్‌జీవన్



మిషన్‌ద్వారా ఎస్సీ,ఎస్టీ, మైదాన ప్రాంతాల్లో మొత్తం రూ.25,485.36 కోట్లు అంచనాతో 71,201 పనులు చేపట్టాలని ప్రతిపాదించారు. ఎస్సీ ప్రాంతాల్లో రూ.3,853.93 కోట్లతో తొలి దశ పనులు ప్రారంభమయ్యాయి. ఈ విషయంలో పనులు వేగవంతంగా జరగా

≫2



## రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్ కల్యాణ్ హోమం

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర శ్రేయస్సు కోసం జనసేనపార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ హోమం నిర్వహించారు. సోమవారం ఉదయం 6.55గంటలకు ఇక్కడి జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రాంగణంలో సంప్రదాయబద్దంగా పట్టు వస్త్రాలు ధరించి పవన్ యాగశాలకు వచ్చారు. సంప్రదాయక మంత్రోచ్చరణ అనంతరం దీక్షను చేపట్టారు. ధర్మో రక్షతి రక్షితః అనే ధార్మిక సూత్రాన్ని మనసా వాచా కర్మణా విశ్వసించే పవన్ ఈ యాగాన్ని ప్రజల కోసం చేపట్టారని జనసేన పార్టీ నాయకులు తెలిపారు.

ఈ క్రమంలోనే ధర్మ పరిరక్షణ, సామాజిక పరివర్తన, ప్రజాక్షేమం,ప్రకృతి విపత్తుల నివారణ చేసారు. ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సకల సౌభాగ్యాలతో విరాజిల్లాలనే ఆకాంక్షతో యాగశాలలో ఐదుగురు దేవతా మూర్తులను ప్రతిష్టించారు.

≫2

## శుభకార్యానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు

### నల్లజర్ల మండలంలో ఘోర ప్రమాదం

### ఆరుగురు అక్కడికక్కడే మృతి

### మరో ఇద్దరిని రాజమహేంద్రవరం తరలింపు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**రాజమహేంద్రవరం బ్యూరో, జూన్ 12, (ప్రభాతవార్త) :** ఓ కుటుంబం శుభకార్యానికని హైదరాబాద్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. తిరిగి వెళ్తున్న తరుణంలో ఆగి ఉన్న ఓ లారీని వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వారిని మృత్యువు కబళించింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి..

నల్లజర్ల మండలం అనంతపల్లి 21వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ వివాహానికి కారులో వెళ్లి హాజరై తిరిగి రాజమహేంద్రవరం నివాసానికి చేరుకుంటున్న తరుణంలో నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద ఆగి ఉన్న లారీని అతివేగంగా వస్తూ ఢీకొట్టింది.

ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మృతిచెందారు. కారులో మొత్తం ఎనిమిది మంది ప్రయాణిస్తున్నారు. అందులో ఉన్న ఆరుగురు మృతిచెందగా మరో ఇద్దరిని రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్‌లో వివాహ కార్యక్రమాన్ని చూసుకుని మరో 45 కిలోమీటర్లలో గమ్యం చేరే తరుణంలో మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో వారిని కబళించింది. మరణించిన వారిలో ఇద్దరు పురుషులు, ముగ్గురు మహిళలు, 8నెలల చిన్నారి ఉన్నారు. ఆత్రేయపురం మండలం వలిచేరు గ్రామంకు మిద్దె సత్యనారాయణ (46) ఈయన రాజమండ్రి ప్రకాష్‌నగర్‌లో ఉంటున్నారు. మిద్దె తేజ (25), మిద్దె అరుణ (20), పోలవరం మండలం ఎల్ఎన్‌డి పేటకు చెందిన దాసరి శ్రావణి, రేలంగి శ్రీలక్ష్మి (50), 9 నెలల బాబు మృతిచెందిన వారిలో ఉన్నారు. ఈ దుర్ఘటనలో చాగల్లు మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, ఊనగట్ల,

≫2

## వైఎస్సార్సీ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు



### ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం

### సీమకు అన్యాయం చేసిన సిఎం: లోకేష్

**బద్వేలు, జూన్ 12 ప్రభాతవార్త :** వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు రాయలసీమ ప్రజలను మోసం చేయడమే కాకుండా, ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక జగన్‌మోహన్ రెడ్డి నట్టేట ముంచారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా 124వ రోజు సోమవారం బద్వేలులోని ఆర్టీసి సర్కిల్ వద్ద మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డి, కైవల్యా రెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన 4 సంవత్సరాలలో రైతుల ఆత్మహత్యలు తప్ప, ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. ఆనాడు ఎన్.టి.రామారావు, వీరారెడ్డి కృషితో బ్రహ్మంసాగర్ ప్రాజెక్టు నిర్మించి రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి చేయగా తరువాత వచ్చిన ప్రభుత్వాలు ప్రాజెక్టులపై, కాలువలపై దృష్టిపెట్టక పోవడంతో ఇప్పటికే వందల ఎకరాల భూమి బీళ్లుగా మారిందన్నారు. దేశంలోనే మన రాష్ట్రం ఆత్మహత్యలు చేసుకున్న వాటిలో మూడవ స్థానంలో ఉందని, ఇదంతా జగన్‌మోహన్ రెడ్డి మాట తప్పడం వల్లే జరిగిన తప్పదాలు అన్నారు. జగన్‌మోహన్ రెడ్డికి పులకేసి అని నామకరణం చేస్తున్నామని, ఏ ఒక్క పని చేయకుండా తాడేపల్లిలో కూర్చొని వ్యవహారాలు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

లోకేష్‌ది అంబేద్కరిజం అయితే, జగన్‌ది సైకో ఇజం అని, గజదొంగలపార్టీగా వైఎస్సార్సీ ఉందని, అంతా మాయ చేస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ దోపిడీలకు పాల్పడుతున్నారన్నారు. ఇసుక దోపిడీతో వేల కోట్లు సంపాదించారన్నారు. రాయలసీమలో 8 పార్లమెంటు స్థానాలు, 39 అసెంబ్లీ స్థానాలు వైఎస్సార్సీకి ఇస్తే ఒక్క అభివృద్ధి పనికూడా చేపట్టలేదని, రైతు

≫2

# తీరం 'అల'కల్లోలం



గుజరాత్, ముంబయిలో బిపర్జాయ్ తుఫాన్ ప్రభావం ఉధృతం

150 కిమీ వేగంతో గాలులు, భారీ వర్షం

ప్రధాని మోడీ ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష

**న్యూఢిల్లీ,జూన్ 12:** అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాను రాను రాను అతితీవ్ర తుపానుగా మారి గుజరాత్‌లోని కొన్ని తీరప్రాంత జిల్లాలను అతలాకుతలం చేస్తుండటంతో ప్రధానిమోడీ అత్యున్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. తీరప్రాంత వాసులను తక్షణమే సురక్షితప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర అధికారులను ఆదేశించారు. అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రక్షణ చర్యలు మరింత కట్టుదిట్టచేయాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని, తక్షణమే నష్టనివారణ చర్యలు చేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 24 గంటలు పనిచేసే కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేయాలని మోడీ సూచించినట్లు పిఎంఒ ఒక ప్రకటన విడుదలచేసింది.

తుపాను పరిస్థితులను కేంద్ర హోంశాఖ ఎప్పటికప్పుడు పరిశీలి స్తోందని తెలిపింది. ఇప్పటికే 12 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అక్కడకు పంపించామని, మరో 15 బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. బిపోర్ జాయ్ తుపాను ఈనెల 14 వరకూ ఉత్తరదిశగా కదులుతూ తర్వాత గుజరాత్‌లోని సౌరాష్ట్ర కచ్ ప్రాంతాలమీదుగా తీరం దాటుతుంది.15వ తేదీ మధ్యాహ్నానికి గుజరాత్‌లోని మాండ్వి, పాకిస్థాన్‌లోని కరాచీలమధ్య జఖావో పోర్ట్‌సమీపంలో తీరం దాటుతుందని, ఆసమయంలో గంటకు గరిష్టంగా 125నుంచి 150 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలెవ్వరు ఇళ్లనుంచి బయటికి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధానిమోడీ తన సమీక్షలో సూచించారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాల

≫2

## తెరచుకొన్న బడులు

### వారం రోజులు ఒక్కపూట మాత్రమే

**విజయవాడ,జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాలలు సోమవారం తెరుచుకున్నాయి. తీవ్ర ఎండలు కొనసాగుతుండటంతో వారం పాటు అంటే ఈ నెల 17వ తారీఖు వరకు ఉదయం 7.3 0గంటల నుంచి 11.30 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఎడ్యుకేషన్ కరిక్యూలమ్ దెబ్బతినకూడదనే లక్ష్యంతో పాఠశాలలను అనుకున్నట్లుగానే నేడు ప్రారంభించామని విద్యాశాఖామంత్రి బొత్స తెలిపారు. ఇదే సందర్భంలో ఎండలు వలన పిల్లలకు ఇబ్బంది ఉండకూడదని, పని వేళల మార్పుతో పాఠశాలలను తెరవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అంతే కాకుండా ఈ నెల నేటి నుంచి 17వ తేది వరకు జగనన్న విద్యాకానుక వారోత్సవాలను నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం ముందుగానే నిర్ణయించింది, సిఎం జగన్ విద్యాకానుక పంపిణీ పల్నాడు జిల్లాల్లో అట్టహాసంగా ప్రారంభించారు. దాదాపు అన్ని పాఠశాలల్లోను విద్యాకానుక స్థానిక ఎంఎల్‌ఏలు, జెడ్పీటీ చైర్మన్లు, ఎంపీపీలు అందించారు. ఇక ఈ నెల 19వ తేది నుంచి విద్యా ప్రణాళిక షెడ్యూలు ప్రకారం పాఠశాలలు పూర్తి స్థాయిలో నడుస్తాయని విద్యామంత్రి తెలిపారు. పాఠశాల తెరచిన రోజే జగనన్న విద్యాకానుకను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.



జగనన్న విద్యాకానుక కార్యక్రమంలో బాలలతో సిఎం జగన్

# విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన సిఎం జగన్

**గుంటూరు, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం వరుసగా నాల్గవ ఏడాది 'జగనన్న విద్యాకానుక' కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా క్రోసూరుకు సోమవారం విచ్చేశారు. ఈసందర్భంగా సిఎంకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, పార్టీ ముఖ్యనేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా క్రోసూరులో ఏపి మోడల్ స్కూల్‌ను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సందర్శించి డిజిటల్ తరగతి గదులను పరిశీలించారు. క్లాసు రూములో విద్యార్థులతో ముచ్చటించి పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. ఇంటరాక్టివ్ ప్యాడ్ ప్యానల్‌పై 'ఆల్ ది బెస్ట్' అని రాసి విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలిపారు.

# రైతుల ఆత్మహత్యలు

≫లను నట్టేట ముంచడమే కాకుండా వారిపై భారం మోపారన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేక ప్రజలు అల్లాడిపోతున్నారని, ఒకప్పుడు టిడిపి ప్రభుత్వంలో 100 రూపాయలు వచ్చే కరెంటు బిల్లు నేడు వెయ్యి రూపాయలు రావడానికి కారణం 4 సంవత్సరాల పాలనలో 9 సార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంటు బిల్లులు పెంచమని మాట చెప్పి మాట తప్పారన్నారు. అలాగే నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేశారని, ఈ రాయలసీమలో ఒక్క పరిశ్రమ కూడా నిర్మించలేదన్నారు. డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. టీడీపి అధికారంలోకి వస్తే 5 సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటానని వారు పేర్కొన్నారు. కబ్జాల పేరుతో ప్రభుత్వ భూముల ఆస్థులు కాజేసి కోట్లు సంపాదించడమే కాకుండా పేదవారి నోరు కొడుతున్నారన్నారు. బద్వేలు ఎమ్మెల్యే భూమినే కబ్జా చేసిన ఘనత వైఎస్సార్సీ నాయకులదని, ఆమె కలెక్టర్‌కు ఆర్డీవోకు మొరపెట్టుకునే దుస్థితి ఏర్పడిందంటే ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఇక్కడ ఉండే నాయకులు దోచుకోవడం ప్రారంభించారన్నారు. బద్వేలు గెలుపు కోసం కృషి చేయండి, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాపై వేసుకోవడమే కాకుండా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నేత రితీష్ రెడ్డి ప్రజలకు ఇచ్చే ప్రతి మాట నా మాటగా భావించి కష్టపడి పనిచేసి గెలుపు కోసం కృషి చేయండి, రాబోయే రోజులలో బద్వేలును సస్యశ్యామలం చేసే బాధ్యత నాదని ప్రజలకు హామీ ఇచ్చారు. జగన్‌మోహన్ రెడ్డి ఉప ఎన్నికల కోసం బద్వేలును అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి తప్పడమే కాకుండా కాంట్రాక్టర్లను ఆదుకుంటున్న ఘనత వారిదని, మనకు అలాంటి ఇబ్బందులు ఉండవని, మన గెలుపు అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, మాజీ మంత్రులు చంద్రమోహన్ రెడ్డి తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలలకు కొత్త భవిష్యత్తు

≫చేసిన భారీ బహిరంగసభలో విద్యార్థులు, తల్లిదండ్రుల నుద్దేశించి సిఎం ప్రసంగించారు. వేసవి సెలవులు ముగిసిన తర్వాత సోమవారం నుంచి బడితలుపులు తెరుచుకున్నాయన్నారు. బడిగంట మోగక ముందే బడికి వెళ్లే పిల్లలందరికీ కానుకల గంటలను వైఎస్సార్సీ ప్రభుత్వం ఇవాళ మోగిస్తోందని అన్నారు. స్కూళ్లు తెరవాగానే పుస్తకాల కోసం, యూనిఫాం కోసం ఏ ఒక్క పాప, బాబు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో వరుసగా నాల్గవ ఏడాది కూడ జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. ఇవాళ జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రతి ప్రభుత్వ స్కూల్, ఎయిడెడ్ స్కూళ్లలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికీ ప్రభుత్వం ఉచితంగా విద్యాకానుక కిట్‌ను అందజేయనుందని తెలిపారు. ఈకిట్‌లో ప్రతి విద్యార్థికి కుట్టుకూలితో సహా 3 జతల యూనిఫాం, ఒక స్కూల్ బ్యాగ్, బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, ఒక జత షూ, రెండు జతల సాక్స్, ఒక బెల్ట్ ఇవన్నీ కాకుండా పిల్లలందరికీ ఇంగ్లీషు నుంచి తెలుగుకు అనువదించటానికి ఒక డిక్షనరీ, ఇవన్నీ పిల్లలకు విద్యాకానుక కిట్ ద్వారా ఇవ్వనున్నామని తెలిపారు.

పిల్లల చదువులు, వారి బడులు, వసతులు, చివరికి బడి తెరిచే సమయానికల్లా వారికి విద్యాకానుక కిట్, వీటన్నింటిపై ధ్యాస పెడుతూ, క్వాలిటీ కూడ మరింత మెరుగుపరుస్తూ, ఈ ఏడాది విద్యాకానుక కిట్‌లో మెరుగైన మార్పులు తీసుకొచ్చామన్నారు యూనిఫాం క్లాత్ గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ క్లాత్ ఇస్తున్నామని తెలిపారు. పిల్లలందరూ చక్కగా కన్పించాలని, యూనిఫాం డిజైన్‌లో ఈ ఏడాది మెరుగైన మార్పులు తీసుకొచ్చామన్నారు గత ఏడాది వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా బ్యాగ్‌సైజ్‌ను కూడ పెంచి మరింత మెరుగైన బ్యాగ్‌ను, షూస్ ఇవ్వటం జరుగుతోందని అన్నారు. బైలింగ్వల్ పాఠ్యపుస్తకాలను కూడ మరింత మెరుగుపరుస్తూ ఇవ్వటం జరుగుతోందని సిఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాకానుక కిట్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరుగుతోందని అన్నారు చిన్న పిల్లలు ఓటర్లు కాదు, వీరి గురించి పట్టించుకోవల్సిన అవసరం లేదు అనే పరిస్థితి గతమని, కానీ ఈ రోజు ఆ పిల్లలు జగన్‌మామ ప్రభుత్వంలో విద్యాకానుక పండుగ కార్యక్రమంలో ప్రతి స్కూల్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, ప్రజాప్రతినిధులందరూ పాల్పంచుకుంటారని, చెప్పేందుకు పిల్లలకు మంచి మేనమామగా సంతోషిస్తున్నానని అన్నారు. విద్యాకానుక కిట్స్ కోసం అయ్యే ఖర్చు అక్షరాలా రూ.1042 కోట్లు అన్నారు. మన పిల్లలందరికీ మంచి చేయటానికి వారి మేనమామ ముందుకొచ్చాడని అన్నారు. 43.10 లక్షల మంది పిల్లలకుమంచి జరిగేలా విద్యాకానుక ఒక్కొక్క కిట్ కోసం రూ.2400 ఖర్చుచేసి పిల్లలకు అందజేస్తున్నామని తెలిపారు. విద్యాకానుక పథకం మీదనే ఈ నాలుగు సంవత్సరాల కాలంలో అక్షరాల రూ.3366 కోట్లు ఖర్చు చేశామని చెప్పటానికి గర్వపడుతున్నానని అన్నారు.

**8వ తరగతి పిల్లలకు ఆఫ్‌లైన్‌లో బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌ల పంపిణీ**

8వ తరగతి పిల్లలకు ఆఫ్‌లైన్‌లో కూడ పనిచేసేలా ప్రీలోడెడ్ బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లు పంపిణీ చేశామన్నారు. పిల్లలతోపాట టీచర్లకు కూడ ట్యాబ్‌లు ఇవ్వటం జరిగిందన్నారు. అక్షరాల 5,18,740 ట్యాబ్‌లు రూ.685 కోట్లు ఖర్చుచేసి గత ఏడాది అందజేశామని గుర్తుచేశారు.. మళ్లీ ఈఏడాది మీ జగన్ మామయ్య పుట్టిన రోజున డిసెంబర్ 21న 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లు ఇవ్వటం జరుగుతుందన్నారు. నాడు-నేడు పూర్తయిన దాదాపు మొదటి ఫేజ్‌లో 15750 స్కూళ్లలో 6 నుంచి పైతరగతులు దాదాపు 30, 230 తరగతి గదుల్లో డిజిటల్ బోధనను జూలై12 న ప్రారంభిస్తున్నామని అన్నారు. రెండో ఫేజ్‌లో మరో 22 వేల స్కూళ్లలో , మరో 16 వేల యూనిక్ స్కూల్స్‌లో డిసెంబర్ 21వ తేదీన మరో 31,700 ఐఎఫ్‌బీ ప్యానల్స్‌ను కూడ ప్రారంభించటం జరుగుతుందన్నారు.

## పన్నుల వాటాకింద రాష్ట్రానికి రూ. 4787 కోట్లు విడుదల

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పన్నులు.సుంకాల్లో రాష్ట్రాల వాటా కింద కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ సోమవారం నిధులను విడుదల చేసింది.జూన్ నెలకుగాను,మూడో విడుత కింద మొత్తం రూ.1,18.20 కోట్లు విడుదల చేసింది. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు4,787 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు విడుదల చేసారు. జూన్ నెలలో చెల్లించాల్సిన విడుతతో సాటు ఒక విడుత అడ్వాన్స్ మొత్తాన్ని సైతం విడుదల చేసినట్లు ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ మొత్తాన్ని మూలధన వ్యయాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు వేగవంతానికి వినియోగించాలని రాష్ట్రాలకు ఆర్థిక శాఖ సూచించింది. ప్రధాన ప్రాజెక్టులు,స్కీముల అమలుకు అవసరమైన నిధులు అందించే ఉద్దేశంతో ఈనిధులు విడుదల చేసినట్లు తెలిపింది.ఇందులో భాగంగా పన్నుల వాటా కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.4,787 కోట్లు నిధులు విడుదల చేసింది. కేంద్రం వసలు చేసే పన్నుల్లో 41శాతం వాటాను కేంద్రం రాష్ట్రాలకు అందిస్తోంది.



సముద్రంలో ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధనౌకలో యోగా సాధన చేస్తున్న నావికులు, సైనికులు

# తీరం 'అల'కల్లోలం

≫న్నారు. సౌరాష్ట్ర, కచ్‌ప్రాంతాల్లో సముద్రం ఈ తుపానుకారణంగా మరింత కఠిన స్థాయి అలలతో అలజడి రేపుతుందని ఐఎంఎడి వెల్లడించింది. కచ్, జామ్‌నగర్, మోర్బి, గిర్‌సోమ్‌నాథ్, పోర్బందర్, దేవ్‌భూమి ద్వారక జిల్లాలు తీవ్రస్థాయిలో ప్రభావితం అవుతాయని ఐఎండి వెల్లడించింది. భారీ వర్షంతోపాటు 150 కిలోమీటర్ల వేగంతో ఈనెల 13నుంచి 15వరకూ ఈదురు గాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను కచ్‌జిల్లానుంచి అధికారులు తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం రాష్ట్ర అత్యవసర నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి అక్కడి కోస్తాజిల్లాల తుపాను సన్నద్ధతను సమీక్షించారు. గుజరాత్, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, లక్షద్వీప్ ప్రాంతాలనుంచి మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని ఆదేశించారు. అంతర్జాతీయ జలవనరుల నిబంధనలకు అనుగుణంగా ఓడరేవుల్లో ఎప్పటికప్పుడు తపాను హెచ్చరికల సూచీలు ప్రకటించాలని, ప్రతికూల వాతావరణ హెచ్చరికలు తక్షణమే జారీచేయాలని సూచించారు. ముంబయిలో విమానరాకపోకలు కూడా దెబ్బతిన్నాయి.

అనేక విమానసర్వీసు లను రద్దుచేసారు, మరికొన్ని సర్వీసుల్లో జాప్యం జరిగింది. పాకిస్థాన్‌ప్రభుత్వం కూడా సింధ్, బెలూచిస్తాన్‌ప్రాంతాలను అప్రమత్తం చేసింది. ఈనెల 13వ తేదీ రాత్రి సింధ్, మక్రన్ ప్రాంతాల్లో భారీ వర్షంత ఈదురుగాలులు ఉంటాయని పాక్ వాతావరణశాఖ హెచ్చరించింది. ఈతుపానకు బంగ్లాదేశ్ వాతావరణశాఖ బిపార్‌జాయ్ అని పేరుపెట్టింది. దీనికి అర్థం ఉపద్రవం లేదా ప్రకృతి వైపరీత్యం అని బెంగాలిలో అర్థం వస్తుంది.

# తిరిగిరాని లోకాలకు

≫ మీనాపురం గ్రామాలకుచెందిన ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. మిగిలిన వారు రాజమండ్రి పట్టణానికి చెందిన వారు.ఆత్రేయపురం మండలం వెలిచేరు గ్రామంకు చెందిన మిద్దె సాయి, చాగల్లు మండలం మీనా నగరంకు చెందిన ఆతుకూరి దుర్గలకు గాయాలయ్యాయి.ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సంఘటనా స్థలాన్ని కొవ్వూరు డిఎస్పి వర్మ పరిశీలించారు. జాతీయ రహదారిపై లారీని ఆపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డిఎస్పి తెలిపారు.

## ప్రేమ వేధింపులు తాళలేక విద్యార్థిని బలవన్మరణం

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా గన్నవరంలో ఇంజినీరింగ్ మొదటి చదువుతున్న ఓ విద్యార్థిని బలవన్మరణానిక పాల్పడింది. ఇంట్లో ఎవ్వరులేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అనుమానంతో తల్లిదండ్రులు ఆమె ఫోన్‌ను పరిశీలించారు. గన్నవరానికి చెందిన ఓ పెళ్లయిన వ్యక్తి ప్రేమ పేరుతో ఆమెను వేధింపులకు గురిచేస్తున్నట్లు గుర్తించారు.అతడికి ఇద్దరు పిల్లలు కుడా ఉన్నారు.ఆ వ్యక్తికి దేహశుద్ధి చేసిన కుటుంబ సభ్యులు అనంతరం పోలీసులకు అప్పగించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 985555
2nd Prize Rs.7000/- 20159
3rd Prize Rs.3500/-
14431 16461 16604 22081 26066
47676 65748 69938 73746 99848
4th Prize Rs.200/-
2271 2574 3442 4652 6699 7165 9567
9573 9662 9701
5th Prize Rs.100/-
1337 1795 3000 6594 6919 7029 8525
8855 9292 9525
6th Prize Rs.50/-
0181 2330 3857 4698 6467 7642 9299
0211 2384 3888 4801 6520 7682 9343
0241 2704 4064 5099 6563 7870 9403
0341 2711 4184 5163 6614 8363 9412
0866 2725 4195 5209 6943 8365 9436
1030 2927 4201 5341 6997 8623 9465
1050 3043 4229 5723 7011 8676 9474
1077 3140 4248 5895 7037 8775 9806
1291 3172 4287 5899 7119 8908 9914
1430 3219 4528 6042 7180 8971 9973
1458 3254 4535 6077 7281 8997
1736 3443 4554 6231 7405 9021
2074 3608 4592 6352 7456 9088
2277 3617 4640 6353 7503 9118
2322 3659 4694 6357 7511 9208

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 568934
2nd Prize Rs.7000/- 96534
3rd Prize Rs.3500/-
04945 14342 14709 15324 40612
48077 49506 68581 77611 87725
4th Prize Rs.200/-
2691 3319 3389 3818 4574 5205 6183
6463 7285 9887
5th Prize Rs.100/-
1640 2343 2649 2789 3232 3757 5722
6969 8278 9902
6th Prize Rs.50/-
0019 1879 3112 4193 5888 7511 9064
0043 1938 3162 4259 5902 7516 9143
0111 2088 3213 4341 6097 7553 9217
0577 2209 3259 4426 6151 7557 9320
0647 2230 3269 4564 6359 7567 9381
0755 2399 3305 4740 6361 7697 9498
1131 2535 3321 4963 6589 7829 9547
1166 2557 3366 5157 6622 7952 9557
1178 2616 3443 5345 6687 7973 9626
1198 2759 3480 5352 6720 8019 9728
1295 2835 3552 5370 7116 8029
1499 2836 3600 5427 7126 8061
1769 2906 3605 5465 7240 8241
1820 2993 4029 5604 7329 8505
1843 3032 4179 5606 7451 8553

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:12/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 247215
2nd Prize Rs.7000/- 40875
3rd Prize Rs.3500/-
11080 34469 41331 42364 51989
52424 53831 65875 74019 77697
4th Prize Rs.200/-
0266 0560 1407 1623 2123 2715 3417
3819 5305 8696
5th Prize Rs.100/-
0267 1702 2615 3859 6698 6760 8556
9113 9337 9386
6th Prize Rs.50/-
0017 2126 3878 5233 6519 7985 9072
0330 2307 3920 5324 6541 8106 9455
0665 2460 3982 5392 6583 8242 9618
0806 2565 4024 5496 6688 8350 9653
0855 2630 4181 5578 6873 8389 9657
0954 2662 4398 5602 6878 8400 9848
0999 2701 4542 5729 6905 8413 9867
1065 2802 4625 5871 6997 8465 9922
1268 2954 4633 6087 7077 8766 9935
1299 2956 4661 6127 7203 8815 9947
1525 3156 4680 6156 7335 8853
1697 3247 4738 6184 7673 8864
1750 3483 4883 6274 7757 8890
2101 3597 5162 6400 7796 8989
2112 3640 5167 6484 7964 9003

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 923457
2nd Prize Rs.7000/- 08619
3rd Prize Rs.3500/-
00233 05324 06703 08362 24026
41325 52476 72688 80005 95331
4th Prize Rs.200/-
1933 3511 4234 4442 5131 6274 6842
7170 8166 8904
5th Prize Rs.100/-
1637 2066 3832 4919 5697 6485 7753
8101 8943 9205
6th Prize Rs.50/-
0037 1067 2175 3389 4941 6547 8856
0170 1101 2203 3418 4946 6657 8915
0269 1167 2399 3522 5145 6854 8930
0402 1316 2454 3544 5257 6937 9070
0464 1472 2472 3582 5574 7014 9092
0556 1491 2508 3597 5647 7039 9368
0593 1613 2587 3761 5698 7217 9426
0779 1614 2714 3794 5739 7571 9479
0799 1773 2877 3929 5777 8069 9528
0801 1863 2973 3960 5829 8105 9854
0889 1983 3189 4150 5977 8268
0903 2000 3249 4505 6328 8313
1034 2050 3275 4556 6347 8344
1045 2100 3326 4816 6471 8411
1058 2141 3352 4875 6516 8690

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 151961
2nd Prize Rs.7000/- 16425
3rd Prize Rs.3500/-
00066 25708 31558 42285 47115
61561 65385 79687 87024 94494
4th Prize Rs.200/-
0344 1913 2381 3949 5707 8097 8517
8802 8881 9882
5th Prize Rs.100/-
2292 2322 3041 3214 3519 4429 4940
5853 8243 8462
6th Prize Rs.50/-
0057 1695 3136 5033 6386 7293 8703
0081 1844 3289 5131 6464 7340 9066
0159 2132 3305 5147 6509 7507 9132
0219 2173 3336 5161 6577 7717 9187
0332 2205 3508 5320 6643 7831 9226
0480 2438 3551 5454 6726 7925 9304
0597 2468 3952 5568 6754 7926 9624
0763 2575 3962 5741 6810 8081 9764
0765 2582 4002 5801 6853 8085 9980
0934 2595 4026 5959 6855 8127 9987
1057 2705 4071 6029 6893 8184
1141 2764 4241 6043 7096 8315
1308 2831 4318 6120 7107 8372
1367 2878 4588 6264 7141 8390
1632 3096 4611 6364 7222 8628

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 314289
2nd Prize Rs.7000/- 53558
3rd Prize Rs.3500/-
24371 33773 48061 49807 54298
56304 61375 68740 69914 69919
4th Prize Rs.200/-
1245 1946 2893 4323 5296 6491 7060
7992 9645 9937
5th Prize Rs.100/-
0395 1632 2650 3432 6626 7827 8026
8379 9436 9685
6th Prize Rs.50/-
0080 1446 2725 3963 5799 7281 9121
0097 1672 2726 3972 5954 7366 9208
0234 1769 2848 4082 5997 7395 9237
0270 1779 2880 4235 6018 7557 9263
0369 1887 2904 4563 6025 7662 9267
0639 1929 3334 4671 6066 7673 9519
0725 1968 3341 4688 6272 7726 9748
0940 2154 3359 4693 6525 7820 9755
1156 2197 3455 4753 6619 7847 9869
1219 2217 3473 4814 6835 8077 9902
1275 2349 3497 4815 6952 8146
1306 2452 3596 5074 6998 8305
1315 2554 3831 5218 7010 8941
1327 2562 3852 5339 7032 8962
1377 2605 3913 5764 7225 9097

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 528713
2nd Prize Rs.7000/- 15442
3rd Prize Rs.3500/-
09087 09779 12834 15662 19321
45897 63268 73225 90191 99954
4th Prize Rs.200/-
0274 0825 1587 4278 4799 6254 6661
6889 8981 9739
5th Prize Rs.100/-
0101 0476 4111 4397 5029 5963 7640
9497 9500 9537
6th Prize Rs.50/-
0048 1135 2790 4235 5879 6729 8892
0114 1151 2801 4331 5907 6836 8943
0117 1571 2870 4483 6049 7284 8960
0211 1710 2877 4565 6080 7314 8993
0225 1716 3048 4593 6136 7344 9147
0263 1722 3277 4694 6164 7479 9176
0357 1836 3387 4797 6218 8008 9267
0407 1874 3431 4861 6228 8196 9437
0436 1885 3468 5014 6235 8221 9538
0445 1897 3606 5190 6403 8284 9713
0552 1959 3609 5395 6426 8570
0562 1976 3794 5418 6448 8594
0653 2534 4029 5582 6524 8733
1096 2617 4037 5788 6601 8818
1109 2693 4114 5814 6706 8852

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 437373
2nd Prize Rs.7000/- 60351
3rd Prize Rs.3500/-
00512 15862 43566 43789 52853
52912 65205 72447 80880 92150
4th Prize Rs.200/-
0440 1156 2849 5188 6679 8155 8957
9168 9780 9904
5th Prize Rs.100/-
0758 1354 2594 2833 3412 4306 5967
7446 8379 8753
6th Prize Rs.50/-
0061 1713 3523 5322 6657 7747 9497
0184 2035 3535 5339 6674 7831 9592
0216 2042 3587 5506 6863 7899 9611
0247 2307 3757 5752 6912 7941 9654
0275 2395 3971 5868 6979 7979 9710
0500 2580 4157 5930 7226 8081 9773
0636 2649 4164 5954 7309 8185 9774
0723 2689 4453 6105 7321 8243 9850
0753 2794 4601 6129 7441 8252 9909
0774 2986 4649 6315 7482 8299 9971
0831 3153 4701 6369 7527 8309
0963 3161 4782 6414 7583 8336
0984 3267 4899 6473 7662 8931
1075 3285 5098 6541 7701 9116
1571 3446 5310 6559 7720 9326

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 849928
2nd Prize Rs.7000/- 42536
3rd Prize Rs.3500/-
01498 01776 19123 26528 43976
49371 57309 71943 73315 80446
4th Prize Rs.200/-
0467 2934 3434 3556 3749 5782 7057
7493 9304 9649
5th Prize Rs.100/-
0796 2213 2691 3833 5511 6769 7379
7667 9341 9388
6th Prize Rs.50/-
0005 1179 3217 4068 5121 7225 9082
0309 1273 3310 4205 5462 7312 9226
0360 1278 3335 4233 5562 7387 9456
0411 1526 3370 4250 5833 7450 9460
0523 1541 3444 4253 5969 7570 9673
0526 1594 3473 4314 6030 7709 9806
0822 1619 3487 4472 6105 7743 9836
0843 1739 3642 4708 6270 7881 9877
0926 2309 3709 4733 6329 8092 9914
0982 2818 3714 4765 6740 8447 9995
0991 2941 3721 4857 6754 8511
1022 2987 3737 4885 6771 8608
1123 3041 3760 5020 6808 8633
1138 3055 3791 5048 6874 8829
1156 3079 3821 5071 6930 8904

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 664279
2nd Prize Rs.7000/- 58784
3rd Prize Rs.3500/-
20031 31724 52955 55572 71470
75573 80799 81669 87417 93168
4th Prize Rs.200/-
1124 1171 2592 2963 4351 5554 6436
7387 7419 7907
5th Prize Rs.100/-
1465 1638 3517 6405 7509 8301 8519
9018 9261 9608
6th Prize Rs.50/-
0286 2267 4051 5085 6275 7758 9133
0293 2292 4073 5258 6390 7953 9141
0326 2504 4141 5292 6474 7968 9151
0427 2572 4172 5299 6491 8024 9196
0504 2771 4205 5468 6655 8041 9235
0603 2837 4226 5493 6687 8102 9347
0609 2940 4271 5525 6808 8169 9379
0758 3079 4606 5617 6831 8548 9715
0902 3115 4630 5816 7157 8823 9886
1040 3149 4672 5847 7248 8859 9976
1210 3174 4782 5893 7303 8967
1404 3519 4823 6045 7406 9038
1511 3813 4918 6099 7430 9073
1522 3817 4946 6184 7548 9107
1854 3885 5045 6201 7669 9113

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 948711
2nd Prize Rs.7000/- 83537
3rd Prize Rs.3500/-
15499 37231 37733 48205 59148
59632 61301 72842 83919 94706
4th Prize Rs.200/-
0072 1862 2999 3039 3445 3937 4133
4681 6300 9124
5th Prize Rs.100/-
1046 3290 5300 6092 6285 7107 8817
9010 9084 9605
6th Prize Rs.50/-
0018 1638 3322 4853 6142 7789 9261
0039 1792 3447 4864 6207 7867 9283
0282 2000 3449 4914 6268 7939 9346
0299 2065 3679 4992 6432 7970 9440
0328 2075 3697 5107 6514 8127 9510
0404 2131 3749 5149 6523 8278 9552
0538 2164 3757 5196 6586 8285 9563
0562 2173 3870 5246 6898 8503 9633
0695 2242 4029 5284 7011 8674 9842
0796 2448 4041 5523 7121 8776 9961
0936 2505 4207 5617 7396 8806
1428 2533 4450 5677 7513 8841
1524 2873 4533 5915 7643 9073
1533 2921 4646 6024 7700 9141
1549 3151 4786 6107 7746 9200

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 558108
2nd Prize Rs.7000/- 71445
3rd Prize Rs.3500/-
14756 25119 25690 36536 47474
58303 69241 69696 82629 93237
4th Prize Rs.200/-
0668 0846 0909 1526 3354 5658 6422
6644 6836 6904
5th Prize Rs.100/-
2047 2537 2709 3138 3642 3834 3957
8775 9502 9791
6th Prize Rs.50/-
0037 1614 3267 4769 5642 7569 9042
0039 1799 3404 4817 5654 7706 9215
0056 1859 3530 4897 6054 7908 9242
0148 1878 3654 4996 6081 8021 9254
0165 2256 3755 5001 6335 8063 9563
0226 2328 3795 5039 6532 8092 9652
0357 2360 3914 5188 6603 8116 9662
0413 2416 3997 5235 6606 8352 9668
0709 2439 4110 5247 6839 8431 9677
0951 2491 4184 5260 6975 8493 9839
0956 2525 4206 5350 7074 8591
0984 2701 4339 5459 7092 8771
1090 2718 4359 5476 7165 8819
1249 2825 4427 5523 7214 8932
1306 2960 4585 5616 7284 9021

# అత్యంత ప్రాధాన్యం

≫రాణించేలా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఆయన అన్నారు.ఉన్నత విద్యలో వెనుకబడి పోకుండా చూడడానికే పాఠశాల స్థాయి నుంచి ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టామని,బోధనలో సాంకేతికతను వినియోగిస్తూ బైజూస్ పాఠాలు అందుబాటులోకి తెచ్చామని ఆయన అన్నారు.విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు,తెలుగు-ఇంగ్లీష్ మీడియంతో కూడిన పాఠ్యపుస్తకాలు,నోట్‌బుక్స్,డిక్షనరీ,బ్యాగు,బూట్లు,సాక్సులతో కూడిన కిట్‌ను అందిస్తూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేలా మధ్యాహ్న భోజనం,రాగిజావ,చిక్కిలను పెడుతోందని ఆయన అన్నారు.గతంలో ఎన్నడూ లేని రీతిలోత విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన వివరించారు. నాడు-నేడు పథకం క్రింద పాఠశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తూ దేశానికే ఆంధ్రప్రదేశ్ రోల్‌మోడల్‌గా ఉందని అన్నారు.టోఫెల్ వంటి పరీక్షలలో రాణించేలా శిక్షణ కూడా ఇస్తున్నామన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన మౌలిక వసతుల మధ్య నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం చేపడుతున్నాట్లు ఆయన అన్నారు.విద్యాకానుక కిట్‌లో అందించే ప్రతి వస్తువు నాణ్యతను ఏకంగా ముఖ్యమంత్రే స్వయంగా పరిశీలించి ఎంపిక చేశారని ఆయన అన్నారు.జిల్లాలో నాడు-నేడు పథకంలో మొదటి విడతలో దాదాపు వెయ్యికోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వసతులు మెరుగుపరిచామన్నారు.రెండవ విడతలో 977పాఠశాలల్లో దాదాపుగా రూ.420కోట్లు ఖర్చు పెట్టి అదనపు క్లాసు రూములు,ఇతర సదుపాయాలు కల్పింస్తున్నట్లు వివరించారు.విద్యార్థులలో ఆత్మవిశ్వాసస్థాయిని పెంచేలా వారికి అవసరమైన వస్తువులు,వసతులు కల్పించి సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో బోధన అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి పాఠశాలలో విద్యార్థులందరూ ఖచ్చితంగా యూనిఫాం, బూట్లు, టై వేసుకుని వచ్చేలా చూడాలని ఉపాధాయులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఒ.రమేష్,మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి,యంపిపి దొంత కిరణ్‌గౌడ్,కోట్ల సుబ్బారెడ్డి,జడ్పీటీసీ చేదూరి విజయాభాస్కర్,సర్పంచ్ అరుణాబాయి,నాయకులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి,యంఇవో పి.ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ హోమం

≫స్థిరత్వం, స్థితప్రజ్ఞత ప్రసాదిత దేవత గణపతి, శత్రు, శత్రుత్వ నిరోధిత దేవత చండీమాత, అష్టైశ్వర ప్రసాదాదిపతులు శివపార్వతులు, ఆయురారోగ్య ప్రధాత సూర్య భగవానుడు, ధార్మిక సమతుల్యత, త్రిస్థితియుక్త కారకుడు శ్రీమహావిష్ణువు, ఈ యాగపీఠంపై పరివేష్టితులై ఉన్నారు.ఈ ఐదు దేవతామూర్తుకు అభిముఖంగా యంత్రస్థాపన చేపట్టారు. విగ్రహం, యంత్రం,హోమం ఆలంబనగా నేటి ఉదయం ప్రారంభమైన ఈ యాగం మంగళవారం కుడా కొనసాగుతుంది.యాగ సంప్రదాయ మేళవింపులో భాగంగా,మామిడి తోరణాలు, పూలహారాలు, అరటి చెట్లు, రంగవల్లుల అలంకరణతో యాగశాల శోభాయమానంగా అలరారుతుంది.ఎటువంటి హడావిడి, ఆర్భాటం లేకుండా, కేవలం రుత్వికుల మాత్రమే సంప్రదాయబద్ధంగా నిర్వర్తిస్తున్న ఈ యాగం ధార్మిక చింతనను కలిగిస్తోంది. పవన్ కల్యాణ్ ఈ నెల 14 నుంచి వారాహి యాత్రను నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో పవన్ ఈ యాగం చేస్తున్నట్లు సమాచారం

**తెలంగాణా జెఎస్పీనేతలతో పవన్ సమావేశం**

జనసేన కేంద్ర కార్యాలయంలో జెఎస్పీ నేత పవన్ కల్యాణ్‌తో ఆ పార్టీ తెలంగాణా నేతలు కలుసుకున్నారు.వారితో పవన్ సమావేశమై త్వరలో తెలంగాణాలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు. తెలంగాణా జెఎస్పీ ఎవ్వరితో పొత్తులో వెళ్తుందనే అంశాన్ని ఈ సమావేశంలో చర్చించారు. తప్పని సరిగా తెలంగాణాలో 50స్థానాల వరకు జెఎస్పీ పోటీ చేస్తుందని ఆయన కార్యకర్తలతో స్పష్టం చేసారు.క్షేత్రస్థాయి నుంచి పార్టీ నిర్మాణం విషయంలో కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు

# ఇంటింటికి కొళాయి

≫ లని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.సీఎం జగన్ తాజా ఆదేశాలతో రాష్ట్రంలో ఎస్సీలకు చెందిన 7,917 శివారు ప్రాంతాలున్నాయి.వాటిలో 4,852 ప్రాంతాలకు సమృద్ధిగా నీరు అందుతుంది.మరో 3,065 ప్రాంతాలకు నిర్దేశించినంత అంటే మనిషి 55 లీటర్లు నీటి సరఫరా లేదని అధికారులు అంచనా వేసారు.దీంతో ఎస్సీ ప్రాంతాల్లో నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొత్తం 19,619 పనులను ప్రతిపాదించారు. రక్షిత నీటి పథకాలు,పైపు లైను వంటి నిర్మాణాలు చేపట్టనున్నారు.ఎస్సీ నివాశిత ప్రాంతాల్లో ప్రతి ఇంటికి ట్యాప్ కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టారు.2024 నాటికి మొత్తం మూడుదశల్లో పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు.ఎస్సీ కాలనీలు,ఎస్సీలు అత్యధికంత నివస్తున్న ప్రాంతాలు, జగనన్న కాలనీల్లో వాటర్ ట్యాంకులు,పైపు లైన్లు, ట్యాప్ కనెక్షన్లు ఇచ్చే పనులు పూర్తయితే 45,13,256 మంది ఎస్సీలకు లబ్ధికలుగుతుంది.ఎస్సీ ఆవాశిత ప్రాంతాల్లో శుభ్రమైన,రక్షిత మంచినీటిని అందించడం ముఖ్యమని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో పైపు లైన్లు ఎక్కడ మురుగునీటి కాల్వల నుంచి తీసుకుని వెళ్ళకూడదని ఆదేశించారు.జగనన్న కాలేనీలు మాదిరిగా ప్రతి ఎస్సీ ఆవాశిత ప్రాంతాల్లో మురుగునీటి వ్యవస్థను పటిష్ట పర్చాలని సిఎం జగన్ ఆదేశించారు. అనేక ఎస్సీ కాలనీల్లో మురుగునీటి పారుదల ఇబ్బందిగా ఉందనే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. ఆయా కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు.సాధ్యమైనంత వరకు ఎస్సీ ఆవాశిత ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి ఎస్సీ కాలనీలో ఆరోగ్యవంతమైన వాతావరణం ఉండాలన్నారు.

## వారం - వర్జ్యం

13-6-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
దశమి ఉ.11-36; రేవతి మ.03-51
శేష వర్జ్యం ఉ.05-52
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్మహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** అనుకోని వార్తలు వింటారు. అకారణంగా ఆందోళన చెందుతారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**తుల:** ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**వృశ్చికం:** ప్రముఖులను సందర్శిస్తారు. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** వ్యాపారులు రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మీనం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## ఇటు నిత్య కల్యాణం: అటు మృత్యుంజయ అభిషేకాలు భక్తులతో కళకళ

**శ్రీకాళహస్తి,జూన్ 12 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయ స్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం: భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

## గుంతకల్లు సీనియర్ డిసిఎంగా ఎన్.మనోజ్

### రైల్వే రవాణా, వాణిజ్య శాఖాధిపతులకు స్థాన చలనం



**గుంతకల్లు రైల్వే, జూన్ 12 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో అత్యంత కీలకమైన రైళ్ల నిర్వహణ, రవాణా, వాణిజ్య విభాగంలో పనిచేస్తున్న పలువురు ఐఆర్‌టిఎస్ ఉన్నతాధికారులకు స్థానచనలం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎం-1గా పనిచేస్తున్న ఎన్.మనోజ్‌ను గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిసిఎంగా బదిలీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు సీనియర్ డిసిఎంగా పనిచేస్తున్న బి.ప్రశాంత్‌కుమార్‌ను ప్రిన్సిపల్ సిఓఎం కార్యాలయంలో డిప్యూటీ సిఓఎం (కోచింగ్/జనరల్)గా నియమించారు. సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ స్కేల్ హోదాలో పనిచేస్తున్న ఎ.సురేష్‌రెడ్డిని జెఎ గ్రేడ్ పదోన్నతి కల్పించి సికింద్రాబాద్ డివిజన్‌లో సీనియర్ డిఓఎం-2గా సర్దుబాటు చేశారు.

## మీడియా, బిజెపి అండలేకపోయినా

# దేవుని, ప్రజలను నమ్ముకున్నాం

### పల్నాడు సభలో సిఎం ఆసక్తికర వ్యాఖ్యలు



సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరులో జరిగిన జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో పాల్గొన్న సిఎం జగన్, మంత్రి బొత్స

**గుంటూరు, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం రాష్ట్రంలో చంద్రబాబు పెత్తదారా భావజాలానికి, వైఎస్సార్సీ పేదల ప్రభుత్వానికి మధ్య యుద్ధం జరుగుతోందని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరులో జరిగిన 'జగనన్న విద్యాకానుక' కిట్ల పంపిణీ బహిరంగసభలో సిఎం పలు వ్యాఖ్యలు చేశారు. ప్రజలంతా గమనించి ఆలోచించాలని, ఇది చంద్రబాబు దోచుకో, పంచుకో, తినుకో అనే డిపిటి భవజాలానికి, వైఎస్సార్సీ ప్రభుత్వం రూ.2.16 లక్షల కోట్ల డిబిటి పద్ధతికి మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. ఆలోచన చేయాలని చంద్రబాబు మాదిరిగా 'దోచుకో, పంచుకో, తినుకో' డీపీటి కావాలా? వైఎస్సార్సీ ప్రభుత్వంలో మాదిరిగా నేరుగా బటన్ నొక్కే డిబిటి కావాలా? అని ఆలోచన చేయండని ప్రజలనుద్దేశించి సిఎం అన్నారు. ఇది వారి సామాజిక అన్యాయానికి, వైఎస్సార్సీ ప్రభుత్వ సామాజిక న్యాయానికి మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. ఇదే రాష్ట్రంలో, ఇదే బడ్జెట్‌లో వారు చేసి స్కామ్‌లకు, అదే బడ్జెట్‌తో ఇపుడు వైఎస్సార్సీ ప్రభుత్వం అందిస్తున్న మంచి పథకాలను మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. వారి ఎల్లో మీడియా విష ప్రచారాలకు, ఇంటింటికీ వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన కన్పిస్తున్న మంచికి మధ్య జరుగుతున్న యుద్ధం అని సిఎం అభివర్ణించారు.

ఈ కురుక్షత్ర మహాసంగ్రామంలో దుష్టచతుష్టయానిది పేదలతో యుద్ధమని, ఈ యుద్ధంలో చంద్రబాబుకు మాదిరిగానే జగన్‌కు వారికిమల్లే పత్రికలు, మీడియా అండగా లేకపోయినా, బిజెపి అనే పార్టీ అండగా ఉండకపోవచ్చని, అయితే జగన్ వీరిని నమ్ముకోలేదని, జగన్ నమ్ముకున్నది దేవుడి దయ, ప్రజల చల్లని ఆశీస్సులు మాత్రమే నమ్ముకున్నాడని అన్నారు. ఈ కురుక్షేత్ర సంగ్రామంలో నా ధైర్యం ప్రజలే అని, నా బలం ఇంటింటికీ వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన మంచి అని చెప్పటానికి ఈ సందర్భంగా గర్వపడుతున్నానని సిఎం జగన్ పేర్కొన్నారు. ఈ యుద్ధంలో చివరకు ఎపుడైనా మంచి గెలుస్తుందని, మనసారా నమ్ముతూ.. మంచి చేస్తున్న వైఎస్సార్సీ ప్రభుత్వానికి దేవుడి దయ చల్లని దీవెనలు ఉండాలని, ప్రజలందరి చల్లని ఆశీస్సులు కలకాలం ఉండాలని కోరుకుంటున్నానని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

# కాకాణి మంత్రి అయిన వెంటనే పెరిగిన అవినీతి

### సాక్షాత్తు ఆగ్రోస్ ఛైర్మన్ లేఖ రాయడమే అందుకు నిదర్శనం

### కాకాణిని వెంటనే బర్తరఫ్ చేయాలి: మాజీ మంత్రి సోమిరెడ్డి



**నెల్లూరు జూన్ 12, ప్రభాతవార్త-వైద్యం:** మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అగ్రికల్చర్ పదవిని పొందిన మరుక్షణమే భారీగా అవినీతి పెరిగిపోందని, దానిపై సిఎం జగన్‌కి, ఎస్సీ కార్పొరేషన్ ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్ లేఖ రాయడమే అందుకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టిడిపి జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అవినీతి ఉంటే అదుపు చేయాల్సి పోయి, ప్రస్తుతం లైసెన్స్‌డ్ అవినీతికి పచ్చజెండా ఊపేశాడని ఆరోపించారు. గత మూడురోజుల క్రితం ఆకార్పొరేషన్ ఛైర్మన్ నవీన్ రైతుల పరికరాలు యాంత్రీకరణలపై భారీ కుంభకోణం జరుగుతోందని స్వయానా వైఎస్సార్సీ నాయకులు నవీన్ యాక్షన్ తీసుకోమని లేఖ రాయడం జరిగిందన్నారు. ఎస్సీ రైతులు మాకు ఆ పనిముట్లు వద్దని ఆయా కార్యాలయాల వద్ద ధర్నాకు దిగడం జరిగిందన్నారు. ఎస్సీ రైతు సాధికారక సంస్థ రైతుల యాంత్రీకరణ నిధులను రూ.24 కోట్లు వెనక్కి ఇచ్చేయమని కోరడం జరిగిందన్నారు. పనిముట్లు నాశిరకమని ఆ సంస్థ ఆరోపించడం జరిగిందని చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. గతంలో రూ.100కోట్లు ఎఫ్‌డీలు ఉండేవి, యంత్ర పరికరాల సరఫరాదారులకు వైఎస్సార్సీ ఏర్పడ్డాక యంత్ర పరికరాలు పంపిణీ, ఇండెంట్ లేకుండా అడ్వాన్సులు ఇస్తున్నారన్నారు.

రూ.13కోట్లకు స్ప్రేయర్లు, టార్పాలిన్లు కొనుగోలు చేసి మార్కెట్ ధరల కన్నా అదనపు ధరలకు అమ్మాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో ఉద్యోగులు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. కేంద్రాల హెడ్ ఆఫీసుల ముందు ధర్నాకు దిగారని ఆయన వివరించారు. ఇవి నేను చేస్తున్న ఆరోపణలు కాదని, వ్యవసాయశాఖలో ఉన్న ఉద్యోగులు, ఆశాఖ ఛైర్మన్లు వెల్లడించడం జరిగిందని ఆయన అన్నారు. ఏపీ స్టేట్ ఏండీ ఎస్సీ కార్పొరేషన్ మాడబ్బులు మాకిచ్చేయని లేఖ రాశారని చెప్పారు. ప్యాడీ రేపర్స్ 42 కొనుగోలు చేస్తే కనీసం 22 నాశిరకమని తేలిందన్నారు. కోర్టు ఫైల్ దొంగ, దళితుల పొలం కబ్జా, కల్తీ మద్యం ముద్దాయికి వ్యవసాయశాఖామంత్రిగా ఇవ్వడం మన రాష్ట్రానికి పట్టిన దౌర్భాగమన్నారు. గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆగ్రోస్‌లో సుమారు రూ.200 కోట్ల దోపిడీ జరిగిందన్నారు. తక్షణమే సిఎంకి ఏ మాత్రం రైతుల మీద ప్రేమ, గౌరవం ఉంటే వెంటనే విచారణ చేసి మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆయనతోపాటు బొమ్మి.సురేంద్ర పాల్గొన్నారు.

# నాలుగు ఆలయాల కుంభాభిషేకం

### 12 ఆలయాలకు బాలాలయం

### గిరిప్రదక్షిణలో సోలార్ విద్యుత్, పౌర్ణమికి 4 బస్సులు




ధర్మకర్తల మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ,పక్కన ఛైర్మెన్

**శ్రీకాళహస్తి,జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో మర్మత్తులు పూర్తి చేసుకున్న నాలుగు దేవాలయాల కుంభాభిషేకాలు, మరో 12ఆలయాల అభివృద్ధికి బాలాలయాలు ఏర్పాటుకు సోమవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేసారు. ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతనజరిగిన సమావేశానికి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. సభ్యుల సందేహాలు, ప్రశ్నలకు ఇఒ సాగర్‌బాబు సమాధానం చెప్పారు. మూడు నెలల తరువాత జరిగిన సమావేశంలో 32 అంశాల అజెండాను పొందుపరచి చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**భక్తుల సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వండి: ఎంఎల్ఏ**

సమావేశానికి హాజరైన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సభ్యులు, అధికారులు,సిబ్బంది, అర్చకుల నుద్దేశింబంచి మట్లాడుతూ నేడు శ్రీకాళహస్తి అంటే ఆలయమే ఎవరికైనా గుర్తుకొస్తుంది. ఇక్కడకు వచ్చిన భక్తులు మళ్ళీ మళ్ళీ రావాలనే విధంగా వ్యవస్థ ఉండాలన్నారు.అంతేకాని ఇక్కడకు వచ్చిన వారు మరోసారి రాకూడదనే విధంగా వేధించరాదన్నారు. ఇందుకు సమన్వయ పాలన ఎంతో అవసరం అన్నారు. సభ్యులు,అధికారులు, సిబ్బంది భక్తుల బాధలను పరిష్కరించాలి. ఇక్కడకు వచ్చిన భక్తులను నిలువుదోపిడి చేస్తున్నారనే ఆరోపణలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఈ విధానాలకు స్వస్తి చెప్పాలన్నారు. ఇక వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం, విఐపిలకు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాట్లలో లోటురాకుండా చూసుకోవాలని సూచించారు. పదవులు బాధ్యతలను గుర్తించటానికే అని గుర్తించుకోవాలని ఎంఎల్‌ఏ మధుసూధనరెడ్డి సూచించారు.

**ధార్మికత,అభివృద్ధికి పెద్ద పీట:ఛైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలకు సంబంధించి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.తాము బాధ్యతలు చేపట్టిన తరువాత రూ.21కోట్లతో చక్కగా ఎంఎల్ఏ చొరవతో 18కిలో మీటర్ల సిమెంటు రోడ్డు వేసామని దానికి ఇరువైపులా సోలర్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అక్కడ భక్తి భావం ఉట్టిపడేటట్లు ధార్మిక మైక్‌సెట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

## జాతీయ స్థాయిలో ఎపిని సిఎం జగన్

# ముందంజన నిలిపారు

### మంత్రి గుడివాడ అమర్నాధ్



**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి దేశంలో వివిధ రంగాల్లో ముందంజన నిలిచిందని ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాధ్ స్పష్టం చేసారు.విద్యా,వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో జాతీయస్థాయిలో గుర్తింపును పొందిందన్నారు. మంత్రి అమర్నాధ్ కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో మాజీ సిఎం చంద్రబాబు రాష్ట్రాభి వృద్ధిని చూసి అక్కసుతో ఉడికి పోతున్నారన్నారు. తాను ప్రభుత్వంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి చేసింది ఏమీ లేకపోగా అన్ని రంగాల్లో ప్రజలకు అన్యాయం చేసారన్నారు. ఇప్పుడు ఆయన రాష్ట్రప్రజలు అంధకారంలో ఉన్నారంటూ పిచ్చి ప్రేలాపనలు పలుకుతున్నారన్నారు. ఆయన తప్ప రాష్ట్రమంతా వెలుగులో ఉందన్నారు. జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న మంచి కార్యక్రమాలు టిడిపి హయాంలో జరిగాయా? అన్నారు. దేశంలో అగ్రగామిగా నిలుస్తూ సిఎం జగన్ ఎపి అభివృద్ధిని వేగవంతం చేస్తుంటే, పచ్చి మెసగాడు బాబు, టిడిపి నేతలు వెలుగును చూడలేక చీకటిలో బతుకుతున్నారన్నారు. ప్రభుత్వం 245 ఇండస్ట్రియల్ పార్కులు, 31 ఎంఎస్ఎంఇ పార్కులు స్థాపించడాన్ని గుర్తిం చాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మంచి అభివృద్ధిని సాధించిందన్నారు. విద్యారంగంలో ప్రభుత్వం తీసుకునివచ్చిన సంస్కరణలు పేద విద్యార్ధులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందిస్తు న్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తెచ్చిన ఘనత సిఎం జగన్‌దన్నారు. సిఎం జగన్ విద్యా రంగంలో తీసుకుని వచ్చిన మార్పులు కారణంగానే ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కార్పోరేట్ పాఠశాలలకు మించి ర్యాంకులు సాధించారన్నారు. విద్యార్ధులు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలను అందుకునేందుకు వీలు పాఠ్య ప్రణాళికలు రూపొందించారన్నారు.

## రాష్ట్రంలో చదువుల విప్లవం: మంత్రి బొత్స

**గుంటూరు, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థుల్లో పేద, ధనిక అనే వ్యాత్యాసం లేకుండా అందరూ సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' కిట్లు అందజేస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అనన్నారు. పల్నాడు జిల్లా పెదకూరపాడ నియోజకవర్గంలోని క్రోసూరులో సోమవారం సిఎం జగన్‌చే జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా బహిరంగ సభలో మంత్రి బొత్స మాట్లాడారు. రాష్ట్రంలో చదువులు విప్లవం సాగుతోందని అన్నారు. మన విద్యార్థులు గ్లోబల్ సిటిజెన్‌గా నిలబడాలనే ఆలోచనతో సిఎం జగన్ విద్యావిధానంలో మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. పేద, ధనిక వ్యాత్యాసం లేకుండా అందరూ సమానంగా ఉండాలనే ఈ విద్యాకానుకను అందజేస్తున్నామని తెలిపారు. 'గోరుముద్ద'లో రోజుకో మెనూ పెట్టి చక్కటి భోజనం అందిస్తున్నామని అన్నారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇస్తూ బైజూస్ కంటెంట్ కూడ అందిస్తున్నామని గుర్తుచేశారు.. ఐఎఫ్‌పీలతో బోధన జరగాలని సిఎం చెప్పగా తామంతా ఆశ్చర్యపోయామని, కానీ ఏరాష్ట్రంలో లేని విధంగా మన విద్యార్థులకు చక్కటి చదువులు అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు.

టోఫెల్ శిక్షణ కూడ ఇవ్వనున్నండటం విశేషమని పేర్కొన్నారు దేశంలోనే ఎపి మేటి రాష్ట్రంగా తీర్చి దిద్దటానికి ప్రజల మద్దతు అవసరమని, అలాంటి శాఖను తనకు అప్పగించిన సిఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంత్రి 'బొత్స' వ్యాఖ్యానించారు.

# 332 రేషన్ బియ్యం బస్తాలు పట్టివేత

### రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు, రైస్ మిల్లు సీజ్



**కావలి(నెల్లూరు), జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడు రైస్ మిల్లుపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 332 రేషన్ బియ్యం బస్తాల్ని, బొలేరో ట్రక్కు వాహనాన్ని పట్టుకున్నారు. ఈ దాడుల్లో రైస్ మిల్లు లీజుదారుడు జెకె రైస్ ట్రేడర్ అధినేత కొమరా జయకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురిపై కేసులు నమోదు చేశారు. దాడుల సమయంలో రైస్ మిల్లులో వున్న ధాన్యం, బియ్యం, నూకలు తదితర వాటికి సంబంధించి 72 లక్షల 62 వేల 500 రూపాయల సొత్తును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కొమరా జయకృష్ణతో పాటు కె.మాధవ, శ్రీనివాసులురెడ్డి, బాసం కొండలరావు, ఉప్పాల ప్రభాకర్‌లపై కేసులు నమోదుచేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్‌ఇన్స్‌పెక్టర్లు సుధాకర్‌రెడ్డి, పెంచలరెడ్డి, కమర్షియల్ టాక్స్ అధికారి విష్ణు,ఫారెస్ట్ అధికారితో పాటు కావలి సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, కావలి పోలీసులు పాల్గొన్నారు. రేషన్ బియ్యం బస్తాలు తరలిస్తున్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ దాడుల్లో 50 కేజిల తూకం కల్గిన 332 రేషన్ బియ్యం బస్తాలు గుర్తించడం జరిగిందన్నారు. రైస్ మిల్లును సీజ్‌చేసి ఐదుమందిపై కేసులు నమోదు చేశామన్నారు.

## 30నుండి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరునికి ఈనెల 30వతేదీ నుంచి జులై 2వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు జరగనున్నాయి.ఈ ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటిలోపం రానీయకుండా శైవాగమ శాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు జరిపిస్తారు. ఉత్సవాల్లో మొదటిరోజు జూన్ 30న ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్రప్రతిష్ట నిర్వహిస్తారు. రెండవరోజు జులై 1న పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాల పూజ,హోమం చేపడతారు.

జులై 3వతేదీ మహాపూర్ణాహుతి, కలశోధ్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి,. కామాక్షిఅమ్మవారు, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామివార్లకు ఆస్థానం నిర్వహిస్తారు.

# మొదటిఘాట్‌లో అర్ధరాత్రి ఢీ కొన్న ఆర్టీసి బస్సులు

### భక్తులకు స్వల్ప గాయాలు



**తిరుమల, జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండపై నుంచి తిరుపతికి దిగివెళ్ళే మొదటిఘాట్‌రోడ్డులో వరుస ప్రమాదాలు భక్తులను హడలెత్తిస్తున్నాయి. ఇటీవల గత కొన్నిరోజులుగా రోజూ ప్రైవేట్ వాహనాలు, ట్యాక్సీలు చివరకు ఆర్టీసి బస్సులు కూడా ప్రమాదాలకు కారణంగా మారాయి. ఈ నేపథ్యంలో తిరుమల మొదటి ఘాట్‌లో ఎప్పుడు, ఎక్కడ ఏం జరుగుతుందనేది భక్తులను కలవరపెడుతోంది. ఇటీవల వరుసగా మొదటిఘాట్‌లో 28వ మలుపు వద్ద, 6వ మలుపువద్ద, 4వ మలుపువద్ద ఇలా వరుసగా విద్యుత్ ఆర్టీసి బస్సు,టెంపో వ్యాన్‌లు,కారులు అదుపుతప్పి మలుపుల వద్ద కొండగోడను ఢీకొనడం, లేక రైలింగ్‌లను ఢీకొని బోల్తాపడటం జరిగిపోతోంది. తిరుమల-తిరుపతి మధ్య నడిచే ఆర్టీసి విద్యుత్ బస్సు మొదటిఘాట్‌లో 28వ మలుపువద్ద తిరుగుతూ అదుపుతప్పి రైలింగ్‌ను ఢీకొని చిన్నపాటి లోయలోకి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుమందికి స్వల్పగాయాలు కాగా మిగిలిన 23మంది ప్రయాణీకులు ప్రాణాలతో బయటపడ్డారు. ఆతరువాత ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణమైన కర్నాటక భక్తులు 13మంది టెంపోట్రావలర్ వ్యాన్‌లో తిరుపతికి దిగుతుండగా మొదటిఘాట్‌లో 6వ మలుపువద్ద వాహనం అదుపుతప్పి రైలింగ్‌ను ఢీ కొనిఆగిపోయింది. ఈ సంఘటనలో ముందువరుసలో కూర్చున్న ఇద్దరు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన వాళ్ళు క్షతగాత్రులయ్యారు. తాజాగా ఆదివారం అర్ధరాత్రి తిరుమల నుంచి ప్రయాణీకులతో తిరుపతికి దిగుతున్న రెండు ఆర్టీసి బస్సులు మాల్వాడిగుండం ప్రాంతంలో ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ముందువెళుతున్న ఓ ఆర్టీసి బస్సును వెనుకవచ్చిన మరో ఆర్టీసి బస్సు ఢీ కొనడంతో బస్సుల్లోని ప్రయాణీకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఆదివారం రాత్రి 11.30గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరగడంతో ఒక్కసారిగా భక్తులు నిద్రమత్తులో ఉండటంతో ఏం జరిగిందో తెలియక హడలిపోయారు. చివరకు బస్సుల ముందు అద్దాలు ధ్వంసమయ్యాయి.

రెండు బస్సులు ఢీ కొనడంతో బస్సులోని భక్తులు భయంతో క్రిందకు దిగేశారు. సమాచారం అందుకున్న అలిపిరి విజిలెన్స్ ఏవిఎస్ఒ సురేంద్ర, తమ సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకున్నారు. రెండు బస్సులను క్రిందకు తరలించడంతో టోల్‌గేట్ మూసే సమయానికి ఘాట్‌లో వాహనాలు క్లియర్ అయ్యాయి.

ఇలా మొదటిఘాట్‌లో ప్రయాణమంటేనే యాత్రికులు,అవగాహన, అనుభవంలేని వాహనాల డ్రైవర్లు కొంత హడలిపోతున్నారు. తిరుమల ఘాట్‌రోడ్లు అసలే సుడులు తిరిగే మలుపులు.... ఒళ్లు జలదరించేలా వాహనాల్లో ప్రయాణం..... ప్రతి మలుపు ప్రమాదకరమని తెలిసినా నియంత్రణ లేని వేగం వెరసి ప్రతిరోజూ తిరుమలనుంచి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో వాహనాల ప్రమాదాలు జరిగిపోతున్నాయి. దేవదేవుని దయతో ప్రాణాలు తీసే ప్రమాదం జరగకున్నా ఘాట్‌లో వాహనాలు ఇనుప రైలింగ్‌లను,రక్షణగోడలను ఢీ కొని అదుపుతప్పి బోల్తాపడటం,కాల్వల్లోకి ఒరిగిపోవడం సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

ఇలాంటి ఘటనలు ప్రతిరోజూ మొదటి ఘాట్‌లో చోటుచేసుకుంటున్నాయి. మేనెలలో 27రోజులకు 15ప్రమాదాలు మొదటిఘాట్‌లోనే జరగడం వాహనాల డ్రైవర్లఅనుభవం, అవగాహన లేకపోవడంతోనేనని పోలీసుల సమాచారం.

## మద్యాన్ని ఏరుల్లా పారించిన ఘనుడు చంద్రబాబు

### ఉప ముఖ్యమంత్రి పి.నారాయణ స్వామి



**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యాన్ని ఏరుల్లా పారించిన ఘనుడు చంద్రబాబు నాయుడని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి వ్యాఖ్యానించారు. బెల్టు షాపులు, అక్రమ మద్యం దుకాణాలు ఇష్టం వచ్చినట్లు పెట్టించి ఎన్నో కుటుంబాలను నాశనం చేసారన్నారు. మద్యం అమ్మకాలను పూర్తిగా నియంత్రించిన ఘనత సిఎం జగన్‌దన్నారు. జగన్ నిర్ణయాల వలన అనేక పేదకుటుంబాలు బాగుపడ్డాయన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాలు లేకుండా జగన్ ఉక్కుపాదంతో అణచివేసారన్నారు. ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ ఏపీలో కొత్త లిక్కరు బ్రాండ్‌లకు అనుమతులు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం అన్నారు.అధికారంలో ఉన్నన్ని రోజులు మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించి ప్రజలు ఆరోగ్యాలు నాశనమవడంతో పాటు నేరాల సంఖ్య కుడా పెరిగిందన్నారు. అటువంటి చంద్రబాబు రాష్ట్రంలో తమ ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.తప్పుడు వాగ్దానాలతో జనాన్ని మోసపూచ్చేందుకు చంద్ర బాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. ఆయనకు జన చీత్కారం ఈ పర్యాయం కన్నా ఎక్కువగా ఉంటుం దన్నారు. మోసగాడు చంద్రబాబు గతంలో తప్పుడు వాగ్దానాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాడన్నారు.నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరిని నట్టేట ముంచాడన్నారు.ఇప్పుడు మళ్లీ అన్ని తప్పుడు వాగ్దానాలతో ముందుకు వస్తున్నాడన్నారు.అతని ఎన్నికల ప్రణాళికను చెత్త కాగితాల మాదిరిగా ప్రజలు చించేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో సిఎం జగన్‌నేతృత్వంలో తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తోందన్నారు.

వార్త


మనుషులకు తమ అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.

- నెపోలియన్

# ఆగని విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించి, పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపురోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తేదేశవ్యాప్తంగా కూడా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసినవారు, కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్న చట్టాలను అమలు చేయగలిగిన సామర్థ్యం కలిగిన అధికార యంత్రాంగం లేకపోవడంతో పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్‌బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టవలసిన అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ విద్య కూడా అంతోఇంతో పటిష్టంగానే నడిచింది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించినేతలు ఎన్నినీతులు వల్లిస్తున్నా, ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలాఉంటుందోననే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేక మరో దారిలేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు ఈ ప్రైవేట్ వ్యాపారం రెండు దశాబ్దాలక్రితం వరకు అంతగా సోకక పోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్య తరగతి సైతం తప్పనిపరిస్థితుల్లో ప్రభుత్వవిద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల కేంద్రాలు చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈవిద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులెవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. అయితే ప్రభుత్వాలు ఏమీచేయడం లేదనిచెప్పడంలేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. కానీ ఆచరణ విషయంలోకి వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. తెలుగురాష్ట్రాల వరకు పరిశీలించినా యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో అన్నిపాఠశాలలకు కలిపి ఒకటో తరగతిలో దాదాపునలభైలక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభైశాతం కూడా ఉన్నత విద్యదశకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమికవిద్య దశలోనే చదువుకు స్వస్తిచెప్తున్న లక్షలాదిమంది బాలబాలికలున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలుచేస్తున్నా అవి ఆశించినమేరకు ఫలితాలుఇవ్వడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే విద్యాశాఖ అంచనాల ప్రకారం పదమూడు వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు ఖాళీగాఉన్నట్లుఅంచనా. ఈ ఖాళీలను దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రభుత్వం పన్నెండువేల మంది విద్యావలంటీర్లను నియమించారు. కరోనాసమయంలో వారిని తొలగించడంతో సమస్య మరింత తీవ్రత పెరిగింది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల వంటి కనీస వసతులు లేకపోవడంతో ముఖ్యంగా బాలికలుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలుదాటినా అందరికి విద్యను అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడంలేదు. ఆనాటి నుంచి కోట్లాదిరూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికేకాదు మానవజాతి అభ్యున్నతికి విద్యపునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్లవరకు బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్య క్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యంరాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్షణ అభియాన్‌వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిదేశవ్యాప్తంగా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలనుభావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటిదారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితుల కనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్టవిధానాన్ని నిబంధనలను రూపొందించాలి. చట్టాలను తయారు చేయడమేకాదు వాటిని అమలు చేసేదుకు త్రికరణశుద్ధితో కృషిజరపాలి. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీత పరిణామాలు చోటుచేసు కుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చే వారిపై ఉక్కుపాదం మోపాలి.

మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.



రవీంద్రనాథ్ ఠాగూర్

ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.



ఆడమ్స్ బెక్

## ప్రజావాక్కు



### పంట విరామం ఉత్తమం?

కేంద్రప్రభుత్వం తాజాగా ప్రకటించిన వ్యవసాయ పంటల కనీస మద్దతు ధరలు రైతులకు లాభదాయకం కాదు. రైతులకు నానాటికీ వ్యవసాయ, కుటుంబ ఖర్చు భారీగా పెరుగుతున్నాయి. ఉద్యోగులు, ఇతర రంగాల్లో జీవనం సాగిస్తున్న వారికి ఉన్న వెసులుబాటు రైతులకు లేదు. పంట చేతికి వచ్చే వరకు అనేక ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. పంటల బీమా, ఇతర రాయితీలు అంతా పాలకుల బూటకం తప్పితే రైతులను ఆదుకున్న దాఖలాలు మృగ్యం. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి కూడా పాలకులు తీరిక లేకుండా ఉన్నారు. రైతులను మభ్యపెట్టడానికి పత్రికల్లో భారీ ప్రకటనల వెనుక కూడా దోపిడీయే పరమావధి. ఈ దుర్భర పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం మరిన్ని కష్టాలు కోరి తెచ్చుకోవడమే. ఈ ఖరీఫ్‌లో రైతులంతా పంట విరామం ప్రకటించి మరో ఉపాధి మార్గం చూసుకోవడం తప్పితే గత్యంతరం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఎనర్జీ డ్రింక్‌లో ఎనర్జీ ఎంత?

నేడు ఏసూపర్ మార్కెట్, మాల్స్, చిల్లర కొట్టులో కూల్‌డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్ పేరుతో రంగు సీసాల్లో అమ్ముతున్నారు. వీటి అమ్మకాలు పెంచుకోవడానికి సినీ హీరోలతో ప్రకటనలను టీవీలలో, సినిమాహాళ్లలో, పెద్దహోర్డింగ్‌లతో ప్రచారం చేస్తున్నారు. వీటికి పిల్లలు, స్త్రీలు, యువకులు త్వరగా ఆకర్షితులై ఎనర్జీడ్రింక్ తాగడం వలన ఎనర్జీ వస్తుందని భ్రమలో పడుతున్నారు. ఈ ఎనర్జీ డ్రింక్స్‌లోకెఫిన్ అనే మత్తు పదార్థం కలుపుతున్నారు. కెఫిన్ మత్తుకు బానిసలుగా ప్రజలు మారుతున్నారు. కెఫిన్ పదార్థం ఉన్న డ్రింక్స్ సేవిస్తే ఎనర్జీ రాదు కదా ఉన్న ఆరోగ్యం చెడిపోతుంది. కెఫిన్ అధిక మోతాదులో సేవిస్తే పిల్లల్లో నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదముంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### విద్యార్థుల బస్సులు భద్రమేనా?

పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యక్ష తరగతులు ప్రారంభమవుతున్నాయి. సుదూర ప్రాంతాల నుండి పట్టణాలకు, నగరాలకు, విద్యార్థులు, బస్సులు, ఇతర వాహనాల ద్వారా హాజరవుతారు. పూర్తిస్థాయి సామర్థ్య పరీక్షలు నిర్వహించకుండానే అధికశాతం బస్సులు రోడ్ ఎక్కడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. రవాణాశాఖ అధికారులు దృష్టిసారించి వాహనాల సామర్థ్యాన్ని పరీక్షించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతంఅవుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు, వేధింపులకు పోలీసుల పైనే కేసులు నమోదవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారని చెప్పడానికి దిశచట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### మీ నిర్వాకం మాటేమిటి?

వైకాపా పాలన అవినీతిమయం అంటూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పినడ్డా విమర్శలుగుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి పార్టీనే కదా. అంతా అవినీతిమయమైతే కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయి. ఢిల్లీలోజరిగిన మద్యం కుంభకోణం కంటే రాష్ట్రంలో నడ్డా చెప్పినట్లు మద్యం అమ్మకాల్లో పూర్తి దోపిడీ చేసుకుంటున్న వైనం బిజెపి రాష్ట్ర నేతలకు తెలియదా? కేంద్ర మంత్రులు ఇక్కడకు వచ్చి ముఖ్యమంత్రి, ప్రధాని దత్తపుత్రుడిగా చూసుకుంటున్నారని సన్నాయి నొక్కులునొక్కారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్వరం మార్చి పసలేని విమర్శలు చేస్తారు. రాష్ట్రం సర్వనాశనం కావడానికి మీ కుటిల రాజకీయమే! మీ ద్వంద్వ నీతి రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇక్కడ మీకు స్థానం లేదు. ఎన్నికల్లో ఎవరితో కలిసినా భంగపాటు తప్పదు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అందరికీ లోకువయ్యాం!

రాష్ట్ర దుస్థితిపై తెలంగాణ మంత్రులు నిత్యం వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం చూస్తున్నాం. రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిందనేదినిజం. అయితే ఈ దుస్థితికివారి సహకారం కూడా ప్రధాన కారణంగా చెప్పాలి. కొంతమంది కుహనా మేధావులు, కులగజ్జి వెధవలు కూడా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేయడానికి దుష్టశక్తులతో చేతులు కలిపారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవం గ్రహించి రానున్న ఎన్నికల్లో అభివృద్ధి కాముకులకు అధికారం ఇవ్వాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రేమికులలో నేరప్రవృత్తిని మార్చేదెలా?

**ఈ రాక్షస ప్రవృత్తి సోషల్ మీడియా ద్వారా వైరలై అందరి మనస్సుల్లోకి ఈ విషాన్ని శరవేగంతో చేరవేస్తోంది. అందుకే ఇంటర్‌నెట్ అనుసంధానంతో నడుస్తున్న నెటవర్క్‌లన్నీ స్వీయనియంత్రణను పాటించడం ద్వారా సమాజానికి హానికలిగించే కంటెంట్‌తో కార్యక్రమాలను రూపొందించకుండా ఉండాలి. ఇది సాధ్యంకాన ప్పుడు ప్రభుత్వమే వాటిని సెన్సార్ ద్వారా తొలగించాలి. అంతేకాకుండా సదరు అమానవీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి కఠినమైనచట్టాలను రూపొందించడమే కాకుండా త్రికరణశుద్ధిగా వాటిని అమలుపరచాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులద్వారా నేరస్తులను విచారించి కఠిన శిక్షలనువిధించాలి. పత్రికలూ, ప్రసార సాధనాలు సైతం తమవంతు సామాజిక బాధ్యతగా మనుషుల్లో ఇలాంటి హేయమైన హింసా ప్రవృత్తిని అరికట్టడానికి అవసరమైన అవగాహనను కలిగించాలి.**



డాక్టర్ నీలం సంపత్

నిజమైన ప్రేమ నిష్కల్మషమైనది. నిస్వార్థమైనది. శాశ్వతమైనది కూడా. అది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందనే మాటని నేటివరకు చరిత్ర చెబుతూ వస్తోంది. కానీ ఆధునిక సమాజంలో ప్రేమ పేరుతో జరుగుతున్న అనేక అమానవీయ ఘటనలను పరిశీలిస్తున్నప్పుడు దాని స్వభావం మారుతుందేమోనన్న భయం పెరుగుతోంది. గత రెండేళ్లుగా మన దేశంలో ప్రేమ పేరుతో సహజీవనం చేస్తున్న ప్రేమికుల చేతుల్లో ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాళ్ల శరీరభాగాల సాక్షిగా తమ ప్రియురాళ్ల ప్రేమ తమకు దక్కనప్పుడు త్యాగాన్ని కాదు ద్వేషపు విషాన్నే విరజిమ్ముతోన్న వైనం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది నవంబరులో ఢిల్లీ మహానగరంలో ఓ ఇరువురి వ్యక్తుల మధ్య మొదలైన ప్రేమ వారి తల్లిదండ్రుల అంగీకారం లభ్యం కాక పెళ్లికి దారితీయలేదు. సదరు సంఘటనలో శ్రద్ధావాకర్ తన తల్లిదండ్రులను కాదనుకొని తన ప్రియుడైన ఆఫ్తాబ్‌నే జీవిత సర్వస్వంగా భావించి నాలుగేళ్ల పాటు అతనితో సహజీవనం చేసింది. సహజీవన కాలంలో తనని పెళ్లిచేసుకోమని అడిగినందుకే ఆ నరరూప రాక్షసుని చేతిలో అత్యంత కిరాతకంగా హత్య చేయబడిన 35 ముక్కలుగా నరకబడిన వైనంతో ప్రేమ అనే పదమే యువతుల్లో, వారి తల్లిదండ్రుల్లో భయాన్ని రేకెత్తిస్తోంది. దీనికి కొనసాగింపుగా పంజాబ్‌లో, యూపిలో, బీహార్‌లో ఇలాంటి హేయమైన సంఘటనలతోపాటు నిన్నగాక మొన్న ఢిల్లీ మహానగరంలో మరో పదహారేళ్ల బాలికను తన ప్రియుడే 34 కత్తి పోట్లతో అత్యంత కిరాతకంగా హత్య చేసిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఇక నిన్నటికి నిన్న ముంబై మహానగరంలో తనతో సహజీవనం చేస్తున్న మహిళను 20ముక్కలుగా తెగనరికి కుక్కర్‌లో ఉడికించి వివిధ ప్రాంతాలలో పారవేసిన సంఘటనతో నాగరిక సమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సివచ్చింది. ఇది జరిగిన మరునాడే హైదరాబాద్ మహానగరంలో ఓ అవివాహిత యువతితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్న వివాహితుడైన పూజారి తనను పెళ్లి చేసుకోమని బలవంతం చేసిందని ఆమెను అత్యంత క్రూరంగా హత్యచేసి గూగుల్ సమాచారం తోడ్పాటుతో దుర్వాసన రాకుండా మ్యాన్‌హోల్‌లో వేసి పూడ్చివేసిన వైనం మానవాళిని నిర్ఘాంతపరిచేదే. ఇన్ని ఘోరాలు జరుగుతుంటే వాటిని నివారించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం కానీ, పౌర సమాజం కానీ తూతూ మంత్రంగా స్పందిస్తున్నాయే తప్ప చిత్తశుద్ధితో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రయత్నాలు చేయడం లేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో స్త్రీలను దేవతలుగా పూజిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ దేశంలో మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగిక దాడులను, హింసను అరికట్టాల్సిన మహిళా కమిషన్లతోపాటు ఇతర స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థలు, ఈ దేశ న్యాయవ్యవస్థలు సైతం సుమోటోగా ప్రభుత్వాలను నియంత్రించాల్సిన బాధ్యతను నిర్వర్తించడం లేదేమోననే భావనను వ్యక్తీకరిస్తున్న బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేవదాసు పార్వతి, హీర్ రాంఝా, సలీం అనార్కలి, రోమియో జూలియట్‌ల ప్రేమకథల్లో ప్రేమను త్యాగం చేసి ప్రేమకు ప్రాణం పోసిన ఉదంతాలున్నాయి. ప్రేమ కోసం ఇద్దరూ ప్రాణాలను త్యాగం చేసిన ఉదంతాలూ ఉన్నాయి. అదే విధంగా ప్రేమలో మోసపోయి తమ ప్రియుడి ఎడబాటుని తట్టుకోలేక ఆడపిల్లలు బలవంతపు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలూ ఉన్నాయి. తక్కువ కాలంలో వారితో ప్రేమలోపడిన వైనంపై కసితో పరువుపోతుందనే నెపంతో తమ కూతుళ్లనే కాదు, వారు ప్రేమించిన యువకులనూ నిర్దాక్షిణ్యంగా తల్లిదండ్రులే హత్యచేసిన సంఘటనలూ ఉన్నాయి. వాటన్నింటికి భిన్నంగా ఈతరం ప్రేమి



కులు తమ ప్రేమ విఫలమైనప్పుడు కసాయి వాళ్లుగా మారి తమ ప్రియురాళ్లను కత్తితో కండగా నరికి చెట్టుకో ముక్క, పుట్టుకో ముక్క పడేస్తున్న ఘోరమైన సంఘటనలను చూస్తుంటే వారి మానసిక స్థితిని అంచనా వేసేక్రమంలో తలపండిన సైకాలజిస్టులకే వెన్నులో చలిపుట్టుకొస్తుందని చెప్పక తప్పదు. నాలుగేళ్ల సహజీవనం తర్వాత ఓ మనిషి తన జీవన సహచరిని కుట్ర పూరితంగా ఆత్మహత్యకు ప్రేరేపించడం కాదు, క్షణికావేశంలో హత్య చేయడమే కాకుండా ఒక జంతువును నరికినట్లు ఇంత పాశవికంగా ముక్కలు ముక్కలుగా నరికిచంపడం సదరు శరీర భాగాల్లో కొన్ని ఇంకా ఫ్రిజ్‌లో ఉన్నప్పటికీ మరో యువతితో ఆ ఇంట్లోనే ఆనందంగా గడపడం రాక్షసులను సైతం మరిపించేదేననిచెప్పక తప్పదు. ఈ మధ్యకాలంలో ఈ అత్యంత కిరాతక ప్రవృత్తి ప్రేమికుల నుండి వివాహేతర సంబంధాల వలలో చిక్కుకున్న వారికి వ్యాపిస్తున్న నేపథ్యంలో తమ అక్రమ లైంగిక సంబంధాలను కప్పిపుచ్చుకోవడానికి తమ జీవిత భాగస్వాములను సైతం ఆనవాళ్లు లభ్యం కాకుండా చేయడం కోసం ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్న వైనం గుండెలను పిండేస్తోంది. ఈ నేపథ్యంలో వారిలో ఈ అమానవీయ రాక్షస ప్రవృత్తిని కలిగిస్తున్నదెవరో తెలుసుకోలేకపోతే పరిస్థితులు మరింత విషమించి మహిళల జీవనం మానవమృగాల మధ్య దినదిన గండంగా మారే ప్రమాదం లేకపోలేదు. ఇలాంటి హేయమైన నేరాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా సంబంధిత అధికారులు నేరస్తులను ఇంటరాగేట్ చేస్తున్నప్పుడు వెబ్ సిరీస్, నెట్‌ఫ్లిక్స్, ఓ.టి.టిల్లో క్రైమ్ సీరియల్స్ తమకు ప్రేరణ అని, ఇంటర్నెట్ ద్వారా ఎలా హత్య చేయవచ్చు? మృత దేహాన్ని ముక్కలుగా ఎలా నరకవచ్చో అనేక సార్లు చూడడం ద్వారానే చేయగలిగామని చెప్పడం గమనార్హం. అలా చేయడానికి అవసరమైన ధైర్యాన్ని కూడగట్టుకోవడానికి వారికున్న మద్యం, మత్తుపదార్థాల అలవాటు వెన్నుదన్నుగా నిలుస్తోందని నేరస్తుల నేర చరిత్ర రుజువు చేస్తోంది. మరోవైపు క్షుద్రశక్తులను ఆవాహన చేసుకోవడం ద్వారా మానవాతీత శక్తులను వశం చేసుకోవడానికి నరబలే మార్గమని నమ్మిన మూర్ఖులు ఒకరిద్దరు తోటి మనుషులను మాయచేసి మభ్యపెట్టి అత్యంత కిరాతకంగా ముక్కలు ముక్కలుగా నరికి నరమాంస భక్షణకు పూనుకున్న ఉదంతం మనిషి రాక్షసుడిగా రూపాంతరం చెందుతున్న వైనాన్ని తేటతెల్లం చేస్తోందని చెప్పక తప్పదు. మెజారిటీ సందర్భాల్లో ఈ అత్యంత హేయమైన హత్యలకు అక్రమ వివాహేతర లైంగికసంబంధాలే కారణాలుగా మారుతున్న క్రమంలో సామాజికవేత్తల తోడ్పాటుతో వాటి మూలాల్లోకి వెళ్లి సదరు అమానవీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. మరోవైపు సమాజ నిర్మాణానికి మూలమైన కుటుంబంలో ప్రతి తల్లిదండ్రీ ఉగ్గుపాలతోనే తమపిల్లలకు తోటి మనుషులనుప్రేమించే తత్వాన్ని, నైతిక విలువలతో జతచేసి అందించాలి. అడాలసెంట్ ఏజ్‌లో తమ పిల్లల శారీరక, మానసిక స్థితిలో వచ్చే మార్పుల ఫలితంగా వారి లైంగిక ప్రవర్తనను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు వారిని మంచి మార్గంలో నడిపించడానికి అవసరమైన స్ఫూర్తినీ, మార్గదర్శకత్వాన్ని, తల్లిదండ్రులుగా వారికి అందించాలి. ముఖ్యంగా పిల్లలు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో నిరంతర నిఘాతో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. మరోవైపు ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పాఠశాల స్థాయి నుండే నైతిక విలువలతోపాటు శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే విద్యావిధానాన్ని రూపొందించాలి. తద్వారా పసితనం నుండే మూఢనమ్మకాల ఊబిలో చిక్కకుండా యువతను కాపాడాలి. దేశంలోని జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల్లో బాబాలు, అఘోరాలు, క్షుద్రశక్తుల మనుగడకు ఊతమిచ్చే భూతవైద్యం లాంటి కోర్సులను విద్యాప్రణాళిక నుండి తొలగించాలి. కృత్రిమ మేధస్సుతో విజ్ఞానపు కిటికీ ద్వారా ఈ సమాజంలోకి వెల్లువలా ప్రవేశిస్తున్న వెబ్‌సిరీస్, నెట్‌ఫ్లిక్స్, ఓ.టి.టి అమెజాన్ లాంటి ప్లాట్‌ఫాంలు అశ్లీలాన్ని భయంకరమైన నేరప్రవృత్తినీ, ఉన్మాదంతో కూడిన వారి హేయమైన లైంగిక వాంఛలను తీర్చుకోవడానికి ఉపయోగపడే మార్గాలను ఈ దేశ యువత మనస్సుల్లోకి చొప్పిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. దీనికి కొనసాగింపుగా అవధుల్లేని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌ల అందుబాటు ఫలితంగా ఈ రాక్షస ప్రవృత్తి సోషల్ మీడియా ద్వారా వైరలై అందరి మనస్సుల్లోకి ఈ విషాన్ని శరవేగంతో చేరవేస్తోంది. అందుకే ఇంటర్ నెట్ అనుసంధానంతో నడుస్తున్న నెటవర్క్‌లన్నీ స్వీయనియంత్రణను పాటించడం ద్వారా సమాజానికి హాని కలిగించే కంటెంట్‌తో కార్యక్రమాలను రూపొందించకుండా ఉండాలి. ఇది సాధ్యంకానప్పుడు ప్రభుత్వమే వాటిని సెన్సార్ ద్వారా తొలగించాలి. అంతేకాకుండా సదరు అమానవీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి కఠినమైన చట్టాలను రూపొందించడమే కాకుండా త్రికరణశుద్ధిగా వాటిని అమలుపరచాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులద్వారా నేరస్తులను విచారించి కఠిన శిక్షలను విధించాలి. పత్రికలూ, ప్రసార సాధనాలు సైతం తమవంతు సామాజిక బాధ్యతగా మనుషుల్లో ఇలాంటి హేయమైన హింసా ప్రవృత్తిని అరికట్టడానికి అవసరమైన అవగాహనను కలిగించాలి. ●

# పశ్చిమ దేశాలకు ఇరాన్ హెచ్చరిక

కనుమ ఎల్లారెడ్డి

నేడు ప్రపంచమంతా అణు ఆయుధాలు నిషేధం కొనసాగుతున్నాయి. అయితే ఇది పేరుకే ఉంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య హోరాహోరీగా సాగుతోన్న యుద్ధంలో అణు ఆయుధాలు భారీగా రెండు దేశాలు ఉపయోగించాయి. గత సంవత్సరం ప్రారంభమైన యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అణు ఆయుధాల వినియోగం వలన కావలసినంత నష్టం కూడా రెండు దేశాలు మూటగట్టుకున్నాయి. మరి అలాంటప్పుడు అణు నిషేధం ఎక్కడ? రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని వణికిస్తోంది. ఇప్పుడు విశ్వమంతా భయం, భయంతోనే ఉంది. ఏ దేశం ఎప్పుడు అణుదాడి చేస్తుందో అని వణికిపోతున్నాయి. ఏ దేశం అణు ఆయుధాలు చేయకూడదని ఒక ఒప్పందం ఉంది. అణు ఆయుధాలు చాలా వరకు ప్రతి దేశంలోనూ ఉన్నాయంటే అవి వాటి రక్షణ కోసమేనని తెలుస్తోంది. ఇటీవలే ఇరాన్ తాజాగా ఓ ప్రకటన వెలువరించింది. దాని ఉద్దేశం ఏమనగా ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేస్తే పశ్చిమ దేశాలు దానిని అడ్డుకోలేవని, మేము అణు ఆయుధాలు తయారీకి ఉపక్రమిస్తే పశ్చిమ దేశాలు అడ్డుకోలేవని, మేము తయారు చేసి తీరుతాం, మా భద్రతకు అణు ఆయుధాలు ఎంతో అవసరమని ఇరాన్ నేత ఖోమెని వక్కాణించారు. పశ్చిమ దేశాలయిన బ్రిటన్, నార్వే, ఐస్‌లాండ్, స్విజర్లాండ్, కెనడా మొదలగు దేశాలు అడ్డుకోజాలవని చెప్పారు. అంటే ఇరాన్‌లో అణు ఆయుధాలు ఉన్నాయని, ఆ దేశాలు అనుమానిస్తున్నాయి. ఈ దిశలో ఖోమెని అణు కార్యక్రమాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖోమెని స్పందిస్తూ టెహరాన్ అణు ఆయుధాలపై ఊహాగానాలు ఉన్నాయి. అయితే మా దేశంలో పశ్చిమ దేశాలు అనుకున్నంత అణు ఆయుధాలు ఏమీ లేవు. వాటిలో అసలు నిజం లేదు. మా దేశ భద్రతకు పౌరుల సంక్షేమానికి మేము ఎవరికీ వెరవం. అణు ఆయుధాలు అవసరం అని మా దేశానికి అత్యంత ప్రయోజనకరమని తెలిసే వాటి తయారీకి మేము ఎప్పుడూ సిద్ధమే. అప్పుడు ఎవరూ మమ్ములను అడ్డుకోలేరు. అందుకు సంబంధించిన మౌలిక వసతులపై దాడి చేస్తే మాత్రం సహించం. ఇది పశ్చిమ దేశాలు తెలుసుకుంటే మేలు అనిఖోమెని స్పష్టం చేశారు. 2015 నుంచి అణు ఒప్పందాన్ని పునరుద్ధరించేందుకు టెహారాన్, వాషింగ్టన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని భోగట్ట. అదే జరిగితే అమెరికా సహాయాన్ని ఇరాన్ పొందినట్లే. ఎందుకంటే ఇరాన్, అమెరికాల మధ్య పెట్రోల్ ఒప్పందం ఉంది. పెట్రో ఆగిపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుంది. అలాగే ఇరాన్‌కు అమెరికా సహాయం అవసరం. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవాలంటే ఇరాన్, అమెరికాకు భారీగా పెట్రోల్ దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్‌లో పెట్రోల్ ఉత్పత్తులు పెచ్చు. పెట్రోల్ ఆ దేశ జీవనాధారం. నేడు విశ్వంలో చాలా వరకు పెట్రోల్ ఇరాన్ నుంచే సరఫరా అవుతోంది. అందుకే ఇరాన్ మా దేశ భద్రతకు మేము ఆ సొంతం అణు ఆయుధాలు తయారు చేసుకుంటే తప్పు లేదు అని స్పష్టం చేసింది. పశ్చిమ దేశాలు అనుకున్నట్లుగా మా దగ్గర భయానక అణు ఆయుధాలు ఏమీ లేవు అని ఖోమెని స్పష్టం చేశారు. ●

# ప్రమాదాలను నివారించడంలో రైల్వేశాఖ నిర్లక్ష్యం!

డాక్టర్ కోలాహలంరామ్

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనలో 260 మందికి పైగా ప్రయాణికులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇది అత్యంత దురదృష్టకరం. జాతీయ విపత్తు నివారణ దళం (ఎన్డీఆర్ఎఫ్) ఇతర స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పరిసర ప్రాంత యువకులు సకాలంలో స్పందించిన తీరు అద్వితీయం. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వశాఖ, సమీక్ష శాస్త్రీయ పంథాలో జరగలేదు. రైల్వే భద్రత, సామర్థ్యం పెంచే మౌలిక వసతుల కల్పనపై విధాన నిర్ణేతలు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం. మౌలిక, సాంకేతిక యంత్రాంగాన్ని మెరుగుపరచడం, వ్యవస్థీకృత అంచనా చేపట్టడం ద్వారా రైల్వే భద్రతకు రైల్వేశాఖ భరోసా కల్పించాలి. కానీ అలా జరగలేదు. భద్రతా వ్యవస్థలో లోపాలు అనేకం క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. వాటిని భవిష్యత్తులో గుణపాఠంగా స్వీకరించి, పనితీరును మెరుగుపరిచేందుకు కృషి జరగాల్సి ఉంది. ప్రమాదాల కారణాలపై పూర్తిగా సాంకేతిక, వృత్తినిపుణుల ద్వారా మాత్రమే అంచనా వేయించడానికి బదులుగా, రాజకీయ నాయకులు తమతమసొంత అభిప్రాయాలు చెబుతున్నారు. ఈ సంఘటనలపై ఉగ్రవాదుల కుట్ర ఉందని కొందరూ, ఫలానా మతం వారే కారణమని మరి కొందరు ఎవరికి తోచినట్లు వారు బాధ్యతారహితంగా కామెంట్లు చేశారు. దీనితో కొన్ని అరాచక, మతోన్మాద, అసాంఘిక శక్తులు సోషల్ మీడియాలో రెచ్చిపోయాయి. అనేక అసత్యాలను, అభూత కల్పనలకు తెరతీశారు. ఈసంఘటనలో సాంకేతిక వ్యవస్థాపరమైన అంశాలను పట్టించుకోకుండా ప్రభుత్వం సీనియర్ నేతలు ఎక్స్‌గ్రేషియాలు ప్రకటించడంపైన సానుభూతి వచనాలపైనే దృష్టి పెడుతున్నారు. గతంలోరైల్వే భద్రతపై డాక్టర్ అనిల్ కాకోద్కర్ నేతృత్వంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష కమిటీ 2012లోనే పలు కీలకమైన సూచనలు చేసింది. వాటిలో ముఖ్యమైనవి రైల్వే భద్రతపై స్వతంత్ర సాధికార సంస్థ ఏర్పాటు చేయాలి. డిజైన్లు, ప్రమాణాలపై పరిశోధనలు బలోపేతం చేయడం అవసరమనీ పేర్కొంది. అలాగే యావత్తు ట్రంక్ రూట్లలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం అందులో ముఖ్యమైన సూచన కూడా ఉంది. ఈ సిఫారసును అందిన దశాబ్దకాలం తర్వాత కూడా వాటిని రైల్వేశాఖ అమలు చేయలేకపోయింది. ఇది పూర్తిగా రైల్వేశాఖ వైఫల్యంగానే చెప్పుకోవాలి. ట్రంకు రూట్లలో పెరిగిన రైళ్లరద్దీ, జవాబుదారీతనం లేకపోవడం అనేవి భద్రతా విషయంలో ఆందోళన కలిగిస్తున్నాయి. బుల్లెట్ రైళ్లు, వందేభారత్‌లు ఎడాపెడా ప్రారంభించే ముందు భద్రత మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కానీ మన రైల్వేశాఖ బద్ధకం, నిర్లక్ష్యవైఖరే ప్రధాన కారణం. ఈపాటికే రద్దీగా ఉన్న సెక్షన్లలో దూరప్రాంత రైళ్లవేగం పెంచడం వల్ల స్వల్ప, మధ్యస్థ దూరాలు ప్రయాణించే రైళ్లరాకపోకల వేగం తగ్గిపోతుంది. అల్పాదాయ వర్గాల ప్రయాణికుల సరుకు రవాణా



దెబ్బతింటాయి. తరచుగా, ఒకవైపు రైళ్లలో రద్దీ 125 నుంచి 150 శాతం అధికంగా ఉంటున్నది. దీనితో ప్రమాదాల్లో మృతుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇలాంటి దురదృష్టకర ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు దీనికి రైల్వేశాఖ కుంటిసాకులు వెతకటం మాని, పూర్తి బాధ్యత వహించాలి. రైల్వేశాఖలో వివిధ సంస్థలు, వ్యవస్థలు, అధికారుల మధ్య సాంకేతిక సెక్షన్ల మధ్యసహకారం, సమన్వయం లోపించింది. ఈ విపత్కర పరిస్థితుల్లో కీలక విషయాలపై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని ఒడిశా ప్రమాదం మరోసారి నొక్కి చెప్తుంది. హడావుడిగా దర్యాప్తును సిబిఐకి బాధ్యత అప్పగించి చేతులు దులుపుకున్నారు. దానికన్నా సమస్యపై వ్యవస్థీకృత సాంకేతిక అంచనా వేయడం ముఖ్యం. సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంపై నైరుతి రైల్వే చీఫ్ ఆపరేషన్ మేనేజర్ ఫిబ్రవరి 9న ఇచ్చిన నివేదికను ఇక్కడ మరోసారి ప్రస్తావించాలి. మైసూర్ డివిజన్‌లోని బీరూర్ చిక్‌జజూర్ సెక్షన్‌లో హోసదుర్గ రోడ్‌స్టేషన్ వద్ద సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ఓ గూడ్స్‌రైలును ఢీకొనే ప్రమాదం కనురెప్ప పాటులో తప్పింది. దాన్ని చూసైనా రైల్వేశాఖ సిగ్నలింగ్ వ్యవస్థపై సమగ్రమైన సమీక్ష జరిపించాల్సి ఉండే. కానీ జరిపించిందా? అన్నప్రశ్న ఇక్కడ ఎదురవుతుంది. ప్రమాదాలు పదే పదేజరగకుండా చూసేందుకు రైల్వేశాఖ తన విధానాలపై కార్యక్రమాలపై ఆత్మపరిశీలన జరుపుకోకుండా ప్రమాదాలకు మానవ తప్పిదాలు కారణమని చెప్పడానికి ఒక పబ్లిక్ రిలేషన్స్ శాఖను ఎంచుకుంది. మన కేంద్ర ప్రభుత్వం ఎంతసేపూ రైల్వే ఆస్తుల ప్రైవేటీకరణపై దృష్టి పెట్టింది. ప్రభుత్వం రైల్వే ఆస్తులు అమ్ముకుంటే వచ్చే లాభాలపై తన దృష్టిని కేంద్రీకరించింది. పైగా కిందిస్థాయి ఉద్యోగులను బాధ్యులుగా చేసి తన పబ్బం గడుపుకుంటుంది. రైల్వే మార్గాల నిర్వహణకు సంబంధించిన ఉద్యోగాల్లో ఇప్పటికి 60 శాతం ఖాళీలు ఉన్నట్లు రైల్వే భద్రతపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ లోపాన్ని ఎత్తిచూపింది. దీనివల్ల రైలు పట్టాల తనిఖీ, నిర్వహణపై చాలా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దాదాపు మూడు లక్షల దాకా ఉన్న ఇతర ఖాళీలను వెంటనే భర్తీ చేయకపోవడం మరో పెద్దలోపం. దీనితోపాటు రెగ్యులర్ కాకుండా కాంట్రాక్టు సిబ్బందితో పనులు జరిపించడం కూడా సరికాదని తేల్చిచెప్పింది. ఈ సందర్భంలో పీపుల్స్ కమిషన్ ఆన్ పబ్లిక్ సెక్టార్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కొన్ని ముఖ్యమైన ఈ సిఫారసులను చేసింది. వాటిని ఎందుకు అమలుపరచలేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే ఒడిశా ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖ తప్పక బాధ్యతవహించాలి. ఇప్పటికైనా రైల్వే వ్యవస్థ దిద్దుబాటుకు చర్యలు చేపట్టాలి. లక్షల మంది ప్రయాణించే స్వల్పదూరాలకు వెళ్లే వేగంపై వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ల ప్రతికూల ప్రభావాన్ని రైల్వేకోర్టు అంచనా వేయాలి. అలాంటి సూపర్ ఫాస్ట్‌రైళ్లను ప్రవేశపెట్టేముందుపట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థల పరిస్థితిని ముందుగా నిర్ధారించుకోవాలి. గత ఫిబ్రవరి 8న నైరుతి రైల్వేలో, మొన్న ఒడిశాలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో రైల్వేశాఖ వేగం కన్నా ప్రజల భద్రత మీదికి ఎక్కువ దృష్టి మళ్లించాల్సి ఉంటుంది. ఉద్యోగ ఖాళీలను తక్షణం భర్తీ చేయాలి. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చి వారిలో జవాబుదారీతనం కల్పించాలి. రైల్వే బోర్డులను మంత్రుల నియంత్రణ నుంచి తప్పించి పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. రైల్వేబడ్జెట్‌ను, గతంలో అనుసరించినట్లుగా కేంద్ర బడ్జెట్ నుంచి విడదీయాలి. అప్పుడే కొంత వరకు రైల్వేశాఖ మెరుగైన సేవలను ప్రయాణికులకు అందించగలుగుతుంది. ●

# రెజ్లింగ్ సమాఖ్యకు జులై4న ఎన్నికలు

## రిటర్నింగ్ అధికారిగా జమ్ముకాశ్మీర్ మాజీ చీఫ్ జస్టిస్ ఎంఎంకుమార్



**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత రెజ్లింగ్ సమాఖ్యకు వచ్చేనెల నాల్గవ తేదీ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సోమవారం భారత ఒలింపిక్ సంఘం ప్రకటించింది. అంతేకాకుండా ఈ ఎన్నికల నిర్వహణ కోసం జమ్ముకాశ్మీర్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి మహేష్‌మిట్టల్ కుమార్‌ను రిటర్నింగ్ అధికారిగా నియమించింది. రెజ్లింగ్ సమాఖ్య కార్యనిర్వాహక కమిటీని ఎన్నుకునేందుకు ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు ఐఒఎ వెల్లడించింది. ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రక్రియను ప్రారంభించామని ఐఒఎ వివరించింది. అలాగే ఒకఇండిపెండెంట్ రిటర్నింగ్ అధికారి, ఇతర సిబ్బందిని కూడాఎన్నికల్లో సహకరించేందుకు వీలుగా నియామకం చేస్తామని ఐఒఎ వెల్లడించింది.

ప్రస్తుత చీఫ్ బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభి యోగాలను ఎదుర్కొం టున్నారు. ఆయనపై ఢిల్లీ పోలీసులు కేసులునకూడా నమోదు చేసి ప్రస్తుతం దర్యాప్తుచేస్తున్నారు. గత వారంలోనే స్థానిక కోర్టులో ఆయనపై విచారణ నివేదికను సమర్పించారు. 66 ఏళ్లబిజెపి నేత రెజ్లింగ్ సమాఖ్యకు సుమారు దశాబ్దకాలంగా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయన కుమారుడు స్థానిక ఎమ్మెల్యేకూడా సమాఖ్యలో ఒక ప్రతినిధిగా కొనసాగుతున్నారు.

# 'మద్దతు' ధర కోసం హర్యానా రైతులు హైవే రోకో

**ఛండీఘర్, జూన్ 12:** పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్లలో తమకు కనీస మద్దతుధరలు లభించడంలేదని హర్యానా రైతులు హైవేపై నిరసనకు దిగారు. ఢిల్లీ ఛత్రాన్యాన జాతీయ రహదారిని మొత్తం స్తంభింపచేసారు. ముఖ్యమంత్రి పంపించిన మద్దతుధర ఎంతమాత్రం గిట్టుబాటు కాదని వారు చెప్తుతున్నారు. ఎన్‌హెచ్44పై మొత్తం ట్రాఫిక్‌ను బంద్‌చేసారు. కురుక్షేత్ర జిల్లాలోని పిప్లి గ్రామంలో మహా పంచాయత్ నిర్వహించారు. ట్రాఫిక్‌రద్దీని తగ్గించేందుకు ఢిల్లీ ఛండీఘర్‌రూట్‌ను మొత్తం మళ్లించారు. హర్యానా, పంజాబ్, యుపి ఇతర పొరుగురాష్ట్రాల రైతులు పిప్లి గ్రెయిన్ మార్కెట్‌వద్దకు చేరారు. ఎంఎస్‌పి దిలావో కిసాన్ బచావో అంటూ నినాదాలుచేసారు. ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ 29.13 కోట్ల తాత్కాలి ఉపశమనం కల్పించామని, 8528 మంది రైతులకు మేలు జరుగుతుందని, పొద్దుతిరుగుడు పంట రాష్ట్రంలో 36,414 ఎకరాల్లో సాగుచేసారని, భవంతర్ భర్పాయియోజన కింద ఈ పంటను సాగుచేసిన రైతులకు కొంతధరల్లో తేడా వచ్చిందని ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం ఈసారి కూడా పొద్దుతిరుగుడు పంటను బిబివై స్కీం కిందకు చేర్చామని దీనివల్ల రైతులకు స్పష్టమైన నిర్దిష్టపరిహారం అందుతుందన్నారు. గిట్టుబాటుధరకంటే తక్కువకు విక్రయిస్తే ఆ తేడా ప్రభుత్వం భరిస్తుందని, ప్రభుత్వం ప్రస్తుతం క్వింటాలుకు వెయ్యిరూపాయలు మద్దతు ఇస్తోందని, ఈ మొత్తం గిట్టుబాటుధరకంటే తక్కువకు అమ్ముడయితే ఆ పరిహారం అందుతుందని తెలిపారు. అయితే రైతులు తమకు క్వింటాలుకు 6400 రూపాయలు రావాలని డిమాండ్‌చేస్తున్నారు. ఒలింపిక్‌క్రీడాకారుడు భజరంగ్‌పూనియా ఇటీవలే రైతులనుంచి మద్దతు సాధించారు. పూనియాసైతం రైతునేత రాకేష్ తికాయత్‌తో కలిసి మహాపంచాయత్‌లో పాల్గొన్నారు. భారతీయ కిసాన్‌యూనియన్ చారుని విభాగం చీఫ్ గుర్నామ్‌సింగ్ చారిని ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీ హైవేను బ్లాక్‌చేసారు. షాబాద్‌సమీపంలో ఆరుగంటలపాటు స్తంభింపచేసిన రైతులు ప్రభుత్వం పొద్దుతిరుగుడు గింజలన్నింటికీ కనీసమద్దతుధరకు కొనుగోలుచేయాలని డిమాండ్‌చేసారు. హైవే రోకోను చెదరగొట్టేందుకు పోలీసులు కనీస మద్దతుధరలు కూడా ప్రకటించారు. రైతునేతలు చారునితోపాటు ఇతరులను సైతం అరెస్టుచేసి ఆ తర్వాత విడుదలచేసారు. రాష్ట్రప్రభుత్వం చిరుధాన్యాలను గిట్టుబాటుధరలకు కొనుగోలుచేస్తున్నదని, ఇదిగమనించిన ఇతర రాష్ట్రాల రైతులు హర్యానా మండిల్లో కూడా విక్రయిస్తున్నారని, అందువల్లనే హర్యానారైతుల పంటల అమ్మకాల్లో జాప్యం జరుగుతోందన్నారు. ఇపుడు పొద్దుతిరుగుడు కొనుగోళ్లలో కూడా ఇదే జరుగుతోందని అందుకోసమే ప్రస్తుతం తాత్కాలిక ఊరటను కల్పించామని, మార్కెట్‌ధరలు నిత్యం మారుతున్నందున రైతులకు ఊరటనిచ్చే ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు హర్యానా సిఎం తెలిపారు.



# కోర్టుకు హాజరుపై రాహుల్‌కు మినహాయింపు

**ముంబయి, జూన్ 12:** ప్రధానిమోడీపై పరువునష్టం వ్యాఖ్యలుచేసారన్న అభియోగాలపై నమోదయిన కేసులో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి బాంబే హైకోర్టు ఆగస్టు రెండవ తేదీ వరకూ ఊరట నిచ్చింది. కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కానవసరం లేదని మినహాయింపు నిచ్చింది. రాహుల్ గాంధీ 2018 సెప్టెంబరులో రాజస్థాన్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీల్లో ప్రధాని మోడీని కించపరిచేవిధంగా వ్యాఖ్యలు చేసారని ఆరోపిస్తూ క్రిమినల్‌పరువు నష్టంకేసు దాఖలుచేసారు. బిజెపి కార్యకర్త దాఖలుచేసిన ఈకేసులో ప్రధానిమోడీని కమాండర్‌ఇన్‌థీఫ్‌గా అభి వర్ణించారని, రాఫెల్ యుద్ధవిమానాల కొనుగోలు డీల్‌లో భారీ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు చేసిన రాహుల్ మోడీని దొంగలకే దొంగ అన్నట్లు మాట్లాడారని ఆరోపించిన సంగతి తెలిసిందే. బాంబే హైకోర్టు సింగిల్ బెచ్ జస్టిస్ ఎస్‌వి కొత్వాల్ ఈకేసును వాయిదావేస్తూ స్థానిక కోర్టు తనకు జారీచేసిన సమన్లను సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించారు. 2021లో దాఖలయిన ఈకేసుకు సంబంధించి ఫిర్యాది తరపు న్యాయవాది తనకు సమయం కావాలని కోరడంతో రాహుల్ దాఖలుచేసిపిటిషన్‌ను స్వీకరించిన జడ్జి ఆగస్టు 2వరకూమినహాయింపునిచ్చారు.



### మోడీ అంటే మీకు ఎందుకంత కోపం

# అమిత్‌షాపై స్టాలిన్ సెటైరు



**చెన్నై, జూన్12:** తమిళనాడులో పర్యటించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బిజెపి కార్యకర్తలతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు నుంచి భవిష్యత్తులో ఓ ప్రధాని రావాలన్నది తన ఆశ అని, లోక్‌సభ ఎన్నికల్లో ఈ రాష్ట్రం నుంచి 25 నియోజకవర్గాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి శ్రేణులకు కేంద్ర హోంమంత్రి సూచించారు. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ అంటే మీకెందుకు అంత కోపం అని ఆయన ప్రశ్నించారు. తమిళనాడు నుంచి ఓ ప్రధాని రావాలనే సలహాను నేను స్వాగతిస్తున్నాను. కానీ మోడీపై ఆయనకు ఎందుకు కోపమో నాకు తెలియదు అని వ్యాఖ్యానించారు. ఒకవేళ తమిళులు ప్రధాని కావాలనే ఆలోచన బిజెపికి ఉంటే తమిళిసై సౌందరరాజన్, ఎల్ మురుగన్ ఉన్నారు. వారికి ప్రధానమంత్రి అభ్యర్థులుగా అవకాశం వస్తుందని భావిస్తున్నాను అని స్టాలిన్ ఎద్దేవా చేశారు. అయితే కొంత మంది సీనియర్ బిజెపి నేతల ప్రకారం గతంలో డిఎంకెకు చెందిన ఇద్దరు సీనియర్ నేతలను ప్రధాని కాకుండా ఆ పార్టీ అడ్డుకుందని అమిత్ షా అన్నట్లు తెలుస్తోంది. కె.కామరాజ్, జికె మూపనార్‌లను ప్రధానమంత్రి కాకుండా డిఎంకె అడ్డుకుందని పార్టీ కార్యకర్తల సమావేశంలో అమిత్‌షా ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలపై స్టాలిన్ ధీటుగా స్పందించారు. అటువంటి ప్రకటనను అమిత్ షా బహిరంగంగా చేస్తే, డిఎంకె వివరణ ఇస్తుందని తమిళనాడు సిఎం సవాల్ విసిరారు. ఇదే సందర్భంలో తమిళనాడు కోసం కేంద్రం చేపడుతోన్న చర్యల గురించి షా చేసిన వ్యాఖ్యలను కూడా డిఎంకె ప్రశ్నించింది. ఆయన చెప్పిన విధంగా నిధుల కేటాయింపు ప్రభుత్వ రాజ్యాంగ విధిలో భాగమని పేర్కొంది. డిఎంకె పార్లమెంటరీ పార్టీ నాయకుడు టిఆర్ బాలు మాట్లాడుతూ స్టాలిన్ కోరినట్లుగా షా ఎలాంటి ప్రత్యేక పథకాలను ఎత్తిచూపలేకపోయారని అన్నారు.

# ఇటలీ మాజీ ప్రధాని, వ్యాపారవేత్త బెర్లుస్కోనీ కన్నుమూత



**రోమ్, జూన్12:** ఇటలీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆ దేశ మాజీ ప్రధాని, కోటీశ్వరుడైన వ్యాపారవేత్త సిల్వియో బెర్లుస్కోనీ (86) తుదిశ్వాస విడిచారు. కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతిచెందారు. మరోవైపు బెర్లుస్కోనీ మరణంతో ఇటలీలో రాజకీయ అస్థిరత కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనావేస్తున్నారు. వివరాల ప్రకారం బెర్లుస్కోనీకి కొన్నేళ్ల క్రితం లుకేమియా వ్యాధి సోకింది. కరోనా వ్యాప్తి సమయంలో వైరస్ బారినపడ్డారు. అనంతరం కరోనా నుంచి కోలుకున్నారు. ఇక కొన్ని రోజుల క్రితమే ఆయనకు ఊపిరితిత్తులకు కూడా ఇన్‌ఫెక్షన్ సోకింది. ఈ క్రమంలో వ్యాధుల కారణంగా నొప్పి, బాధను ఆయన తట్టుకోలేకపోయారు. దీంతో వ్యాధులతో పోరాడుతూనే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుది శ్వాస విడిచాడు. ఇదిలా ఉండగా బెర్లుస్కోనీ 1994లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. రాజకీయాల్లోకి రాకముందు వ్యాపారవేత్తగా ఉన్నారు. ఇటలీ చరిత్రలోనే అతిపెద్దదైన మీడియా సంస్థను స్థాపించాడు. ఆ తర్వాత ఫోర్జా ఇటాలియా అనే పార్టీని స్థాపించి దేశ ప్రధాని అయ్యారు. ఇప్పుడు కూడా ఆయన పార్టీ ప్రస్తుత ప్రధాని జార్జియా మెలోని వామపక్ష సంకీర్ణ సర్కారులో భాగస్వామిగా ఉన్నది. అయితే ప్రభుత్వంలోనే బెర్లుస్కోనీ ఎలాంటి పదవిలో లేరు. ఇక పన్ను ఎగవేత మోసాలకు పాల్పడినందుకు గాను ఆయనపై ఆరేళ్లపాటు రాజకీయాల నుంచి నిషేధం విధించబడింది.

### మా దేశం నుండి వెళ్లిపోండి

# భారత జర్నలిస్టుకు చైనా ఆదేశం


**బీజింగ్, జూన్12:** సరిహద్దు విషయంలో భారత్, చైనాల మధ్య కొంతకాలంగా ప్రతిష్టంభన కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జర్నలిస్టుల విషయంలో ఇరు దేశాల మధ్య మరోసారి ఘర్షణ వాతావరణం ఏర్పడనున్నట్లు కనిపిస్తోంది. చైనాలో విధులు నిర్వహిస్తున్న చివరి భారత జర్నలిస్టును తమ దేశం నుంచి వెళ్లిపోవాలని అక్కడి అధికారులు తాజాగా సూచించారు. ఈ నెల చివరి వరకు గడువు ఇచ్చినట్లు సమాచారం. దీంతో చైనాలో ఇప్పటివరకు ఉన్న ఒకే ఒక్క భారత మీడియా ప్రతినిధి కూడా అక్కడి నుంచి రావల్సి ఉంటుంది. చైనాలో ఈయేడాది మొదటి వరకు పలు భారత మీడియా సంస్థల నుంచి నలుగురు జర్నలిస్టులు విధులు నిర్వహించారు. అయితే భారత జర్నలిస్టుల వీసా రెన్యూవల్ చేసేందుకు చైనా ప్రభుత్వం నిరాకరించింది. దీంతో ప్రసారత భారతితో పాటు పలు వార్తాపత్రికల ప్రతినిధులు ఇటీవలే భారత్‌కు వచ్చిశారు. కేవలం పిటిఐ వార్తా సంస్థ ప్రతినిధి మాత్రమే అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా ఆయన్ను కూడా ఈ నెల చివరి వరకు దేశం విడిచి వెళ్లాలని అక్కడి అధికారులు ఆదేశించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. దీనిపై ఇరుదేశాల విదేశాంగ శాఖల నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాలేదు. విదేశీ మాడియా ప్రతినిధులకు సంబంధించి చైనా పరిమితి విధిస్తోంది. కానీ భారత్‌లో పనిచేసే చైనా జర్నలిస్టులకు అటువంటి పరిమితులు ఏమీ లేవు. ఈ క్రమంలోచైనాలో పనిచేస్తున్న భారత జర్నలిస్టులు తమకు సహాయంగా ఉండేందుకు అసిస్టెంట్లు నియమించుకోవాలని ప్రయత్నించారు. వీటిని తిరస్కరించిన చైనా తమ దేశానికి చెందిన ఇద్దరు మీడియా ప్రతినిధుల వీసాను భారత్ తిరస్కరించిందని ఆరోపించింది. దీంతో ఈ వీసా వివాదం మొదలైంది. అయితే జర్నలిస్టులకు ఎటువంటి ఆటంకాలు లేనప్పటికీ చైనాలో భారత జర్నలిస్టులకు మాత్రం ఇలాంటి వెసులుబాటు లేదని పేర్కొంది.

# పంజాబ్ సరిహద్దుల్లో మరో పాక్‌డ్రోన్ కూల్చివేత



**ఛండీఘర్, జూన్ 12:** పాకిస్థాన్ పంజాబ్ సరిహద్దుల్లోమరో డ్రోన్‌ను సరిహద్దు భద్రతా దళం సిబ్బందికూల్చివేసారు. డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలను రవాణాచేయడం ఇటీవలి కాలంలోపరిపాటిగా మారింది. పంజాబ్‌లోని అమృత్‌సర్ ప్రాంతంలోని పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దురేఖవెంబడి డ్రోన్ శబ్దాలు వినిపిస్తుండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. షైద్‌పూర్‌కలాన్‌గ్రామంలో ఈ ఉదయం ముక్కలయి పడి ఉన్న డ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. సోమ వారం ఉదయం 7.20 గంటల ప్రాంతంలో బిఎస్‌ఎఫ్ సిబ్బంది ఈడ్రోన్‌ను గుర్తించి స్వాధీనం చేసున్నారు. 3323 కిలోమీటర్ల భారత్ పాకిస్థాన్ సరిహద్దును బిఎస్‌ఎఫ్ చూస్తోంది. రికవరీ చేసుకున్న క్వాడ్ కాప్టర్ డిజెఐ మాట్రిస్ మోడల్ అని తెలిపారు. ఆదివారం కూడా సాయంత్రం ఆరుగంటలకు ఒక డ్రోన్‌ను కూల్చివేసి స్వాధీ నం చేసున్నారు. తరన్‌తరన్ ఝిల్లాలోని రాజోక్ గ్రామంలో ఈ డ్రోన్‌ను గుర్తించి స్వాధీనం చేసున్నారు. ఇటీవలి కాలంలో పంజాబ్ సరిహద్దును కేంద్రంగా చేసుకుని పాకిస్థాన్‌నుంచి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా భారీగాపెరుగుతూ వస్తోంది. తెల్లవారు ఝామున, అర్థరాత్రి దాటిన సమయాల్లో సరిహద్దులవైపు డ్రోన్లు రావడం స్మగ్లింగ్‌చేసిన గంజాయి ఇతర మత్తు ఉత్పత్తులను అక్కడ జారవిడిచి వెళ్లిపోవడం వంటి విజరుగుతోంది. క్రమక్రమంగా వీటిని బిఎస్‌ఎఫ్‌సిబ్బంది బ్రేక్‌చేసారు. పంజాబ్ పోలీసులు, ఆర్మీ, బిఎస్ ఎఫ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న గాలింపు, ప్రత్యేకకార్యాచరణల్లో ఈ డ్రోన్లను కూల్చి వేస్తున్నారు. ఈడ్రోన్లను పంపించడంలో పాకిస్థాన్ ప్రభుత్వం వైపునుంచి ఐఎస్‌ఐ హస్తం కూడా ఉండి ఉంటుందని పరోక్షంగా మద్దతిస్తుండటంవల్లనే వీటిని యధేచ్ఛగా భారత్‌లోకి పంపిస్తున్నట్లు తెలుస్తోంది.

# పాట్నా విపక్ష భేటీకి ముగ్గురు కాశ్మీర్ మాజీ సిఎంలు



**పాట్నా, జూన్ 12:** దేశంలో వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకోసం విపక్షాల ఐక్యకూటమి నిర్వహించే సమావేశానికి కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రులు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీలు హాజరవుతున్నారు. జెడియు జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్ మాట్లాడుతు సమావేశానికి సంబంధించినంతవరకూ బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌ను పిఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నినాదాలుచేయవద్దని, రెచ్చగొట్టే నినాదాలుచేయవద్దని హెచ్చరించారు. ఈనెల 23వ తేదీ పాట్నాలోజరిగే ఐక్యకూటమి సమావేశాలకు తాము విధిగా హాజరవుతామని నితీష్‌కుమార్‌కు ఈ ఇద్దరు మాజీ సిఎంలు స్పష్టంచేసినట్లు జెడియు నేతలు వెల్లడించారు. జెడియు అధ్యక్షుడు రాజీవ్‌రంజన్ అలియస్ లలన్‌సింగ్ ఈమేరకు పార్టీ సమావేశంలోనే ప్రకటించారు. పాట్నా మెడికల్‌కళాశాల ఆసుపత్రి మాజీ వైద్యులు ప్రొఫెసర్ విమల్ కారక్ జెడియులో చేరికసందర్భంగా జరిగిన కార్యక్రమంలో లలన్‌సింగ్‌మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌నుంచి కూడా సమావేశానికి హాజరయ్యేందుకు ఎక్కువ మంది నేతలు ఆసక్తిచూపిస్తున్నారన్నారు. మిలన్ సమారోహ్ పేరిట జరిగిన ఈకార్యక్రమంలో లలన్‌సింగ్‌మాట్లాడుతూ 18 రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తాము హాజరవుతున్నట్లు ధృవీకరణ అందించారని 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఒక వ్యూహం రూపొందించేందుకు ఈభేటీ జరుగుతున్నదన్నారు. ఈ భేటీకి ఐదు రాష్ట్రాలవ ఖ్యముంత్రులు అంటే బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన సీఎంలు హాజరవుతున్నారని, బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, రాహుల్ గాంధీలు కూడా ఈ సమావేశానికి రావాలని ఆహ్వానాలు పంపిం చినట్లు తెలిపారు. సమాజ్‌వాదిపార్టీచీఫ్ అఖిలేష్ యాదవ్,ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్, శివసేన యుబిటి చీఫ్ ఉద్ధవ్‌థాకరేలు కూడా వస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడి, జెడియు, టిఎంసి, సిపిఐ, సిపిఎం, సిపిఐఎంఎల్, ఎస్‌పి, డిఎంకె,ఎన్‌సిపి, నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపి, ఆప్, హమ్, ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్, శివసేనయుబిటి, జెఎంఎం పార్టీలు హాజరవుతాయని అన్నారు. బిజెపియేతర పార్టీలు మొట్టమొదటిసారిగా ఒకే వేదికపైకి రావడం దేశంలో ఇదే మొదటిసారి అని లలన్‌సింగ్ తెలిపారు. బీహార్ మాజీ సిఎం ఆర్జెడి చీఫ్ లాలూప్రసాద్ ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేతో ఫోన్‌లో మాట్లాడి సమావేశానికి రావాలని ఆహ్వానించారు. పాట్నాలోనే మకాంవేసిన లాలూ సమావేశం ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. వాస్తవానికి 12వ తేదీ జరగాల్సి ఉన్నా కొందరు నేతలు రాలేమని అశక్తత వ్యక్తంచేయడంతో 23వ తేదీకి మార్చారు. ముందునిర్ణయించిన తేదీల్లో మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలు కూడా తాముఅ ఒదుబాటులో ఉండలేమని చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రికూడా మరో తేదీకి మార్చాలని సూచించడంతో 23వ తేదీకి మార్చారని లాలూ ప్రసాద్ తెలిపారు.


# 69.03 కోట్లకు చేరిన ప్రపంచ వైరస్ కేసులు

## 68.90 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జూన్ 12:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్ళీ పెరుగుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో ఈ వైరస్ ఉధృతిపట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 69.03 కోట్లమందికి వైరస్ సోకి వారిలో 68.90 లక్షలమందిచనిపోయారు. మరో 35,579 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 66.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మ ఒత్తం 24.95 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5642 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.29లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 12.63 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6013 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకు పైగా నమోదుకాగా 24.02 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 12.68 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6013 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 12.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.02 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమందిచనిపోయారు. మరో 15,173 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 10,104 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,782 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉంటే మరో 4,80,561 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.44 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,559 మందిచనిపోయారు. రికవరీలు 1.43 కోట్లవరకూ ఉన్నాయి.

# కేసులో శిక్షపడినా అధ్యక్షుడిగా పోటీ చేస్తా

### అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, జూన్12:** తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారం. అర్థరహితమని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చారు. అధ్యక్ష ఎన్నికల్లో తన విజయావకాశాలను గండికొట్టేందుకు విచారణ చేపట్టారని, తనకు శిక్షపడినా పోటీ మాత్రం చేసిన తీరుతానని స్పష్టం చేశారు. జార్జియా, ఉత్తర కరోలినాల్లో రిపబ్లికన్ల సదస్సులో ఆయన ప్రసంగించారు. పదవి నుంచి దిగిపోయినప్పుడు పెద్ద ఎత్తున అధికారిక పత్రాలను తన ఇంటికి ట్రంప్ తీసుకుపోయినట్లు అభియోగాలువచ్చిన విషయం తెలిసిందే. కోర్టుకు హాజరుకాబోతున్న ఆయన ఈ విచారణపై మండిపడ్డారు. మా ఉద్యమాన్ని అడ్డుకునేందుకు ఒకదాని తర్వాత ఒకటిగా విచారణలు చేపడుతున్నారు. అమెరికా ప్రజల అభీష్టాన్ని అణచివేయడం వారి ఉద్దేశం. ఇదంతా నా వెంట కాదు. మీ వెంట పడటమే. నన్ను వేధింపులకు గురిచేసినా ఎప్పటికీ వదిలేది లేదు అని చెప్పారు. ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన కొన్ని అంశాలు ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికయితే తనను తాను క్షమించుకుంటారా అని ప్రశ్నించినపుడు అలాంటి అవసరమే రాదన్నారు. తాను ఎన్నడూ ఏ తప్పు చేయలేదన్నాడు. జార్జియాలో ఆయనకు ఘన స్వాగతం లభించింది.

దర్యాప్తు అధికారులు రాజకీయంగా తనపైకి వస్తున్నారని ఆరోపించినప్పుడు మద్దతుదారులు పెద్దఎత్తున కరతాళధ్వనులు చేశారు. తనపై విచారణ తంతు అమెరికా చరిత్రలోనే అతిపెద్ద అధికార దుర్వినియోగానికి చిహ్నంగా మిగిపోతుందన్నారు. రిపబ్లికన్‌ను కావడం వల్లనే తన పట్ల అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

# 21 ఉద్యోగాలు, 225 కుంభకోణాలు

## చౌహాన్ ప్రభుత్వంపై ప్రియాంక విసుర్లు

### ఎంపిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం షురూ




**జబల్‌పూర్, జూన్ 12:** రాష్ట్రంలోని శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ప్రభుత్వం అవినీతి మయంగా మారిందని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతో పూర్తిగా విఫలం అయిందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. ఏడాదిచివరిలోజరగనున్న మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రియాంక ఎన్నికల ప్రచారానికి శ్రీకారంచుట్టారు. వ్యాపం కుంభకోనం, రేషన్‌పంపిణీలో కుంభకోణాలు వంటివి మొత్తం రాష్ట్రంలోని 220 నెలల బిజెపి ప్రభుత్వంలో 225 కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. గడచిన మూడేళ్లలో కేవలం 21 మందికి మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారని, ఈ సమాచారం తనవద్దకు వచ్చినపుడు తాను మూడుసార్లు చెక్‌చేసుకున్నానని, నిజమేనని నిర్ధారణ అయిందని అన్నారు. చౌహాన్‌ప్రభుత్వం దేవుళ్లను కూడా లెక్కచేయదని, గతనెల 28వ తేదీ ఉజ్జయిని మహాకాల్‌లోక్ కారిడార్‌లో ఆరు విగ్రహాలు విధ్వంసంపై ఎలాంటిచర్యలు చేపట్టలేదని అన్నారు. ఈ కారిడార్ మొదటిదశనుప్రధానిమోడీ గత ఏడాది అక్టోబరులోనే ప్రారంభించిన అంశాన్ని ఆమెగుర్తుచేసారు. 900 మీటర్ల కారిడార్‌లో మహాకాళ్వేర్ దేవాలయానికి సంబంధించినందని, 856 కోట్ల ఖర్చుతో నిర్మించనున్నారని, మొదటిదశకు 351కోట్లు ఖర్చుచేసారు. బిజెపి డబుల్ ఇంజన్‌ప్రభుత్వంపై ఆమె ధ్వజమెత్తారు. ఇప్పటిరకూ దేశంలో డబుల్, త్రిపుల్ ఇంజన్‌ప్రభుత్వాలు ఎన్నో చూసామని, హిమాచల్, కర్ణాటక రాష్ట్రాల ప్రజలు సరైన గుణపాఠం చెప్పిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. అభివృద్ధి పరంగా కేంద్రంలోను, రాష్ట్రంలోనూ ఒకే పార్టీప్రభుత్వం ఉంటే ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయవచ్చని చెపుతున్న బిజెపి డబుల్ ఇంజన్‌ప్రభుత్వం అని చెపుతూ వస్తున్న సంగతి తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని కొందరు నాయకులు అధికారం కోసం పార్టీ సిద్ధాంతాలను సైతం విస్మరించారని చెప్పారు. 2020 మార్చినెలలో సింధియా విధేయులు పార్టీనుంచి వీడి బిజెపితో చేతులు కలపడంతో కమల్‌నాథ్‌ప్రభుత్వం కుప్పకూలింది. శివరాజ్‌సింగ్‌చౌహాన్‌ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చింది.

# పవార్‌ను చంపుతా అని బెదిరించిన వ్యక్తి అరెస్ట్

**ముంబై, జూన్ 12:** ఇటీవల నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి) అధ్యక్షుడు శరద్ పవార్‌ను చంపేస్తామంటూ వచ్చిన బెదిరింపు విషయమై ఆయన కుమార్తె సుప్రియా సూలే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. విచారణ చేపట్టిన ముంబై పోలీసులు ఈ చర్యకు పాల్పడింది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సాగర్ బర్వేగా గుర్తించి సోమవారం అతడిని అరెస్టు చేశారు. కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాలో ఎన్సీపి అధ్యక్షుడు శరద్ పవార్‌ను చంపేస్తామంటూ ఒక వార్నింగ్ వచ్చింది. ఆ బెదిరింపులో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడిన నరేంద్ర దభోల్కర్‌కు ఎదురైన పరిస్థితి అతి త్వరలో శరద్ పవార్‌కు కూడా ఎదురవుతుందని, 2013లో నరేంద్ర దభోల్కర్‌ను ఇద్దరు ఆగంతకులు బైక్ మీద వచ్చి కాల్చి చంపినట్లే ఈయనను కూడా చంపుతామని పోస్ట్‌చేశారు. దీనిపై వెంటనే స్పందించిన శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి ఈ పోస్ట్ చేసిన వ్యక్తిని కనుగొనేందుకు విచారణ చేపట్టారు. ఆమెతో పాటు ఎన్సీపి కార్యకర్త ఒకరు లోకమాన్య తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. ఈ వార్నింగ్ ఏ ఐపి అడ్రస్ నుంచి వచ్చిందన్న కోణంలో ఎంక్వైరీ చేయగా ఆ ఐపి అడ్రస్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సాగర్ బర్వేకు చెందినదని గుర్తించారు పోలీసులు.

# తెల్లవారుఝాము 2 గంటలకు రాజీవ్‌కు టిఎన్ శేషన్ ఫోన్



**న్యూఢిల్లీ, జూన్12:** భారత ఎన్నికల ప్రధానాధికారిగా ఆ పదవికే వన్నె తెచ్చి, తనదైన ముద్ర వేసిన టిఎన్‌శేషన్ ఓ రోజు తెల్లవారుఝామున 2 గంటలకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీకి తాను ఫోను చేసినట్లు ఆత్మకథలో పేర్కొన్నారు. 2019లో మరణించిన శేషన్ ఆత్మకథనూ త్రూ ది బ్రోకన్ గ్లాస్' పేరిట రూప ప్రచురణలోకి తెచ్చారు. సిఇఒగా పదవీ బాధ్యతలు స్వీకరించే ముందు ఆ పదవిని అంగీకరించాలా వద్దా అని తాను అనుభవించిన డోలాయమానాన్ని శేషన్ అందులో వివరించారు. 1990లో అప్పటి ప్రధానమంత్రి చంద్రశేఖర్ ప్రభుత్వానికి కేబినెట్ కార్యదర్శిగా ఉన్న వినోద్ పాండే నుంచి శేషన్‌కు ఫోన్ వచ్చింది. ప్లానింగ్ కమిషన్ సభ్యుడిగా ఉన్న శేషన్‌ను సిఇఒగా నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ ఫోన్ సారాంశం. ఊహించని ఈ అవకాశంతో శేషన్ ఆలోచనలో పడ్డారు. నాకు ఎన్నికలతో ఎప్పుడూ సంబంధం లేదు కదా అని ఆలోచిస్తూ తక్షణం నో చెబుదామనుకున్నారు. ఇందులో న్యాయశాఖ మంత్రి సుబ్రహ్మణ్యస్వామి ఫోను చేశారు. మీ సమాధానం ఏమిటో చెప్పాలి. దాని ప్రకారం మిగతా ప్రక్రియ మేము సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది అన్నారాయన. మళ్లీ గందరగోళంలో పడ్డ శేషన్ ఎవరిని సలహా అడుగుదామని తీవ్రంగా ఆలోచించారు. ఆయన మదిలో ఇద్దరే వ్యక్తులు మెదిలారు. సమయం తెల్లవారుఝామున రెండు గంటలు అవుతోంది. క్షణం ఆలస్యం చేయకుండా శేషన్ మొదటి వ్యక్తికి ఫోన్‌చేశారు. అవతల రిసీవర్ ఎత్తిన మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ ఏమిటి విషయం? అనడిగి, వెంటనే బయలుదేరి రమన్నారు. అంతకుముందు రాజీవ్ ప్రభుత్వంలో కేబినెట్ కార్యదర్శిగా పనిచేసిన శేషన్ 2.30 కల్లా రాజీవ్ నివాసానికి చేరుకున్నారు. ఏమిటీ? నీకు సిఇఒ పోస్టా? తర్వాత పశ్చాత్తాపడతారు వాళ్లు.

# బ్రిడ్జి నిర్మాణంతో జిల్లాల్లో తొలగిపోనున్న సమస్యలు

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చారిత్రాత్మకంగా నిలిచిపోయే రీతిలో పల్నాడు జిల్లా, ఎన్టీఆర్ జిల్లాలను అనుసంధానించేస్తూ కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. పల్నాడుజిల్లా మాదిపాడు గ్రామం వరకు, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల పరిధిలోకి కృష్ణానదిపై వారధి నిర్మాణానికి రూ.60 కోట్ల నిధులు మంజూరుచేసి సోమవారం పెద్దకూరపాడు క్రోసూరులో పనులకు శంకుస్థాపన చేశారని



సిఎం జగన్మోహనరెడ్డి, మంత్రులు బొత్స, రజినీలతో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

ఉదయభాను తెలిపారు. ఈవారధి నిర్మాణంతో రెండు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, 80 కిలోమీటర్ల దూరాభారం తగ్గిపోయి ప్రయాణాలు, రవాణా సౌకర్యాలకు సౌలభ్యంగా ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ నుండి చిత్తూరు వంటి రాయలసీమ జిల్లాలకు కూడా దూరం తగ్గిపోతుందన్నారు. జగ్గయ్యపేట ప్రాంతం కూడా గతంలో వ్యాపారాలకు ప్రసిద్ధి చెందినదేనని అయితే కాలగమనంలో హైవేతో అనుసంధానం కాకపోవటం వలన నందిగామ, కోదాడ పట్టణాల కంటే అభివృద్ధి చెందటంలో వెనుకబడిందన్నారు. దీన్ని అధిగమించేందుకు ఈవారధి ఎంతగానో ఉపకరిస్తుందని హర్షం వ్యక్తంచేశారు.

**జగ్గయ్యపేటలో నూతన లైఫ్‌స్కిల్స్ జూనియర్ కాలేజీ ఏర్పాటు**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో నూతన లైఫ్‌స్కిల్స్ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. సోమవారం కళాశాల ఏర్పాటు గోడపత్రికలను యాజమాన్య ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలను విస్తృతం చేసేందుకు లైఫ్ స్కిల్స్ ఇంటర్మీడియట్ వృత్తివిద్య కళాశాలను ప్రథమంగా జగ్గయ్యపేటలో ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. ఈప్రాంతంలో ఎక్కువగా పరిశ్రమలు విస్తరిస్తున్న నేపథ్యంలో బాలికలకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కళాశాల ఏర్పాటు చేయటం పట్ల తన సంతోషం వ్యక్తపర్చారు. నూతన కళాశాలలో ఎంపిహెచ్‌డబ్ల్యూ (ఫిమేల్), ఎంఎల్‌టి (ల్యాబ్ టెక్నీషియన్), ఎలక్ట్రికల్ టెక్నీషియన్ (ఐటి), డైరీ టెక్నాలజీ అండ్ వెటర్నరీ వంటి మెరుగైన ఉపాధి అవకాశాలు అందించే కోర్సులు ఈ సంవత్సరం నుండే మెరుగైన సౌకర్యాలతో ఏర్పాటుచేస్తున్నట్లు యాజమాన్య ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకటరాజీవ్, తంగెళ్ళ వెంకటేశ్వరరావు, జల్లా తిరుపతిరావు, వంగిరి వెంకట లక్ష్మీనారాయణరావు, రంగాపురం మణికంఠ వివరించారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# వారాహి యాత్రను జయప్రదం చేయండి



**కాకినాడ సిటీ, జూన్ 12, (ప్రభాతవార్త) :** రాక్షస పాలన ప్రజలను అష్టకష్టాలు పెడుతుంటే.. సమాంతరం వ్యవస్థ పుడుతుందని, ఈ రాష్ట్రంలో సమాంతర వ్యవస్థ జనసేన పార్టీ అని జనసేన పార్లమెంటరీ వ్యవహారాల సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జి పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గోడారిగుంటలో నానాజీ స్వగృహంలో వారాహి యాత్రకు సంబంధించి పాత్రికేయుల సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశానికి వారాహి యాత్ర కాకినాడ రూరల్ సమన్వయకర్త నయూబ్ కమల్, ఇతర శ్రేణులు పాల్గొని వారాహి యాత్ర షెడ్యూల్ వివరించారు. అదేరోజు సాయంత్రం కత్తిపూడి గ్రామంలో బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. ఆరోజు రాత్రి గొల్లప్రోలులో బస చేస్తారని తెలిపారు. 15, 16 తేదీల్లో గొల్లప్రోలు, పిఠాపురం మండలాల్లో జనసేన వారాహి యాత్ర ఉంటుందని సభ 16వ తేదీన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో సమావేశం, జనవాణి కార్యక్రమం, జర్నలిస్టులతో సమావేశం ఉంటుందని తెలిపారు. అదేరోజు సాయంత్రం పిఠాపురంలో ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని నానాజీ తెలిపారు. ఆరోజు రాత్రి కాకినాడ నాగమల్లి తోట సెంటర్లో ఉన్న హెలికాన్ టైమ్స్‌లో పవన్‌కళ్యాణ్ బస చేస్తారని తెలిపారు.

## - ప్రజాస్వామ్యం ఖూనీ అయినప్పుడు సమాంతర వ్యవస్థ వస్తుంది

## - జనసేన పిఎసి సభ్యులు పంతం నానాజీ

17వ తేదీన జనవాణి కార్యక్రమం , వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం ఉంటుందని, ఆరోజు సాయంత్రం సర్పవరం సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని నానాజీ తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ ప్రసంగించారు. జనసేన చేపడుతున్న అనేక సభలు ఈ సమావేశాల్లో ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ సమసయ తలెత్తిందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రశాంతంగా జరిగే ఈ యాత్రను అడ్డుకుందని సెక్షన్ 30 కేసు పెట్టి వైసిపి ప్రభుత్వం బయటపడుతుందని ఎద్దేవా చేశారు. కార్యకర్తలు గాని, నాయకులు గాని ఎటువంటి భయాలు పడకుండా పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. వారాహి యాత్ర రూరల్ నియోజకవర్గ సమన్వయ కర్త నయూబ్ కమల్ మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై ఎలాంటి కార్యక్రమం చేపట్టినా వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద భూస్కాం జగనన్న ఇళ్ల పథకం అన్నారు. ఎకరం, ఐదు, పది లక్షల విలువ చేసే భూమి యాభై లక్షల నుండి కోటి రూపాయల వరకు కొనుగోలు చేసి వేల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి ప్రజల ఖాతాల్లో వేశామని చెప్పుకుంటున్న వైసిపి ప్రభుత్వం ఎన్ని కోట్లు ప్రజల ఖాతాల్లో వేసారో ఎన్ని కోట్లు దారి మళ్ళించారో తెలపాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేవని మొత్తం అవినీతి, రాక్షస పాలన కొనసాగుతుందని, రానున్న ఎన్నికల్లో సరైన గుణపాఠం ప్రజలు చెబుతారన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ నాయకులు మాదారపు తాతాజీ, కరెడ్ల గోవింద్, తాటికాయల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ సమాఖ్య ఆధ్వర్యంలో 'అమ్మ డెయిరీ'

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా14న ప్రారంభం

## హాజరుకానున్న జిల్లా మంత్రి ఉషాశ్రీచరణ్, డిఐజి, కలెక్టర్, ఎస్‌పి, ఎమ్మెల్యేలు, ఎంపిలు, కార్పోరేషన్ల చైర్మన్లు

## రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 12 ప్రభాతవార్త బ్యూరో** మహిళా పాడి రైతుల ఆర్థికాభివృద్ధి సాధించాలనే మంచి ఉద్దేశ్యంతో “అమ్మ డెయిరీ”ని ఏర్పాటు చేశామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అనంతపురం రూరల్ మండలం ఆలమూరు జగనన్న లేఅవుట్ పక్కన తోపుదుర్తి సహకార డెయిరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన “అమ్మ డెయిరీ”ని ఈ నెల 14వతేదీన ఉదయం 10 గంటలకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సోమవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యతో కలిసి ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. గత నాలుగేళ్లుగా కోవిడ్ లాంటి ఎన్నో అవాంతరాలు, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆలస్యమైనా దాతల సహకారంతో డెయిరీని నిర్మించామన్నారు. డెయిరీ సేవలు విస్తృతస్థాయిలో జిల్లా అంతటా ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో అనంతపురం మిల్క్ అసోసియేషన్ (అమ్మ) అనే నామకరణం చేశామన్నారు. “అమ్మ”పాలంత శ్రేష్ఠం, నాణ్యతగా పాలు వుంటాయని, వ్యాపార ఉద్దేశాలు, లాభాపేక్షతో నడిపేవారు నాణ్యతలేని పాలను విక్రయిస్తారు. అయితే 10 వేల మంది అమ్మలు నడిపే “అమ్మ డెయిరీ” పాలు అమ్మ పాలంత స్వచ్ఛంగా, శ్రేష్ఠంగా వుంటాయని, అమ్మల ఆధ్వర్యంలో నడిచే ఈ డెయిరీలో కల్తీ వుండదు. నాణ్యత, రుచికరమైన శుద్ధి చేసిన పాలను అందించడమే లక్ష్యమన్నారు. అమ్మ డెయిరీని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. డెయిరీ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీచరణ్, విశిష్ట అతిథులుగా డిఐజి అమ్మిరెడ్డి, కలెక్టర్ గౌతమి, ఎస్‌పి శ్రీనివాసరావు, అతిథులుగా ఉమ్మడి జిల్లాలోని తోటి ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎంఎల్‌సిలు, కార్పోరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. డెయిరీ ఏర్పాటు పనులు పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. రాప్తాడు నియోజకవర్గం నుండి దాదాపు 30 వేల మంది సభ్యులు, రైతులు హాజరుకానున్నారు. “అమ్మ డెయిరీ”లో దాదాపు 10 వేల మంది పాడి రైతులు సభ్యులుగా వున్నారు. రోజు లక్ష లీటర్ల పాలను సేకరించే సామర్థ్యం వుంది. ఏ కార్పోరేట్ డెయిరీకి తీసిపోని విధంగా అధునాతమైన యంత్రాలు ఏర్పాటు చేయించామన్నారు. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన భవనంలో యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. దాదాపు 20 కోట్ల రూపాయలు విలువైన ఈ డెయిరీని తోపుదుర్తి కుటుంబం ఉచితంగా రాప్తాడు నియోజకవర్గంలోని 10 వేల మంది మహిళా పాడి రైతులకు ఉచితంగా అందచేస్తుందన్నారు. ఇందులో పెట్టుబడిదారులు, వ్యాపారులు లేరు. మహిళా రైతులే కూలీలు. వారి యజమానులు, జిల్లా ప్రజలు ఖర్చు చేసే ప్రతి రూపాయి ఆ మహిళా రైతులకే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

చెందుతుందన్నారు. నిర్వహణ ఖర్చు పోను ప్రతి రూపాయి వారికే అందుతుందన్నారు. విశిష్టమైన ఆలోచనతో వరంగల్ జిల్లాలోని ములకనూరు డెయిరీ స్ఫూర్తితో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కలలను నిజం చేయాలనే ఒక ఆశయంతో ఈ డెయిరీని నిర్మించామన్నారు. రాజశేఖర్‌రెడ్డి తెలంగాణలోని ములకనూరు డెయిరీని రెండు సందర్భాల్లో సందర్శించారు. అలాంటి డెయిరీని పులివెందులలో మహిళల కోసం ఏర్పాటు చేయాలని ఆలోచించారన్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతం నుండి పలువురు మహిళా పాడి రైతులు ములకనూరు వెళ్లి అక్కడ డెయిరీని చూసి వచ్చారన్నారు. దురదృష్టవశాత్తు పెద్దాయన అకాల మరణం చెందారన్నారు. ఆయన ఆశయాన్ని నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో తాను, ఎంపి రంగయ్యతో కలిసి ములకనూరు డెయిరీని సందర్శించి సభ్యులతో మాట్లాడామన్నారు.

# స్థిరత్వం దిశగా వ్యవసాయ పరిశోధనలు జరగాలి

## ఆచార్య ఎన్టీరంగా వ్యవసాయ వర్శిటీ వ్యవస్థాపక దినోత్సవంలో వక్తలు

**గుంటూరు,జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆచార్య ఎన్టీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను సోమవారం ఇక్కడి లాంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఘనంగా నిర్వహించారు. వర్సిటీ ఉపకులపతి డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రత్యేక అతిథిగా పిపివిఎఫ్ఆర్ఏ చైర్మన్ డాక్టర్ తిలోచన్ మొహాపాత్ర పాల్గొన్నారు.. డాక్టర్ తిలోచన్ మాట్లాడుతూ, వర్సిటీల్లోని కాలేజీలు మంచి విద్యను అందిస్తేనే మంచి విద్యార్థులు తయారవుతారని అన్నారు. కోవిడ్ సమయంలోకూడ 15 బిలియన్ యుఎస్‌డి వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి భారతదేశం ఉత్పత్తి చేసిందని అన్నారు. ఎగుమతి కూడ చేసిందన్నారు. భారతదశ 35 మిలియన్ పంచదార ఉత్పత్తి చేస్తుందన్నారు. చెరకు రసం నుంచి తీసిన ఇథనాల్ 20శాతం పెట్రోల్‌కు బదులుగా వాడుకునే అవకాశం ఉందన్నారు.దీన్నిబట్టి వ్యవసాయ రంగాన్ని ఎనర్జీ సోర్సుగా కూడ పరిగణించవచ్చని అన్నారు. ఆహార ఉత్పత్తి అనేది దేశంలో పోషకాహార లోపం తగ్గించే దిశగా ఉండాలని అన్నారు. న్యూట్రిస్మార్ట్ విలేజెస్ ని ఆర్‌బికేఎల్ ద్వారా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. స్థిరత్వం దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనలు జగగాలని అన్నారు. వ్యవసాయ వంగడాల్లో ఐరన్ జింక్, విటమిన్లు, ప్రోటీన్ల శాతాన్ని ఎక్కువగా కలిగి ఉండే వంగడాలను తయారు చేయటం ద్వారా దాగి ఉన్న ఆకలిని (హిడెన్ హంగర్)ను తగ్గించవచ్చని తెలిపారు. రైస్ బ్రాన్ అయిల్‌లోని గామ ఓం ఒరైజినోల్‌ను పెంచటానికి పరిశోధనలు జరగాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ జి.రామారావు, గౌరవ అతిథి డాక్టర్ ఎన్.రాఘవర్ధన్‌రెడ్డి, మాజీ ఉపకులపతి అంగ్రు, ఐసిఏఆర్, ఐఐఓఆర్, పెదవేగి డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కె మాథూర్, గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,డాక్టర్ ఓ సుధాకర్, డాక్టర్



వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభిస్తున్న అతిథులు

వి.త్రివిక్రమ్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు.. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనలోవిశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా స్థానాల కృషి విజ్ఞాన కేంద్రాలు వివిధ పంటలు ఫౌండేషన్ ధృవీకరణ విత్తనాలను, వరి, పెసర, మినుము, జొన్న,

కొర్ర రాగి, కంది, మొదలగు పంటలను రైతుల కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేశారు.. ఈసందర్భంగా 11 మంది ఉత్తమ రైతులకు, 8 మంది శాస్త్రవేత్తలకు , 2 చెరకు పరిశ్రమ ఉద్యోగులకు అవార్డుల అందించారు. వర్సిటీ అధికారులు, విశ్రాంత ఆచార్యులు, పూర్వ విద్యార్థులు, రైతులు, శాస్త్రవేత్తలు , విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన నిర్మాత బివిఎస్ఎస్ ప్రసాద్



జెఎస్పీలో చేరిన నిర్మాత బీవీఎస్ఎస్ ప్రసాద్‌తో పవన్

**విజయవాడ,జూన్12, ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ ప్రముఖ నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ సోమవారం జనసేన పార్టీలో చేరిపోయారు.స్థానిక జనసేన కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.పవన్ కల్యాణ్‌కు బ్లాక్‌బస్టర్ హిట్ “అత్తారింటికి దారేటు” సినిమాకు బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాత. గతంలో ప్రత్యక్ష రాజకీయాలపై అంతగా ఆసక్తి చూపని బీవీఎస్ఎన్ ప్రసాద్ పరోక్షంగా టీడీపీ నేత చంద్రబాబుకు,ఆయన పార్టీకి మద్దతుగా నిలుస్తూ వచ్చారని సమాచారం.టీడీపీ నేత చంద్రబాబుకు, చలనచిత్ర నిర్మాత అశ్వనిదత్‌తో కలిసి పవన్‌ల మధ్య సత్సంబంధాలు ఏర్పడటంలో బీవీఎస్ఎన్ ప్రసాద్ కిలక పాత్ర వహించారంటున్నారు.ఒక దశలో బీవీఎస్ఎన్ ప్రసాద్‌కు మధ్య విబేధాలు పొడ చూపాయనే వార్తలు వచ్చినా ఆ తరువాత వారు కలిసిపోయారు.పవన్‌కు ఆర్థిక సంబందమైన అంశాల్లో బీవీఎస్ఎన్ ప్రసాద్ అండగా ఉంటారంటారు.నేరు రాజకీయాలపై అంతగా ఆసక్తి చూపని బీవీఎస్ఎన్ ప్రసాద్ మాత్రం ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనలేదు.అటువంటిది బీవీఎస్ఎన్ ప్రసాద్ ఉన్నట్లుండి జనసేనలో చేరిపోయారు.



# టిడిపి అధిష్టానం ఆదేశిస్తే చిత్తూరుజిల్లా నుంచి పోటీచేస్తా!

## సినీనటుడు సప్తగిరి

**తిరుపతి,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయాల పరిస్థితుల్లో మరోసారి తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాలని, ఇందుకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు, లోకేష్ ఆదేశిస్తే చిత్తూరుజిల్లానుంచి ఎంపిగాఅయినా, ఎమ్మెల్యేగా అయినా పోటీచేస్తానని తెలిపారు. వారిద్దరూ ఆదేశిస్తే రానున్న ఎన్నికలకు రాష్ట్రవ్యాప్తంగా తిరిగి ప్రచారం చేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. తాను పుట్టింది చిత్తూరుజిల్లా ఐరాలలో అని, పుంగనూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో తనకు బలమైన వర్గం, ప్రజలు ఉన్నారన్నారు. టిడిపి అధికారంలోకి రావడానికి అవసరమైతే తాను పార్టీకి చిత్తశుద్ధితో పనిచేస్తానని, ప్రచారం కూడా చేస్తానన్నారు. హాస్యనటుడు సప్తగిరి సోమవారం తిరుపతిలో ఓ కార్యక్రమానికి హాజరై జనం మధ్య సందడి చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ భవిష్యత్తుపై కీలకవ్యాఖ్యలు కూడా చేశారు. పేదల కష్టాలు తనకు తెలుసని, పేదలకు సేవచేయడానికి అవకాశం వస్తే నా వంతు కృషి చేస్తానని అన్నారు. చంద్రబాబు,లోకేష్ తనను ఏది ఆదేశిస్తే అలా చేయడానికి సిద్ధమేనని సప్తగిరి తెలిపారు.

# విరామానికి తూట్లు - గడువుకు ముందే వేట

## - భారీ మత్స్య సంపద లభ్యం - పట్టించుకోని మత్స్యశాఖ అధికారులు



**యు.కొత్తపల్లి, జూన్ 12, (ప్రభాతవార్త) :** సముద్రంలోని మత్స్య సంపద అభివృద్ధికి రెండు నెలల పాటు ప్రభుత్వం వేటను నిషేధించింది. ఏప్రిల్ 14వతేదీ అర్ధరాత్రి నుండి జూన్ 14వతేదీ అర్ధరాత్రి వరకు రెండు నెలలు ఈ వేట నిషేధం కొనసాగుతుంది. అటువంటిది వేట నిషేధ సమయం గడువు ముగియక ముందే ఉప్పాడ, అమీనా బాదు తీర ప్రాంతంలో మత్స్యకారులు బోట్లపై వేట సాగించారు. దీంతో సోమవారం టన్నుల కొద్ది చేపలు (కాణా గొరస), టైగర్ రొయ్యలు లభ్యమవ్వడంతో అమ్మకాలు కొనుగొళ్లతో తీర ప్రాంతం కిటకిటలాడింది. గడువుకు ముందే వేటకు వెళ్లడంతో భారీగా మత్స్య సంపద లభించడంతో వందలాది లారీలు తీర ప్రాంతానికి చేరుకున్నాయి. కేరళ, తమిళనాడు, కర్ణాటకతో పాటు పలు ఇతర రాష్ట్రాలకు తరలించారు. చేపల విక్రయాలను బీచ్ రోడ్డుపైనే నిర్వహించడంతో కాకినాడ- అద్దరిపేట బీచ్ రోడ్డులో అమీనాబాద్ తీర ప్రాంతంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. మత్స్యకారుల అంచనా ప్రకారం సుమారు రూ.2కోట్లకు పైగా అమ్మకాలు , కొనుగోలు జరిగినట్లు సమాచారం. గడువుకు ముందే వేట సాగించినా, అమ్మకాలు కొనుగోలు యదావిధిగా సాగుతున్నా సంబంధిత మత్స్యశాఖ అధికారులు కన్నెత్తి చూడలేదు. దీంతో భారీగా ముడుపులు అందడంతోనే మత్స్యశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# వచ్చేఎన్నికల్లో విజయమే లక్ష్యం

## - భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేందుకు అవకాశాలు

## -వైఎస్సార్సీ సేవాదళ్, ఐటి విభాగాల సమావేశంలో విజయసాయిరెడ్డి

**అమరావతి, జూన్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్టీలో ప్రతిఒక్కరినీ సమన్వయం చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని పార్టీ అనుబంధ విభాగాల సమావేశంలో వైకాపా రాష్ట్రపార్టీ కో-ఆర్డినేటర్, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌ఛార్జి,, విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో సోమవారం పార్టీసేవాదళ్, ఐటి విభాగాల జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించారు.. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో సమన్వయం చేసుకుంటూ సేవాదళ్, ఐటి విభాగాల జిల్లాస్థాయి , మండలస్థాయి కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. సిఎం జగన్‌తోపాటు పాదయాత్రలో కలిసి నడిచినవారికి, ప్రతిపక్షంలో సేవాదళ్ విభాగంలో పనిచేసిన వారికి ప్రభుత్వం వచ్చాక, తగిన గుర్తింపు లభించిందన్నారు. అలాగే 2019లో పార్టీ విజయం కోసం పనిచేసిన వారికి సిఎం



అనుబంధ విభాగాల సమావేశంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

జగన్ సముచితస్థానం కల్పించారని అన్నారు. భవిష్యత్తులో నాయకులుగా ఎదిగేందుకు పార్టీ మీకు మరిన్ని అవకాశాలు ఇస్తుందని భరోసా నిచ్చారు.. పార్టీలో ప్రతిఒక్కరినీ సమన్వయం చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అనుబంధ విభాగాల జిల్లాస్థాయి మండలస్థాయి కమిటీలు పూర్తయిన తర్వాత అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోన్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులతో సిఎం జగన్ సమావేశం కానున్నారని అన్నారు. సిఎం జిల్లా పర్యటనలకు వచ్చినపుడు పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులకు సముచితస్థానం కల్పిస్తామని అన్నారు.

ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో పార్టీకి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా అంఆదులో సేవాదళ్ భాగస్వామ్యం ఉండేలా చూడాలని సిఎం కోరుకుంటున్నారని అన్నారు.. పార్టీ అనుబంధ విభాగాలు ఏ కార్యక్రమాన్ని తలపెట్టినా పార్టీ కేంద్ర కార్యాలయం మద్దతు ఉంటుందన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ నిర్మిస్తున్న జిల్లా కార్యాలయాల్లో అనుబంధ విభాగాలకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని వివరించారు. ఈ సమావేశాల్లో మీరు ఇచ్చిన విలువైన సలహాలు, సూచనలను పార్టీ తప్పకుండా పరిగణలోకి తీసుకుంటుందని, పార్టీ నుంచి పూర్తి సహకారం ప్రతిఒక్కరికీ ఉంటుందని విజయసాయిరెడ్డి హామీనిచ్చారు.. కార్యక్రమంలో వైఎస్ఆర్ సేవాదళ్‌ఖ అధ్యక్షుడు సుధీర్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ విభాగ సమావేశం జరగ్గా, పార్టీ ఐటి విభాగం అధ్యక్షుడు సునీల్ పోసింరెడ్డి నేతృత్వంలో ఐటి విభాగ సమావేశం జరిగింది.

# పురజనుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట

## - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 12, ప్రభాతవార్త :** పురపాలక సంఘ పట్టణ పరిధిలోని నివాసితుల సమస్యలను పరిష్కరించటంలో ప్రథమంగా మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డు దుర్గాపురంలో మెప్మా సిబ్బంది, కనకదుర్గా మహిళా సమాఖ్య ఏర్పాటుచేసిన డ్వాక్రా పొదుపు సంఘాల సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. స్థానికులు కోరిన పారిశుధ్య, డ్రైనేజీ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆలోచనలకు అనుగుణంగా పట్టణంలో విశేషమైన, చారిత్రాత్మక నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.



మహిళా సమాఖ్య ప్రతినిధులతో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేటలో రెండు సచివాలయాల ఆకస్మిక తనిఖీ**

జగ్గయ్యపేట పట్టణంలోని 3, 7 వార్డు సచివాలయాలను సోమవారం కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీచేశారు. వైఎస్ఆర్ బీమా, అమ్మఒడి వెరిఫికేషన్, సిటజన్ ఔట్రీచ్ తదతర పథకాలకు సంబంధించి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తమ విధులను నూరుశాతం పూర్తిచెయ్యాలని ఆయన ఆదేశించారు. నోడల్ అధికారులు వారికి కేటాయించిన సచివాలయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రిపోర్టు తెలియజెయ్యాలని నిర్దేశించారు. శానిటేషన్ కార్యదర్శులు ఉదయం గం.5.30లకే విధులకు హాజరుకావాలని గౌర్హాజర్ అయ్యే వారిపై ఉన్నతాధికారులకు నివేదించి వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

## మహిళా మావోయిస్టు మృతి: ఐజిపి సుందర్‌రాజ్ వెల్లడి

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా చోటెబెధియా అటవి ప్రాతంలో కూబింగ్ వెళ్లిన డిఆర్‌జి బిఎస్ఎఫ్ జవాన్లకు మావోయిస్టులు తారస పడటంతో పరస్పరం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమె నుండి 303 రైఫిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ ఘటనను బస్తర్ రేంజి ఐజిపి సుందర్‌రాజ్ ధృవీకరించారు. అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆదివరం సాయంత్రం ఆర్‌కెబి డివిజన్ సెక్రటరీ ప్రాగ్‌లాస్ కమాండర్ సహా ఇరవై మంది సాయుధ మావోయిస్టులు ఛోటె బెదియా ప్రాంతానికి చేరుకున్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్‌జిబిఎస్ఎఫ్ 132 బెటాలియన్ సంయుక్త బృందం ఘటనా ప్రాంతానికి వెళ్లింది.

## సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్-2023 ఫలితాలు విడుదల

### 14,624 మంది మెయిన్స్‌కు అర్హత

### సెప్టెంబర్ 15 నుంచి మెయిన్స్ పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్-2023 పరీక్ష ఫలితాలను యూపీఎస్సీ సోమవారం ప్రకటించింది. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారి వివరాలను కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. ప్రిలిమ్స్‌కు హాజరైన వారిలో 14,624 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించినట్టు ఫలితాల్లో వెల్లడయింది. మే 28న దేశ వ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్- 2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దేశ వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షకు సుమారు 5 లక్షల మందికిపైగా అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ ఏడాది 1105 పోస్టులను సివిల్స్ ద్వారా భర్తీ చేయనున్నారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 15 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. తెలంగాణ నుంచి 45,611 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## నేడు ఇసెట్-2023 ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఇసెట్-2023 పరీక్ష ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నట్టు ఇసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసెట్-2023కి 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజినీరింగ్ డిప్లొమాను పూర్తిచేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సులో చేరడం కోసం ఇసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### రాష్ట్రవ్యాప్తంగా 933 కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. పరీక్షకు 91.22 శాతం మంది హాజరయ్యారు. 93,008 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 84,835 మంది(91.22శాతం) హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 31,298 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,359 మంది(87.42 శాతం) హాజరయ్యారు. మొదటి సంవత్సరంలో పరీక్షల్లో మహబూబ్‌నగర్‌లో 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. నేడు(మంగళవారం) ఇంగ్లీష్ పేపర్-1 ఉదయం.. పేపర్-2 మధ్యాహ్నం జరగనుంది. ఈ నెల 22 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ నెల 18 లేదా 20 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది.

### తెలంగాణ పోలీసులపై నమ్మకం లేనందున

## సిబిఐని ఆశ్రయించా

### అధికార బలంతో కేసును తప్పుతోవ పట్టిస్తున్నారు

### ఆరిజన్ డెయిరీ నిర్వాహకురాలు శేజల్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా ఆరిజన్ డైరీ నిర్వహకురాలు శేజల్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మధ్య వివాదం కొనసాగుతుంది. ఎమ్మెల్యే మమ్మల్ని ఆర్థికంగా, శారీరకంగా వాడుకొని మోసం చేశాడంటూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విధితమే, గతంలో ఇదే విషయంపై శేజల్ తన వద్ద ఉన్న



ఆధారాలతో జాతీయ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన మహిళా కమిషన్ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి, 15 రోజుల్లో దర్యాప్తు చేసి నివేదిక అందించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా తెలంగాణ పోలీసులపై నమ్మకం లేదని ఎమ్మెల్యే తన అధికారంతో డబ్బుతో కేసును తప్పుతోవ పట్టిస్తున్నాడని, అందుకే న్యాయం కోసం నా వద్దనున్న ఆధారాలతో సిబిఐని ఆశ్రయించానని తెలిపింది. వారు సత్వరమే స్పందించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని, దుర్గం చిన్నయ్య పై కేసే నమోదై, అరెస్టు అయ్యేంతవరకు, నాకు న్యాయం జరిగే వరకు ఢిల్లీలోనే ఉండి పోరాటాన్ని కొనసాగిస్తానని శేజల్ మీడియాకు తెలిపింది. బెల్లంపల్లి ఎమ్మెల్యే మోసం చేశాడంటూ ఆర్థికంగా మానసికంగా, శారీరకంగా అనేక ఇబ్బందులకు గురి చేశాడంటూ..ఆయన అనుచరులు ఇప్పటికి నన్ను వేధిస్తున్నారని ఒక ఆడ కూతురు ఆవేదనతో డిల్లీ నడిబోడ్డున ఒంటరిగా పోరాటం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తుంది?

## జక్కుల సుచిత్ర గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్ జారీ కాలేదు

### ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** జక్కుల సుచిత్ర అనే అభ్యర్థిని ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకోనప్పటికీ.. తను హాల్ టికెట్ పొందినట్టు తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. జక్కుల సుచిత్ర తండ్రి జక్కుల శ్రీధర్ టీఎస్‌పీఎస్సీ ఐడీ నంబర్ టీఎస్1201206420తో గత ఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకన్నారని కమిషన్ కార్యదర్శి తెలిపారు. అయితే గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. నిజామాబాద్‌లోని ఏహెచ్‌ఎంవీ జూనియర్ కాలేజీలో(సెంటర్ కోడ్12014) ప్రిలిమస పరీక్షను రాశారని తెలిపారు. అయితే గత అక్టోబర్ 16న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి జూన్ 11(ఆదివారం) నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్ష కోసం హాల్ టికెట్ కోసం సుచిత్ర దరఖాస్తు చేసుకోలేదని కమిషన్ స్పష్టం చేసింది. గతంలో ప్రిలిమ్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరినీ హాల్ టికెట్స్ కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ కోరిందన్నారు. ప్రెస్ నోట్ ద్వారా మరియు వెబ్ నోట్ ద్వారా ముందుగానే హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని అభ్యర్థులందరికీ గుర్తు చేశామని.. ఎస్ఎంఎస్ కూడా పంపించినట్టు కమిషన్ అధికారులు స్పష్టం చేశారు. కానీ జక్కుల సుచిత్ర ఆదివారం జరిగిన ప్రిలిమ్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోలేదని తను చూపుతున్న హాల్ టికెట్ తప్పని కమిషన్ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

### ఆరోగ్య జీవనానికి ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

### యోగ, ధ్యానం ద్వారా జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత

### తెలంగాణ రన్ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి




జెండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

**వనపర్తి ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ శాఖ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం వనపర్తి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ఏకోపార్కు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా శారీరక వ్యాయామం చేయడం ద్వారా రుగ్మతలు తొలగిపోయి, ఆరోగ్యవంతమైన జీవితం సొంతమవుతుందన్నారు. యోగ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత కలుగు తుందని, మంచి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి, పెద్దఎత్తున మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించేదిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉదయం నడకకు వచ్చే వారికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సఖి సెంటర్ ఆధ్వర్యంలో ఏకో పార్కు వద్ద చిన్నారులతో మానవహారం ఏర్పాటుచేసి మంత్రి చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ రన్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్‌రెడ్డి, సఖి నిర్వాహకురాలు చిన్నమ్మథామస్, చంద్రశేఖర్, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణం లోని హిందీ బిఎడ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం సభ్యులతో ప్రతిజ్ఞ నిర్వహించి 'పని వద్దు-చదువు ముద్దు' పోస్టర్లను ఆయన విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల కార్మికులను పనులలో పెట్టుకోరాదని, వారు విద్య అభ్యసించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సఖి కేంద్రం ద్వారా ఎంతోమందికి ఆదరణ కల్పిస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, సిడబ్ల్యూసీ చైర్మన్ అలివేలమ్మ, రాంబాబు, లక్ష్మి, సౌజన్య, శ్రీలక్ష్మి, సఖి కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 259 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్‌లో నిర్వహించిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రేపటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలు 22 వరకు కొనసాగుతాయని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 71,681 మంది దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. వారిలో 41,526 మంది బాలురు ఉండగా.. 30,155 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 259 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పరీక్షల నిర్వహణలో 2800 మంది ఇన్విజిలేటర్లను ఉపయోగించుకోనున్నట్టు తెలిపారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్ కోర్సు మరియు సైన్స్ సబ్జెక్టుల సమయం మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించడం కోసం 50 ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి సీఎస్ రూమ్ దగ్గర సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. సమీర్ మహేంద్రకు బెయిల్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో సోమవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రుకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నాడు ఆరు వారాల మధ్యంతర బెయిలును మంజూరు చేసింది. అనారోగ్య కారణాల వల్ల ఆయనకు ఢిల్లీ హైకోర్టు బెయిలు మంజూరు చేసింది.

## తొమ్మిదేళ్లల్లో 21 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశాం

### • దేశంలోనే రికార్డు సృష్టించాం • టీచింగ్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడిన తరువాత 9 ఏళ్లల్లో 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. టీచింగ్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షను మంత్రి సోమవారంనిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకొక ప్రభుత్వ మెడికల్ కాలేజీ లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు.

60 ఏళ్లల్లో 3 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే కేవలం 9 సంవత్సరాల్లోనే 21 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. అతి తక్కువ సమయంలో 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించి దేశంలో తెలంగాణ రాష్ట్రం రికార్డు సృష్టించింది.

పెద్ద మొత్తంలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ వైద్య సిబ్బందిని నియమిస్తూ ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేసినట్టు చెప్పారు. ఇటీవల ఏకకాలంలో 1061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియమించడం వల్ల టీచింగ్ అసుపత్రులు మరింత బలోపేతమైనట్టు చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తరపునుంచి అవసరమైనన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు వైద్యుల వంతుగా ప్రతి ఒక్కరూ బాగా పని చేయాలని కోరుతున్నట్టు చెప్పారు.

జూన్ 14న నిర్వహించనున్న ఆరోగ్య తెలంగాణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జూన్ 14న నిమ్స్‌లో నిర్వహించనున్న ఆరోగ్య తెలంగాణలో భాగంగా 2000 పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మించే ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు.

## త్వరలో ఎన్నికల భారీ బదలీలు

### కొనసాగుతున్న కసరత్తు

### ఐఎఎస్, ఐపిఎస్‌లుసహా 100 మందికి స్థానచలనం

### దశాబ్ది ఉత్సవాల తర్వాత అధికారుల మార్పులు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల గడువు దగ్గరపడుతుండటంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు జరగనున్నాయి. అధికారులు, ఉద్యోగుల బదిలీల విషయమై రాష్ట్ర సర్కారు కసరత్తును ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారుల బదిలీలపై చర్యలు చేపట్టింది. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్లకు సంబంధించి నలుగురిని బదిలీ చేయాల్సి ఉంటుందని భావిస్తోంది. కొన్ని జిల్లాల ఎస్పీలు కూడా ఈ ఎన్నికల బదిలీల జాబితాలో ఉన్నట్లు తెలియవచ్చింది. వీరితో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలను నిర్వర్తించే పలువురిని మార్చనుంది. వీరితో పాటు కొన్ని చోట్ల ఇన్ చార్జీలు ఉన్న పరిస్థితుల్లో అటువంటి ప్రాంతాల్లో పూర్తి స్థాయి అధికారులను కూడా నియమించాల్సి ఉంటుంది. ఈ లెక్కన పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లతో సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వర్తించేవారిలో దాదాపు 100 మంది వరకూ బదిలీ కావచ్చని అంచనా వేస్తోంది. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు ఉన్నత స్థాయిలో కసరత్తు జరుగుతోంది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి ఈ బదిలీలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ స్థాయిలో బదిలీల జాబితాలు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఈ బదిలీల జాబితాలన్నీ పూర్తి అయిన తదుపరి వాటిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరిశీలనకు పంపనున్నారు. సీఎం ఆమోదం పొందిన తదుపరి వారి బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కానున్నాయి. ఈ నెల 22వ తేదీతో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగియనుండగా, ఆ తర్వాత అధికారుల బదిలీలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వాటికి సంబంధించి విధులు నిర్వర్తించే అధికారుల బదిలీలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇందుకుగాను ఎన్నికల నిర్వహణ విధుల్లో ఉండే అధికారుల బదిలీల విషయమై మార్గదర్శకాల ప్రకారం జరగాలని స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సొంత జిల్లాల్లో పని చేయరాదని, మూడేళ్లకు మించి అక్కడే కొనసాగరాదని మార్గదర్శకాల్లో తేల్చిచెప్పింది. వీటి ప్రకారం తెలంగాణలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు మహిళా సదస్సులు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా మహిళా సదస్సులు నిర్వహిచనున్నారు. మంగళవారం ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీచర్లు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొననున్నారు. ఈ సదస్సుల్లో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను గూర్చి వివరిస్తారు. ప్రధానంగా కల్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్టు, న్యూటిషన్ కిట్టు, పోలీస్ శాఖలో 33 శాతం రిజర్వేషన్లతో పాటు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచిన విషయాన్ని తెలియచేస్తారు. ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం చేయనున్నారు. అలాగే కిశోరామృతం తదితర కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన బాలికలు, విద్యార్థినులు, మహిళలకు అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

## విద్యుత్ డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. విద్యుత్ సరఫరా దేశ వ్యాప్తంగా ఈ నెల 9వ తేదీన ఆల్ టైమ్ గరిష్టంగా 223.23 గిగావాట్లకు చేరింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజా లెక్కలు వెల్లడించాయి. ఈ ఏడాది 229 గిగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మార్చి 16వ తేదీ నుండి జూన్ 15 వరకూ పూర్తి సామర్థ్యంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని దేశంలోని అన్ని థర్మల్, గ్యాస్, సోలార్ తదితర ప్లాంట్లకు సూచించింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కరెంట్ సరఫరా సగటున 215.97 గిగావాట్లుగా, మే నెలలో 221.34 గిగా వాట్లుగా రికార్డయింది. అయితే అకాల వర్షాలతో ఉష్ణోగ్రతలు తగ్గడంతో విద్యుత్ వినియోగం మే నెలలో తగ్గింది. ఈ నేపథ్యంలోనే విద్యుత్ డిమాండ్ 134.20 బిలియన్ యూనిట్లకు తగ్గింది. గత సంవత్సరం మే నెలలో 135.15 బిలియన్ యూనిట్లుగా ఉండగా, అంతకంటే ఈ ఏడాది తక్కువ చోటు చేసుకోవడం కేవలం అకాల వర్షాల కారణంగానే అని విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## కొండెక్కిన కోడి.. కిలో చికెన్ రూ.340

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** కోడి ధర కొండెక్కింది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. వారం రోజుల క్రితం స్కిన్ లెస్ చికెన్ కిలోకు 240 రూపాయల నుండి 260 రూపాయలు, లైవ్ కోడి 140 రూపాయల నుండి 160 రూపాయల మధ్యలో విక్రయించారు. అయితే ఇప్పుడు దానికి అదనంగా కిలోకు 100 రూపాయల నుండి 120 రూపాయల వరకూ రేటు పెంచారు. ఉష్ణోగ్రతలు, ఉక్కబోత, ఎండ తీవ్రతకు రాష్ట్రంలో కోళ్ల చనిపోవడంతో, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక వాటి రేట్లు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హోల్‌సేల్‌లో స్కిన్ లెస్ కోడి మాంసం కిలో 290 రూపాయల నుండి 310 రూపాయల మధ్యన, లైవ్ అయితే 170 రూపాయలకు విక్రయిస్తున్నారు.

### నిషిద్ధ విదేశీ సిగరెట్ల పేరిట

## నకిలీ సిగరెట్లు విక్రయం.. ఒకరి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** నిషిద్ధ విదేశీ సిగరెట్ల పేరిట నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 12 లక్షల రూపాయల విలువచేసే నకిలీ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు మీడియాకు వెల్లడించారు. నగరంలోని మంగల్‌హాట్‌కు చెందిన సయ్యద్ మొయినుద్దీన్ అలియాస్ బబ్బు (32) ఓ ప్రైవేటు ఉద్యోగి. ఇతని మిత్రుడు మహమ్మద్ అబ్దుల్ రజాక్ అలియాస్ బషీర్ (33) కూడా ప్రైవేటు ఉద్యోగే. ఇద్దరు తమ ఉద్యోగాల్లో ఆశించినంత మేరకు సంపాదించకలేకపోతుండడంతో దారితప్పారు. ఈ క్రమంలో ఇద్దరు కలిసి కొన్నేళ్లుగా నిషిద్ధ విదేశీ సిగరెట్ల పేరిట నకిలీ సిగరెట్లను అమ్మసాగారు. ప్యారిస్ సిగరెట్ల పేరిట ఈ నకిలీ సిగరెట్లను వీరు అమ్ముతున్నారు. పొగరాయుళ్లు ఎక్కువగా మక్కువపడే విదేశీ సిగరెట్లు తమ వద్ద వున్నాయని నమ్మిస్తూ ఢిల్లీలో అతితక్కువ ధరకు లభించే నాణ్యతలేని సిగరెట్లను అమ్ముతూ వీరిద్దరు రెండు చేతులా సంపాదిస్తున్నారు. వాస్తవానికి విదేశీ సిగరెట్ల విక్రయం దేశంలో ఒక పద్ధతి ప్రకారం జరగాల్సి వుంది. ఇందుకోసం అనుమతి వున్న కొందరు వ్యాపారులు తగినంత జిఎస్‌టి సహా ఇతర పన్నులను చెల్లించి మరీ వీటిని అమ్మాల్సి వుంది. అనుమతులులేని వ్యక్తులు విదేశీ సిగరెట్లను అమ్మడానికి వీల్లేదు. ఈ క్రమంలోనే విదేశీ సిగరెట్ల విక్రయాలపై నిషేధం వుంది. అయితే పొగరాయుళ్ల అలవాటును బబ్బు, బషీర్‌లు తమకు అనుకూలంగా మలచుకుని సొమ్ము చేసుకోసాగారు. ఢిల్లీలో తనకు తెలిసిన నకిలీ సిగరెట్ల వర్తకుల నుంచి టోకుగా కల్తీ సరుకును తెప్పించి గౌలిగూడలోని గణపతి రోడ్ లైన్స్ అనే ట్రాన్స్‌పోర్టు కంపెనీ గోదాములో నిలువవుంచి వీలునుబట్టి సరుకును మార్కెట్లో అమ్మకాలు చేసేవారు. ఇందుకు సదరు ట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజర్ మోహన్‌దాస్ ఠాకూర్ (52) కమీషన్ తీసుకుని తన వంతు సహాయం అందించేవాడు. కాగా ఈ గోల్‌మాల్ రాకెట్ గురించి పక్కా సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా నేతృత్వంలోని పోలీసు బృందం దాడిచేసింది. ఈ సందర్భంగా బబ్బు, బషీర్ పారిపోగా మోహన్‌దాస్ ఠాకూర్ దొరికిపోయాడు. ఇతను మేనేజర్‌గా వున్న ట్రాన్స్‌పోర్టు కంపెనీ గోదాములో 12 లక్షల రూపాయల విలువచేసే నకిలీ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. కాగా ఈ ముఠాకు నాయకులుగా వున్న బషీర్, బబ్బుపై ఇంతకు ముందు అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు వున్నాయి. కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. పరారీలో వున్న బషీర్, బబ్బుల కోసం గాలిస్తున్నారు.

## విద్యార్థులకు రహదారి భద్రతపై ట్రాఫిక్ పోలీసుల పాఠాలు

### • ట్రాఫిక్ పోలీసులు పాఠశాలలను సందర్శించి

### రోడ్ సేఫ్టీపై బాలలకు సూచనలివ్వాలి: ట్రాఫిక్ చీఫ్ ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం నుంచి పాఠశాలలు మొదలవడంతో సిటీ ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు రహదారి భద్రతపై పాఠాలు చెప్పేందుకు రంగంలో దిగారు. రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో పాఠశాలల్లో చదువుతున్న బాలలు, చిన్నారులు వుంటుండడంతో వీరి రక్షణకు ట్రాఫిక్ పోలీసులు ముందుగానే నడుం బిగించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు ఈ విషయంలో తమ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. సిటీలోని అన్ని ప్రాంతాలకు చెందిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తమ తమ ప్రాంతాలలోని పాఠశాలలను కచ్చితంగా సందర్శించడంతో పాటు అక్కడి బాలలు, చిన్నారులకు రహదారి భద్రత గురించి వివరించాలని ఆదేశించారు. దీంతో పాటు రోడ్డును దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిగ్నళ్ల వద్ద ఎలా మసలు కోవాలనే దానిపై సూచనలు తెలియ చేయాలని కోరారు. పాఠశాలల నిర్వాహకులు చిన్నారులు, బాలల భద్రత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపైనా సూచనలు చేయాలని ఆయన చెప్పారు.

ట్రాఫిక్ బాస్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు సిటీ ట్రాఫిక్ పోలీసులు సోమవారం నాడు నగరంలోని అనేక పాఠశాలకు వెళ్లి అక్కడి బాలలు, చిన్నారులకు రహదారి భద్ర తపై పా ఠాలు నేర్పారు. దీంతో పాటు పాఠశాలల నిర్వాహకులు తమ విద్యార్థుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు.

దీంతో పాటు చిన్నారులు, విద్యార్థుల చేత రహదారి భద్రతకు సంబంధించిన బ్యానర్లను ప్రదర్శింప చేశారు. గత ఏడాది ట్రాఫిక్ పోలీసులు 1322 పాఠశాలను సందర్శించి అక్కడి లక్షా 37వేల 476 మం ది రహదారి భద్రతపై చైతన్య వంతులను చేశారు. ఇదే సమయంలో 203 పాఠశాలకు చెందిన వేలాది మంది విద్యార్థులను నగరంలోని గోషామహల్, బే గంపేట్ ట్రా ఫిక్ శిక్షణా సంస్థలకు రప్పించి అనేక అంశాలపై తర్ఫీదునిచ్చారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం మొదలవడంతో గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఇలాంటి కా ర్యక్రమాలు చేబట్టాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోసాగారు.



నగరంలోని ఓ పాఠశాలలో బాలలకు రహదారి భద్రతపై వివరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

# రవితేజ మూవీ టైటిల్ 'ఈగల్'

మాస్ మహారాజా రవితేజ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రూపొందించిన ధమాకాతో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ సోలోహిట్ అందుకున్నారు.. దర్శకుడిగా మారిన కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో చేయబోతున్న మాసివ్ ప్రాజెక్టు కోసం రవితేజ పీపుల్ మీడియా ఫ్యాక్టర్ ప్రొడక్షన్ హౌస్‌తో మళ్లీ కలిసి పనిచేస్తున్నారు. మేకర్స్ తాజాగా సోమవారం టైటిల్ ను ప్రకటించారు.. చాలా ఆసక్తికరంగా ఉంది. రవితేజ మోస్ట్ వాంటెడ్ పెయింటర్. అతన్ని పట్టుకోవటానికి రా ఏజెన్సీ వెతుకుతూ ఉంటుంది. ఇంతో ఓ వ్యక్తి అతను పత్తిని పండించే రైతు అని చెబుతాడు.. తనకి



ఇంకొన్ని అవతారాలు కూడ ఉన్నాయి. చివరగా రవితేజ ఒక సరస్సు వద్ద నిలబడి పాక్షికంగా తన ముఖాన్ని చూపిస్తారు. ఈ తర్వాత ఈగల్ అనే టైటిల్‌ను రివీల్ చేశారు.. ఇందులో అనుపమ పరమేశ్వరన్, నవదీప్, మధుబాల వంటి తారాగణం కూడ కన్పించారు.కావ్యా భాస్కర్ మరో కథానాయిక.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. కార్తీక్ ఘట్టమనేని రచన, దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి మణిబాబు కరణంతోపాటు దర్శకుడు స్వయంగా స్క్రిప్టును రాశారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈగల్ మూవీని 2024 సంక్రాంతికి విడుదలచేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

# శ్రీవిష్ణు 'సామజవరగమన'



హీరో శ్రీవిష్ణు 'సామజవరగమన'తో హిలేరియస్ ఎంటర్‌టైనర్ అందించటానికి రెడీ అయ్యారు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ పతాకంపై ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రం టీజర్, ఇతర ప్రమోషన్స్‌కు మంచి స్పందన వస్తోంది. అనిల్ సుంకర సమర్పి స్తున్నారు. ఈచిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సోమవారం మేకర్స్ ఆకట్టుకునే పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్స్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంది.

# 'వేటాడతా' మూవీ ప్రారంభం

అంకయ్య ఆర్ట్‌క్రియేషన్స్ పతాకంపై అనిత మూవీస్ సమర్పణలో అరుణ్, సృజనలను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ సురేష్‌రెడ్డి దర్శకత్వంలో అంకయ్య ఎం నిర్మిస్తున్న చిత్రం 'వేటాడతా'.. ఈచిత్రం ప్రారంభోత్సవం ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగింది.. ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు.. నాగులపల్లి పద్మిని స్క్రిప్టును అందించారు.



నిర్మాత మాట్లాడుతూ, మా బ్యానర్‌లో మాయా మహల్ మొదటి చిత్రం అన్నారు. మరో రెండు చిత్రాలకు సంబంధించి పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. మా అబ్బాయి అరుణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ నాలుగతోసినిమాగా వేటాడతా చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సినిమా ఉంటుందన్నారు. ఇందులో తాను కూడ టైటిల్ రోల్ చేస్తున్నానని అన్నారు. దర్శకుడు సురేష్‌రెడ్డి మాట్లాడుతూ, బరి సినిమా తనకు దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. ఈచిత్రం నాకు రెండో చిత్రం అన్నారు. సస్పెన్స్, మిస్టరీతో రూపొందుతుందన్నారు. ఈనెలాఖరులో షెడ్యూల్ ప్రారంభిస్తామన్నారు. అరకు, నంద్యాల, హైదరాబాద్ ప్రాంతాల్లో షూటింట్‌కు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ సృజన, హీరో అరుణ్ తదితరులు మాట్లాడారు.




# ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పు..రియల్ బ్లాక్‌బస్టర్

బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం అన్‌స్టాపబుల్... నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లుగా నటించారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మాత రజిత్‌రావు గ్రాండ్‌గా నిర్మించారు. ఈనెల 9న ఈచిత్రం విడుదలైన సూపర్‌బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్



నిర్వహించింది.. హీరో సన్నీమాట్లాడారు.. ఈచిత్రాన్ని చూసిన ప్రేక్షకులు సినిమా బాగుందని అన్నారని అన్నారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కొన్ని రివ్యూల్లో భిన్నాభిప్రాయాలు వచ్చాయని, అయితే ఎవరి అభిప్రాయం వారిది అని అన్నారు. సినిమా చూసిన ప్రతిఒక్కరూ బాగుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ప్రేక్షకులు మెచ్చుకోవటం ఆనందంగా ఉందన్నారు.. హాయిగా నవ్వించాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా చేశానని అన్నారు. ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పు రియల్ బ్లాక్‌బస్టర్ అన్నారు. ఇకపై అన్నీ నవ్వించే సినిమాలే చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆక్సా ఖాన్, నిర్మాత రజిత్‌రావు తదితరులు మాట్లాడారు.

# గోపీచంద్ తాజా చిత్రం టైటిల్ 'భీమా'



మాచో హీరో గోపీచంద్ తన 31వ చిత్రం కోసం ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్షతో చేతులు కలిపారు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర నిర్మాతలు సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ లాంచ్ చేశారు. ఈచిత్రానికి భీమా అనే టైటిల్‌ను ప్రకటించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో గోపీచంద్ ఫెరోషియస్ పోలీసు అధికారిగా ఇంటెన్స్ రోల్‌లో కన్పించా రు.. ఫస్ట్‌లుక్ గోపీచంద్ ఆవేశ పూరితంగా చూస్తే రగ్డ్ లుక్‌లో కన్పించారు. బ్యాగ్రౌండ్‌లో ఒక ఎద్దును కూడ మనం చూడవచ్చు.. కన్నడలో మంచి చిత్రాలను అందించిన హర్షఈచిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, ఇతర అంశాలతో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా చిత్రం రాబోతోంది. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది. హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# 'వీరసింహారెడ్డి' 100 రోజుల వేడుక

నటసింహ నందమూరి బాలకృష్ణ 107వ చిత్రం 'వీరసింహారెడ్డి'.. 100 రోజులు పూర్తిచేసుకుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది.. ఈమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. బాలకృష్ణ పుట్టినరోజుపే సందర్భంగా వీరసింహారెడ్డి 100




రోజుల వేడుకను ఘనంగా నిర్వహించారు. యూనిట్‌కు 100 రోజుల షీల్డ్‌లను అందజేశారు. డిస్ట్రిబ్యూటర్స్ కూడ షీల్డ్‌లను అందించారు. అనిల్‌రావిపూడి, బాబీ, హరీష్ శంకర్, శివ నిర్వాణ, బుచ్చిబాబు, సితార నాగవంశీ, సాహు గారపాటి, హరీష్ పెద్ది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: 'విమానం' సక్సెస్‌మీట్‌లో సముద్రఖని

సముద్రఖని, మాస్టర్ ధ్రువన్, అనసూయ, రాహుల్ రామకృష్ణ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం విమానం.. ఈనెల 9న విడుదలైంది.. తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ హిట్‌ను అందుకుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహించారు. జీస్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్ ఈచిత్రాన్నినిర్మించారు. తాజాగా సక్సెస్‌మీట్‌ను యూనిట్ నిర్వహించింది. సముద్రఖని మాట్లాడుతూ, ఒక మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తే వాళ్లే ఆ సినిమాను భుజాలపై మోస్తారు అని చెప్పటానికి విమానం ఉదాహరణ అన్నారు.. ఇది చాలా సార్లూ ప్రూవ్ అయ్యిందన్నారు. మరోసారి విమానంతో ప్రూవ్ అయ్యిందన్నారు. జీస్టూడియోస్



వారికి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు శివప్రసాద్‌గారికి కంగ్రాట్స్ అన్నారు.. విమానం రిలీజ్ తర్వాత థియేటర్స్ సంఖ్య పెరిగాయని జీస్టూడియోస్ నిమ్మకాయల ప్రసాద్‌గారు ఫోన్‌చేసి చెప్పారన్నారు. నిర్మాత కిరణ్ కొర్రపాటి మాట్లాడుతూ, సినిమాకు వస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి ఎమోషనల్ మూవీ అదరుగా వస్తుందన్నారు. ఇలాంటి సినిమాలను ఆదరిస్తే ఇండస్ట్రీలో కొత్త దర్శకులకు ఇంకా మంచి ఉత్సాహం వస్తుందన్నారు. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ హనుమంతరావుగారికి థాంక్స్ అన్నారు. జీస్టూడియోస్ నిమ్మకాయల ప్రసాద్‌గారు మంచి కథలను ఎంపిక చేసుకుని నడిపించారన్నారు. కార్యక్రమంలో ధన్‌రాజ్,రైటర్ హను , సినిమాటోగ్రాఫర్ వివేక్, సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, దర్శకుడు శివప్రసాద్ యానాల, మాస్టర్ ధ్రువన్, అనసూయ భరద్వాజ్ మాట్లాడారు.

# నిఖిల్ సిద్ధార్థ్ 'స్పై' పాట హల్‌చల్

యంగ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కార్తీకేయ2 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగి ఇపుడు వరుస సినిమాలతో పాన్‌ఇండియా ప్రేక్షకులను అలరిస్తున్నారు.. ఈ తరుణంలో గ్యారీ పిహెచ్ దర్శకత్వంలో సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న చిత్రం స్పై... ఈడి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.రాజశేఖరరెడ్డి నిర్మాతగా సుభాష్ చంద్రబోస్ సీక్రెట్ స్టోరీ, డెత్ మిస్టరీ ఆధారంగా తెరకెక్కుతోంది.. ఈచిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేశారు.. జూమ్ జూమ్ అంటే సాగే ఈపాట నికుల్ సిద్ధార్థ్ , ఐశ్వర్యమీనన్ మధ్య వచ్చే లవ్



రొమాంటిక్ సాంగ్. అనురాగ్ కులకర్ణి, రమ్య బేహారా పాడారు.. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు.. అలాగే శ్రీచరణ్ పాకాల స్పై సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈపాట ప్రస్తుతం కుర్రకారు గుండెలను మీటుతూ సోషల్‌మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.. భారతదేశ అత్యుత్తమమైన రహస్య కథను చరిత్రలో నిలిచిపోయే స్పై థ్రిల్లర్ చిత్రంగా స్పై చిత్రం రూపొందుతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మాలయాళ, కన్నడ భాషల్లో జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# 'కోడ్ రామాయణ' ఫస్ట్‌లుక్

సౌద అరుణ స్టూడియోస్ పతాకంపై ద్రవిడ భూమి యొక్క ఆత్మగౌరవ నినాదంతో పాపులర్ రైటర్ సౌద అరుణ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కోడ్ రామాయణ... ఈచిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బౌద్ధ బిక్షువు బంతెషీల్ రక్షిత్ , ప్రముఖ రచయిత్రి లలిత చేతులమీదుగా కోడ్ రామాయణ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో దుర్వాసుడు పాత్రలో నటించిన భరద్వాజ, చిత్ర దర్శకులు సౌద అరుణ్ మాట్లాడుతూ, కోడ్ రామాయణ మొదటి భాగం నామకరణ బాలసాలకు వచ్చిన పెద్దలకు ధన్యవాదాలు అన్నారు. ఇపుడు సంగీత సాహిత్యాలతతో వర్ధిల్లిన గడ్డే ద్రవిడ భూమి ఈ గడ్డపై పుట్టిన మేం జైశ్రీరావణ అని స్మరించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ద్రవిడ భూమి ఆత్మగౌరవం అనే నినాదంతో ద్రవిడ భూమి యొక్క గొప్పతనాన్ని ప్రపంచం మరింత అర్థంచేసుకోవటానికి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. తప్పకుండా ఎవ్వరినీ వ్యతిరేకించటానికి ఈ సినిమాను తీయటం లేదని అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.



# మర్దన చేస్తే మెరిసిపోతుంది..



కాలం ఏదైనా, కారణాలు ఎన్ని చెప్పినా నిత్యం ఒత్తిడి విసిరే సవాళ్లు ఉక్కిరిబిక్కిరి చేస్తూనే ఉంటాయి. ఈ పరిస్థితికి చెక్ చెప్పి సాంత్వన పొందేందుకు మర్దన ఎంతో మేలు చేస్తుంది. అంటారు సౌందర్య నిపుణలు,

- లావెండర్, మల్లె, గులాబీ వంటి పూల పరిమాళాల్లో సాంత్వననిచ్చే సుగుణాలెన్నో ఉన్నాయట. మరి ఇంకేం. అలాంటి పూల సుగంధాల నూనెల్లో మీకు నచ్చినదాన్ని ఎంచుకుని పావు కప్పు బాదం నూనెలో ఓ రెండు చుక్కల ఈ సువాసన తైలాన్ని కలిపి ఒంటికి రాసి మర్దనా చేయండి. ఒంట్లో రక్తప్రసరణ చక్కగా జరుగుతుంది. మేను వనెనీనుతుంది.
- కొబ్బరినూనె వేడి చేసి దానికి కాస్త తేనె, చిటికెడు కర్పూరం పొడిచేసికలపండి. ఈ మిశ్రమాన్ని ఒంటికి రాసి మృదువుగా మర్దన చేయండి. ఇది ఒంటి మీద ఉన్న మురికిని శుభ్రపరుస్తుంది. ఇలా కనీసం ఆరంలో రెండు సార్లైనా చేస్తుంటే ఒత్తిడీ పరారవుతుంది. ❑

# దేశంకోసం నా వంతుగా..



కుటుంబ నిర్వహణ నిమిత్తం మన ఆదాయ వ్యయాల్ని బట్టి ఒక బడ్జెట్‌ను రూపొందించుకోవడం సహజమే. అదే విధంగా స్థానిక ప్రభుత్వాలు, మున్సిపాలిటీల వంటి పాలనా వ్యవస్థలు వివిధ మౌలిక సదుపాయాల కల్పన/ అభివృద్ధి కోసం ఏటా ఒక ప్రణాళికను రూపొందించుకుంటాయి. నిర్దేశిత లక్ష్యాలు, పురోగతికి సంబంధించి ప్రత్యేక నివేదికలు కూడా రూపొందిస్తుంటాయి. అయితే ఈ నివేదికల్ని సంబంధిత వెబ్‌సైట్లలో పొందుపరిచినా.. ఆయా డాక్యుమెంట్లు కొన్ని సందర్భాలలో అవసరమైన వారికి అందుబాటులో ఉండకపోవచ్చు. స్వీయానుభవంతో ఈ సమస్యను గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన సుబ్బలక్ష్మి కృష్ణమూర్తి. ఈ క్రమంలోనే పట్టణ పాలనకు సంబంధించిన సమాచారాన్ని సరళంగా, విశ్లేషణాత్మకంగా అందించాలన్న లక్ష్యంతో ఓ ఆన్‌లైన్ వేదికను ప్రారంభించారామె. ఈ క్రమంలోనే జిహెచ్‌ఎంసితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపాలిటీల సమాచారమంతా ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. పౌర సమస్యలపై తనకున్న ఆసక్తే ఈ విభిన్న వ్యాపారాంశాన్ని ఎంచుకునేలా చేసిందంటోన్న సుబ్బలక్ష్మి.. క్రెడిట్ రేటింగ్ ఎక్స్‌పర్ట్ నుంచి వ్యాపారవేత్తగా మారే క్రమంలో తనకెదురైన అనుభవాల్ని తెలుసుకుందాం...

నేను పుట్టిపెరిగిందంతా చెన్నైలోనే పెళ్లయ్యాక హైదరాబాద్‌లో స్థిరపడ్డా. నాన్న వాజ్‌పేయి మంత్రివర్గంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. చిన్నతనం నుంచి అన్ని విషయాల్లో నాన్ననే స్ఫూర్తిగా తీసుకుంటూ పెరిగా. ఛార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ పూర్తిచేశాక.. జర్నలిజంలో పిజి డిప్లొమా చదివాను.

**దేశంకోసం.. నా వంతుగా..** చదువు పూర్తయ్యాక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ సంస్థ క్రిసిల్‌లో ఉద్యోగమొచ్చింది. అందులోని 'పబ్లిక్ ఫైనాన్స్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రేటింగ్స్ విభాగానికి హెడ్‌గా వ్యవహరించా. ఈ క్రమంలోనే క్రెడిట్ రేటింగ్ నిపుణురాలిగా పేరు గడించాను. ప్రస్తుతం 'ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో సభ్యురాలిగా కొనసాగుతున్నా. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేకమైన నైపుణ్యాలుంటాయి. వాటిని దేశ సేవ కోసం వినియోగించుకోవాలని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. దీనికి తోడు నాకు ముందు నుంచీ పౌర సమస్యలపై ఆసక్తి ఎక్కువ! ఈ మక్కువతోనే సమయం దొరికినప్పుడల్లా ఈ విషయాల గురించి నాన్నతో ఎక్కువగా చర్చించేదాన్ని. ఇక నాన్న పోయాక సమాజానికి నా వంతుగా ఏదైనా చేయాలన్న పట్టుదల పెరిగింది. ఈ ఆలోచనతోనే దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలకు సంబంధించిన సమాచారాన్ని ఓ వేదిక పైకి తీసుకురావాలనుకున్నా. ప్రత్యేకించి మున్సిపల్ బాండ్ మార్కెట్స్ రంగంలో సేవలందించాలని ఆశించా. మున్సిపాలిటీలకు సంబంధించిన సమాచారమే ఎందుకంటే. ఆ సమయంలో ఆయా మున్సిపాలిటీలకు చెందిన వెబ్‌సైట్లలో సంబంధిత పత్రాలు, బడ్జెట్ ప్రతుల్ని అనుసంధానించినా.. అవి ఓపెన్ కాకపోవడం, అందుబాటులో లేకపోవడం.. వంటి సమస్యల్ని స్వీయానుభవంతో గుర్తించా. దీనికి పరిష్కారంగా 2010లో పబ్లిక్ ఫైనాన్స్ ఇండియా పేరుతో ఓ వెబ్‌సైట్‌ను రూపొందించి. తొలి దశలో ఈ మున్సిపల్ డాక్యుమెంట్స్‌ని యథావిధిగా ఓ లైబ్రరీలో అందుబాటులో ఉంచాం.

**సరళంగా, విశ్లేషణాత్మకంగా...** ఆ తర్వాత కొన్నేళ్లకు ఈ మున్సిపల్ డాక్యుమెంట్లను ఎక్సెల్ స్ప్రెడ్‌షీట్లుగా మార్చు చేసి అందించాం. అయితే వీటి వినియోగం తక్కువని గ్రహించిన మేము. ఈ సమాచారాన్ని మరింత సరళీకరిస్తూ విశ్లేషిస్తూ డేటాబేస్ రూపంలో ఆన్‌లైన్ వేదిక పైకి తీసుకొచ్చాం. సాధారణంగా ఆయా రాష్ట్రల మున్సిపాలిటీలకు సంబంధించిన సమాచారం, రిపోర్టులు స్థానిక భాషలోనే అందుబాటులో ఉంటాయి. వీటన్నింటినీ ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేసే క్రమంలో పలు సవాళ్లను ఎదుర్కొన్నాం. ఇక సందేహాల నివృత్తి, సమాచారాన్ని సులభంగా పోల్చుకోవడానికి వీలుగా ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాం. సీడ్ ఫండింగ్ సమకూర్చుకుని 2021లో మున్సిపాలిటీలపై డేటా టెక్‌ను ప్రారంభించాం. మున్సిపాలిటీలకు సంబంధించిన వివిధ రిపోర్టులు, బడ్జెట్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు, వివిధ ప్రాజెక్టులు, బాండ్ ఆఫర్ డాక్యుమెంట్లు, కాగ్ ఆడిట్ నివేదికలు.. మొదలైన వాటి నుంచి సమాచారాన్ని సేకరించి ఈ ఆన్‌లైన్ వేదికగా సరళంగా, విశ్లేషణాత్మకంగా అందించే ప్రయత్నం చేస్తున్నాం.

అంతర్జాలంతో పాటు సమాచారం హక్కు చట్టం స్ఫూర్తితో మున్సిపల్ కార్పొరేషన్స్‌కు లేఖలు రాయడం, నెట్‌వర్కింగ్.. వంటి వర్గాల ద్వారా వీటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, అందుబాటులో ఉంచుతున్నాం. ఈ సమాచారాన్ని ఆర్థిక రంగ సంస్థలు, కన్సల్టింట్ సంస్థలు, దీసెర్చ్ స్కాలర్స్, మున్సిపల్ కార్పొరేషన్లతో వివిధ లావాదేవీలు నిర్వహించే సప్లయర్లు వంటిప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు ఉపయోగించుకోవచ్చు.వీని కోసం ఆయా అంశాల్లో నిపుణులైన సిబ్బంది మా సంస్థ తరపున వివిధ ప్రాంతాల నుంచి పని చేస్తున్నారు. వీరిలో 80 శాతం మంది మహిళలే. విశ్లేషణ నైపుణ్యాలు మహిళలకే అధికంగా ఉంటాయని నేను భావిస్తా. అందుకే సిబ్బంది నియామకంలో వీరికే ప్రాధాన్యమిస్తున్నా.

భవిష్యత్తులో ఇలా ! ప్రస్తుతం మునిపై డేటా టెక్ వేదికగా వివిధ మున్సిపాలిటీలకు సంబంధించిన వివిధ సమాచార పత్రాలు (సుమారు 4700లకు పైగా) అందుబాటులో ఉన్నాయి. మున్సిపాలిటీలకు సంబంధించిన ఆర్థిక సమాచారాన్ని అత్యంత విశ్వసనీయంగా అందించడమే లక్ష్యంగా భవిష్యత్తులో ఈ వేదికను తీర్చిదిద్దాలనుకుంటున్నా. ఇక వీహబ్ సహకారంతో మా బిజినెస్ నెట్‌వర్క్‌ను విస్తరించుకోగలిగాం. మా సేవలకు గుర్తింపుగా యూఎస్ ఎండియా బిజినెస్ కౌన్సిల్ స్టార్టప్ పిచ్ పోటీలోనూ గెలుపొందాం. సబ్‌స్క్రిప్షన్స్, రీసెర్చ్ సపోర్ట్ సేవల ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి ప్రయత్నిస్తున్నా. దేశవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి సుమారు 10 సంవత్సరాల డేటా మా వద్ద అందుబాటులో ఉంది. మున్సిపల్ బాండ్ మార్కెట్లు వృద్ధి చెందితే వివిధ నగరాల్లో మౌలికసదుపాయాల కల్పన తక్కువ ఖర్చుతో. మరింత వేగవంతమవుతుంది. ఈ నేపథ్యంలో వివిధ మున్సిపాటిలీలకు సంబంధించి ఆయా క్రెడిట్ మార్కెట్లకు అవసరమయ్యే ఆర్థిక సమాచారాన్ని అత్యంత విశ్వసనీయమైన రీతిలో అందిచాలన్నదే నా ఆశయం.

**ఆ భయాన్నీ జయిస్తేనే...** భార్యాభర్తలిద్దరూ వ్యాపారవేత్తలైతే.. అందులోని లాభనష్టాల ప్రభావం ఇంటి బాధ్యతలు, తమ అనుబంధం పైనా పడుతుందంటారు. అయితే ఆ సమస్య రాకుండా మేం జాగ్రత్తపడుతున్నాం. ప్రస్తుతం నేను వ్యాపారంలో నిలదొక్కుకోగలిగానంటే మావారి ప్రోత్సాహం ఎంతో! ఇంటి పనులైనా, కెరీరైనా.. ప్రాధాన్యతల్ని బట్టి పనుల్ని విభజించుకుంటే ఒత్తిడి లేకండా ముందుకు సగుచు. ఇక వ్యాపారమంటే ప్రతి ఒక్కరిలో ఏదో తెలియని భయముంటుంది. ❑

# ఆమెకు వెసులుబాటు..

**అప్పటిదాకా ఎంతటి పోటీనైనా తట్టుకొని నిలదొక్కుకునే అమ్మాయి. అమ్మవగానే.. ఆలోచనలో పడుతుంది. తన సమయం పిల్లలకే ఇవ్వాలనుకుంటుంది. అందుకే కెరియరా, కడుపున పుట్టినవారా అన్న పరిస్థితి వస్తే ఉద్యోగాన్నే వదులుకుంటుంది. అది అర్థం చేసుకున్న కొన్ని సంస్థలు ,, అమ్మకు తోడుగా నిలుస్తున్నాయిలా..**

ఉపి సంస్థా 26 వారాలు లేదా ఆరు నెలలు తప్పనిసరి మాతృత్వ సెలవులు ఇస్తున్నాయి. అవి కాకుండా.

**అబాట్..** గర్భిణులకు 'హ్యాపీ ఫీట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది. దీని ద్వారా గర్భిణులైన తమ ఉద్యోగినులు తల్లి అయ్యేవరకు అవసరమైన నిపుణుల సాయాన్ని అందిస్తోంది.

**ఆక్సెంచర్..** ఇంటరాక్టివ్ పేరెంటింగ్ వర్క్‌షాప్స్, ప్రీ అండ్ పోస్ట్ మెటర్నిటీ కౌన్సెలింగ్ సెషన్స్ వంటివి నిర్వహిస్తోంది. అవసరమైతే ఇంక నుంచి లేదా నచ్చిన వేళల్లో పనిచేసే వీలుకల్పిస్తోంది ప్రసూతి సెలవులు మగిశాక ఏడాదిపాటు నచ్చినచోటు నుంచి పనిచేయొచ్చు. పిల్లలతో గడపడానికీ, వాళ్లతో సెలవులు ప్లాన్ చేసుకోవడానికీ, అనారోగ్యాల సమయంలో ఇలా భిన్న అవసరాలకోసం 9 పెయిడ్ లీవ్స్‌నీ అందిస్తోంది.

**డెలాయిట్...** 'డీమామ్' ద్వారా ప్రసవం తర్వాతకెరియర్ గాడిలో పడటానికి అవసరమైన శిక్షనిస్తారు. కాబోయే అమ్మలకు ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. అవసరమైతే ఇంటి నుంచి లేదా నచ్చిన వేళల్లో పనిచేసే వీలు కల్పిస్తోంది. ప్రసూతి సెలవులు ముగిశాక ఏడాదిపాటు నచ్చినచోటు నుంచి పనిచేయొచ్చు. పిల్లలతో గడపడానికీ, వాళ్లతో సెలవులు ప్లాన్ చేసుకోవడానికీ, అనారోగ్యాల సమయంలో ఇలా భిన్న అవసరాలకోసం 9 పెయిడ్ లివ్స్‌నీ అందిస్తోంది.



**డెలాయిట్..** 'డీమామ్' ద్వారా ప్రసవం తర్వాత కెరియర్ గాడిలో పడటానికి అవసరమైన శిక్షణిస్తారు. కాబోయే అమ్మలు ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. అవసరమైతే భర్తపై అధికారికీ కౌన్సెలింగ్ ఇస్తారంట. ప్రసవానికి ముందు, తర్వాత నచ్చినవేళల్లో, ఇంటి నుంచి పనిచేసే వీలు కల్పిస్తున్నారు. సంస్థలో పేరెంట్ నెట్‌వర్కింగ్, పిల్లల పెంపకం, ప్రత్యేక అవసారాలు, కొత్త బాధ్యతలో ఇమడటానికి అవసరమైన శిక్షణ సహా అన్ని రకాల సాయమూ అందుతుందట.

**ఆమెజాన్ :** ర్యాంప్ బ్యాక్ ప్రోగ్రామ్ ద్వారా నచ్చిన వేళల్లో లేదా ఎనిమిది వారాలు కొన్ని గంటలే పనిచేసే వీలు కల్పిస్తోంది.

**ఐసిఐసిఐ :** వర్క్‌హోమ్ పేరుతో ఏడాదిపాటు ఇంట్లోంచి పనిచేసే అవకాశమిస్తున్నారు. మహిళలు పనిరీత్యా వేరే ప్రాంతాలకు వెళ్లాలోస్తే పిల్లల్నీ వెంట తీసుకెళ్లనివ్వడమే కాదు.. ఖర్చూ సంస్థే భరిస్తుందట.

**బైజూస్ :** ప్రసూతిసెలవులతోపాటు అవసరమైతే అదనంగా జీతం లేకుండా 13 వారాల లీవు తీసుకోవచ్చు. మహిళలకు నచ్చిన వేళల్లో పనిచేసే వీలూ కల్పిస్తున్నారు. తిరిగి విధుల్లో చేరినవారికి మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లూ నిర్వహిస్తున్నారు.

ఐబిఎం, జెపి మోర్గాన్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ వంటి సంస్థలెనోవీ.. కొత్త అమ్మ ఈ అదనపు బాధ్యతలతో ఉద్యోగానికి దూరం అవొద్దు. ఆఫీసు పని మరింత భారం కావొద్దన్న ఉద్దేశంతో పని విషయంలో వెసులుబాటు కల్పిస్తున్నాయి. మరికొన్ని సంస్థ ఆరోగ్యమైన ఆహారం, విశ్రాంతి గదులు, మసాజ్ మానసిక నిపుణులతో కౌన్సెలింగ్, కెరియర్‌లో వెనకబడిపోకుండా మెంటరింగ్ వంటిసౌకర్యాలనూ కల్పిస్తున్నాయి. ❑

## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

# చిట్టి పిల్లల కళాఖండాలు..

మనలో చాలా మందికి పిల్లల అల్లరే కనిపిస్తుంది. కానీ ఆ కొంటె మాటలూ, కోతిచేష్టల వెనుక మాటలకు అందని మేధ, కొలతల్లో చెప్పలేనంత ఉల్లాసం దాగి ఉంటాయి. పెద్దయ్యేకొద్దీ చోటుచేసుకునే మాయ, మర్మం, మోసం, లౌక్యం లాంటివేమీ తెలియవు. కానీ దుడుకుతనాలు భరించడం దుర్భరమంటారా? ఊహూ.. సూర్యుడి తాపాన్ని సౌర విద్యుత్తుగా మార్చుకున్నట్టు చిన్నారుల అత్యుత్సాహాన్ని సద్వినియోగం చేసుకునే మార్గాల గురించి ఆలోచించమంటున్నా చైల్డ్ సైకాలజిస్టులు. కొన్ని సూచనలు కూడా చేస్తున్నారు అవేంటంటే.

- మీ పెరట్లో లేదా ఇంటి పక్కన పెద్ద రాయి ఉందనుకోండి. అది అడ్డుగా ఉందని భావించొద్దు ఆ రాతిమీద మీ చిన్నారిని ఏదైనా బొమ్మ లేదా ఆబ్‌స్ట్రాక్ట్ చిత్రం చేయమనండి. అంతే దాన్ని సుందర కళా ఖండంలా తీర్చిదిద్దుతారు. ఆ రాత్రిని హాల్లో అమర్చారంతే చక్కటి షోపీస్‌లా అలరించడం ఖాయం.



- ఆనందించే హృదయం ఉండాలే కానీ పిల్లలు గీసే పిచ్చిగీతల్లో కూడా ఆకర్షణ దోబూచులాడుతుంది. కనుక మీ చిన్నారితో గోడ మీద ఏదైనా బొమ్మ వేయమనండి బొమ్మ బాగుండదేమో, గోడ చెడిపోతుందేమో.. లాంటి భయాలుంటే మూలగదిలో ఒక చిన్న భాగాన్ని ఎంపిక చేసుకోండి. పెయింట్ వేశాక కచ్చితంగా మీకు సంతోషం కలుగుతుంది. అవసరమైతే చిన్నచిన్న సలహాలివ్వొచ్చు. హాల్లోనో, డ్రాయింగ్ రూంలోనో గోడ మీద చిత్రం వేయ మనండి ఇలాంటి పిల్లల మనసును వికసింపచేయడమే కాదు, తమ మీద అమానాన్నలు ఉంచిన నమ్మకంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- పిల్లలను ఎక్కడికి తీసికెళ్లినా అక్కడ దొరికే ప్రకృతి సహజమైన గచ్చకాయల్లాంటివి సేకరించమని చెప్పండి. ఇలా అలవాటు చేస్తే.. సముద్ర ప్రాంతానికి వెళ్లినప్పుడు రకరకాల, రంగురంగుల గవ్వలూ, ఆల్చిప్పలు, శంఖాలు వంటివి పోగు చేసి దండలు, అలంకరణ వస్తువులు తయారుచేస్తారు. చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో చిత్రమైన ఆకులూ, పూలను సేకరించి, లీఫ్ అండ్ ఫ్లవర్ ఇమేజెస్ రూపొందిస్తారు. ప్రకృతి సోయగాలున్నచోట గువ్వలు సందడి చేస్తాయి. ఆ ప్రాంతాల్లో రంగురంగుల పక్షి ఈకలు సేకరించిన బొకే తయారుచేస్తారు. ఇలాంటి గదుల్లో సర్దితే.. ఆ అందమే వేరప్పా ! ❑

# మొదట్లోనే నిరాశపడకండి..

ఎంతో ప్రేమగా మిద్దె తోటల్ని, బాల్కనీ గార్డెనింగ్‌ని ఏర్పాటు చేసుకొని వాటికి చాలా ఖర్చు చేస్తారు కొందరు. అవి మంచి ఫలితానివ్వకపోతే ఊరికే నిరావకు గురవుతారు. కాస్త వేచి చూస్తే.. అవి ఎదగడానికి కాయలూ, పూలూ రావటానికి ఎంత సమయం పడుతుందో తెలుస్తుంది.

- మొక్క ఎదగకుండా చిన్న ఉండి పూలు లేకపోతే దానికి సూర్మరశ్మి తగలట్టేదని తుర్తుంచుకోండి. తగినంత నీరు అందక పోయినా పూలు, మొగ్గలు ఊరికే రాలిపోతుంటాయి.
- తుమ్మెదలు లేక పొరాగసంపర్కం ఆలస్యం అవ్వటం వల్ల కూడా పండ్లు కాయగూరలు ఉండవు. కాబట్టి పెయింట్ బ్రష్‌తో సున్నితంగా పువ్వులన్నింటి లోనూ తడుముతూ ఉండండి. అలాగే తక్కువ మొగ్గలున్నా అది పోషకలోపమున్న మట్టి వల్ల అని గుర్తించి దాన్ని మారుస్తూ ఉండండి.



- కాయలు తక్కువ పరిమాణంలో ఉంటే ముందుగా సూర్యకాంతిని, మొక్క మొదట్లో ఉన్న తేమని గమనించాలి. పొడిబారే మట్టి అయితే దాన్ని ఎక్కువ సార్లు తడపాలి. అలాగే మన వాతావరణా నికి, ఉష్ణోగ్రతకు సరిపడే కాయల, పండ్ల మొక్కల్నే ఎంచుకోవాలి. ❑

# ఆంజనేయస్వామి ఆరాధన


శ్రీరామభక్తుడైన ఆంజనేయ స్వామి ని స్మరిస్తే సకల భూత, ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. స్వామివారి ఆరాధనలో పంచముఖ ఆంజనేయస్వామి ప్రార్థనకు విశిష్టత వుంది. శ్రీ హనుమాన్ మాలా మంత్రాన్ని జపిస్తే అన్ని వ్యాధులు, పీడలు తొలగిపోతాయని పరాశర సంహితలోని ఆంజనేయచరిత్ర వివరిస్తోంది. ఐదు ముఖాల తో వుండే స్వామివారి ఒక్కొక్క ముఖానికి ఒక్కో గుణముంది. హనుమాన్ ప్రధానముఖంగా వుంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్టసిద్ధి కలుగుతుంది. నారసింహునికి అభీష్టసిద్ధి, గరుడునికి సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి వుంటుంది. కుడివైపు చివరన వుండు వరాహ ముఖం దానప్రపత్తిని ఎడమవైపు చివరన వుండే హయగ్రీవ ముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకనే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి.



తుంగభద్ర నదీతీరంలో స్వామి వారి కోసం తపస్సు ఆచరించిన శ్రీరాఘవేంద్రస్వామికి ఆంజనేయస్వామి పంచముఖ ఆంజనేయులు గా ప్రత్యక్షమైనట్లు తెలుస్తోంది. పంచముఖ హనుమాన్‌కు వున్న పదిచేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చేవిపత్తులనుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. ❑

ఆధ్యాత్మికం

# కాకర కర్రీ



**కావాలసినవి :** కాకరకాయలు-అరకేజీ, పచ్చికొబ్బరి తురుము-పావుకేజీ పచ్చిమిర్చి-10(సన్నగా తరగాలి) బెల్లం లేదా బెల్లం పొడి 3 టేబుల్ స్పూన్‌లు. ఉప్పు: టీస్పూన్‌లు, ఉప్పు-టీ స్పూన్ పసుపు- అరటీస్పూన్, కరివేపాకు- 2 రెమ్మలు, నూనె- 5 టేబుల్ స్పూన్‌లు.


**తయారీ :** కాకరకాయలను శుభ్రంగా కడగాలి,చివరలు తొలగించి కాయను నిలువుగా చీల్చాలి. 2. స్పూన్‌తో కాయలోని గింజలను, మెత్తటి భాగాన్ని తీసేయాలి. కాయపై భాగాలను చిన్న ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను మందపాటి పాత్రలో వేయాలి. అందులో బెల్లం, పచ్చిమిర్చి తరుగు, కొబ్బరి తరుము వేసి (నీరు పోయకుండా) సన్న మంట మీద ఉడికించాలి.

- కొద్దిగా వేడెక్కిన తర్వాత పసుపు, నూనె కూడా వేసి కలిపి మూత పెట్టి ఐదు నిమిషాల సేపు ఉడకనివ్వాలి.
- ఆ తరవాత తరచూ కలుపుతూ ఉడికించాలి.
- అవసరం అనిపిస్తే మరికొద్దిగా నూనె వేయాలి. 5. కరివేపాకు వేసికలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి.
- ఈ కేరళ కర్రీ అన్నంలోకి రొట్టెల్లోకి కూడా మంచి కాంబినేషన్. ❑

# నిద్రలోకి జారుకోండిలా..

మన దేశ జనాభాలో 36 శాతం మంది మహిళలు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక ఒత్తిడి, ఆందోళనలతో నిద్రకు దూరమై ఎంతో మంది మహిళలు అనారోగ్యాల జారిన పడుతున్నారు. నిద్రలేమి సమస్యల నుంచి బయటపడి ప్రశాంతమైన నిద్రలోకి జారుకునేందుకు సహకరిస్తుందీ పరికరం.

**ఎలా వాడాలి ..** ఈ మ్యూస్ బ్యాండ్‌ని సాధారణ హెయిర్ బ్యాండ్‌లానే ధరించాలి. స్మార్ట్‌ఫోన్‌తో అనుబసుదానమై పనిచేస్తుందీ పరికరం. యాప్‌లోకి వెళ్లి, నిర్ణీత సమయాన్ని ఎంచుకుని ధ్యానం అనే ఆప్షన్‌లోకి వెళ్తే చాలు. నెమ్మదిగా మనం ధ్యాన్యంలోకి వెళ్లేందుకు సహకరిస్తుంది. అనవసరపు ఆలోచనలు పోగొట్టి, ప్రశాంతంగా నిద్రపట్టేట్టు చేస్తుంది.



# హెడ్‌కోచ్ అయి ఉండి సిగ్గు లేదా!

## కోచ్ వ్యాఖ్యలపై గవాస్కర్ ఆగ్రహం



**లండన్:** టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ ఓటమికి చెత్త బ్యాటింగే కారణమని రాహుల్‌ద్రవిడ్ చెప్పడాన్ని గవాస్కర్ తప్పుపట్టాడు. జట్టు ప్రధాన కోచ్ అయి ఉండి ఇంత నిర్లక్ష్యంగా ఎలా మాట్లాడతాడని విమర్శించారు. టీమిండియా వైఫల్యంలో కోచ్‌ద్రవిడ్ పాత్రకూడా ఉందని ఇలా మాట్లాడేందుకు సిగ్గుండాలని గవాస్కర్‌ఘాటుగా స్పందించాడు. టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని, విదేశాల్లో భారత బ్యాటర్ల సగటు తగ్గడం కొత్తేం కాదని, ఇతర జట్ల బ్యాటర్లుకూడా ఇలాగే విఫలం అవుతున్నారని ద్రావిడ్ అన్న సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం గంగూలీతో మాట్లాడుతూ ద్రవిడ్ ఓటమికి గల కారణాలు వెల్లడించాడు. గవాస్కర్ ఈ వ్యాఖ్యలపై మండిపడుతూ ఇతర దేశాల బ్యాటర్ల సగటు మనకెందుకు టీమిండియాగురించి మాట్లాడుకుంటున్నామని అన్నారు. భారత్‌లో చెలరేగుతున్న బ్యాటర్లు విదేశాల్లో పరుగులుచేయలేకపోతున్నారని చెప్పడం సిగ్గుచేటని గవాస్కర్ ద్రవిడ్‌కు చురకలువేసాడు. టీమిండియాతాజా ఓటమితో హెడ్‌కోచ్‌తోపాటు డ్రెస్సింగ్‌రూమ్‌లోకూడా మార్పురావాలి. ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా విశ్లేషించాలని, ఎక్కడ విఫలం అయ్యామో గుర్తించి సరిదిద్దాలని గవాస్కర్ సూచించాడు.

# గిల్ ఔట్‌పై అంపైర్ రివ్యూ కరెక్టే

## ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్



**లండన్:** ఆస్ట్రేలియాతోజరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో భారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లోశుభ్‌మన్‌గిల్ క్యాచ్‌ఔట్ వివాదస్పదం అయింది. బొలాండ్ వేసిన ఎనిమిదో ఓవర్ మొదటి బంతిని స్లిప్‌లో కామెరూన్‌గ్రీన్ ఎడమవైపు డైవ్‌చేస్తూ ఒంటిచేత్తో క్యాచ్ అందుకున్నాడు. బంతి నేలకు తాకిన తర్వాత గ్రీన్ అందుకున్నట్లు రీప్లేలో స్పష్టంగా కనిపించింది. కానీ థర్డ్ అంపైర్‌కెటిల్‌బరో ఔట్‌గాప్రకటించడంతో గిల్ పెవిలియన్‌కు చేరాడు. ఈక్యాచ్‌గురించి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్ ఐసిసి ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కామెరూన్‌గ్రీన్‌క్యాచ్ అందుకున్నపుడు బంతి నేలను తాకిందని అన్నాడు. ఇదే సమయంలో థర్డ్ అంపైర్ నిర్ణయం కూడా సరైనదేనని అన్నాడు. లైవ్‌లోచూసినపుడు గ్రీన్‌క్యాచ్ సరిగ్గానే అందుకున్నట్లు కనిపించింద.ఇ కానీ మే అన్నీ రీప్లేలు చూసిన తర్వాత బంతిపూర్తిగా చేతిలోకి వచ్చిందా లేదా అనే దానిపై స్పష్టత రాలేదని, వాస్తవానికి బంతిలో కొంతభాగం తాకినట్లు నేనుభావిస్తున్నట్లు చెప్పాడు. బంతినేలను తాకడానికి ముందు ఫీల్డర్‌కు బాల్‌పై పూర్తి నియంత్రణ ఉన్నంతవరకూ అది ఔట్ అని అంపైర్‌భావిస్తాడు. ఇక్కడ సరిగ్గా అదే జరిగి ఉంటుందని అన్నాడు. సాఫ్ట్ సిగ్నల్ లేకున్నా థర్డ్ అంపైర్ అందుకే దీన్ని ఔట్‌గా ఇచ్చారని, ఆతడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని భావిస్తున్నట్లు రికీపాంటింగ్ అన్నాడు.

# వచ్చేసీజన్‌కు సన్‌రైజర్స్ వీరికి గుడ్‌బై!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఘోరంగా విఫలం అయింది. బ్యాటింగ్ బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్‌లోనూ చెత్త ప్రదర్శన చూపించింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు మాత్రమే నమోదుచేసిన సన్‌రైజర్స్ పాయింట్స్ టేబుల్లో చివరిస్థానంలోనిలిచింది. ఐపిఎల్ చరిత్రలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అత్యంత చెత్తప్రదర్శన అని చెప్పాలి. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి ఎనిమిదవ స్థానంలోనిలిచి కొంత గౌరవం దక్కించుకన్న హైదరాబాద్ ఈసారి మరీ దారుణంగా దెబ్బతిన్నది. కెప్టెన్‌తోపాటు హెడ్‌కోచ్‌ను మార్చినా స్టార్ ఆటగాళ్లకు కోట్లు ఖర్చుచేసినా ఆరెంజ్ ఆర్మీ రాతమారలేదు. ఈక్రమంలోనే మయాంక్ అగర్వాల్‌తోపాటు వాషింగ్టన్‌సుందర్, ఉమ్రాన్ మాలిక్, నితీష్‌కుమార్‌రెడ్డిలను వదులుకునేందుకు సన్‌రైజర్స్ సిద్ధం అయింది. విదేశీ ఆటగాళ్ల హ్యారీబ్రూక్, గ్లెన్‌ఫిలిప్స్, ఫజలక్ ఫరూకీ, అకీల హొస్సేన్; మార్కోజాన్సెన్‌లను వదిలేయాలని టీమ్ ఓనర్ కావ్య మారన్‌నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈసీజన్‌లో విఫలం అయిన ఆటగాళ్లను వదిలేసి వేలంలోకి వెళ్లి కొత్త ట్యాలెంట్‌ను దక్కించుకునేందుకు సన్‌రైజర్స్ నిర్ణయించిందని సమాచారం.

# బిసిసిఐ వరల్డ్‌కప్ షెడ్యూలు విడుదల

## అక్టోబరు15న మోతేరా స్టేడియంలో పాక్ వర్సెస్ భారత్




**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ మ్యాచ్‌ల షెడ్యూలుపరంగా పాకిస్థాన్ తొలినుంచీ విభేదిసూవస్తున్నా బిసిసిఐ మాత్రం షెడ్యూలునురూపొందించి అన్ని సభ్యదేశాలకు పంపించింది,. అహ్మదాబాద్‌స్టేడియం పేరుచెపితేనే పాకిస్థాన్ వణికిపోతోంది. బిసిసిఐ మాత్రం అదే వేదికపై దాయాదితో పోరును ప్లాన్‌చేసింది. అక్టోబరు 15న అహ్మదాబాద్ వేదికగా ఈమ్యాచ్ జరుగుతుందని తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు ఇష్టంలేదు. ఫైనల్‌చేరితేనే అహ్మదాబాద్‌లో ఆడతామని, అప్పటివరకూ గుజరాత్‌స్టేడియంలో ఆడేదిలేదని పిసిబిచీఫ్ నజమ్‌సేథీ చెప్పారు. తమ జట్లు చెన్నై, బెంగళూరు, కోల్‌కత్తా స్టేడియంలో ఆడాలని కోరుతున్నదని చెప్పారు. కానీ అందుకు భిన్నంగా బిసిసిఐ పూర్తి షెడ్యూలు విడుదలచేసింది. తన షెడ్యూలును అన్ని దేశాలకు పంపించింది. సెమీఫైనల్స్, ఫైనల్స్‌కోసం వేదికలు ఖరారుకావాల్సి ఉంది. నవంబరు 15,16 తేదీల్లో సెమీస్ జరుగుతాయి. నవంబరు 19న అహ్మదాబాద్‌లో ఫైనల్స్ జరుగుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లమధ్య వచ్చే అక్టోబరు ఐదున తొలిమ్యాచ్ జరుగుతుంది. 2019 ప్రపంచకప్‌లో ఈరెండుజట్లు తలపడ్డాయి. భారత్ తన తొలిమ్యా చ్ అక్టోబరు ఎనిమిదిన ఆస్ట్రేలియాతో ఆడుతుంది. చెన్నైలో ఈమ్యాచ్‌జరుగుతుంది.

ఢిల్లీలో భారత్ అఫ్ఘనిస్తాన్‌తోను, పాకిస్థాన్‌తో అక్టోబరు 15న అహ్మదాబాద్‌లోనూ, బంగ్లాదేశ్‌లో అక్టోబరు 19న పూణెలోను, న్యూజిలాండ్‌తో అక్టోబరు 22న ధర్మశాలలోను అదేనెల 29న లక్నోలో ఇంగ్లండ్‌తోనూ, క్వాలిఫయర్ మ్యాచ్‌లో భారత్ ముంబయిలో నవంబరు రెండోతేదీ, భారత్ సౌతాఫ్రికా మ్యాచ్ నవంబరు 5న కోల్‌కత్తాలోను, క్వాలిఫయర్‌మ్యాచ్ మరోసారి నవంబరు 11వ తేదీ బెంగళూరులోను జరుగుతుంది. పాకిస్థాన్ లీగ్‌మ్యాచ్‌లను ఐదు వేదికల్లో ఆడనుంది. అక్టోబరు ఆరు, 12తేదీల్లో క్వాలిఫయర్‌జట్లతో ఆజట్టు తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరుగుతాయి. ఇక పాకిస్థాన్ ఆస్ట్రేలియాతో అక్టోబరు 20న బెంగళూరు, ఆఫ్ఘనిస్తాన్‌తో 23,అదేజట్టు దక్షిణాఫ్రికాతో 27వ తేదీ చెన్నైలోను, బంగ్లాదేశ్ జట్టుతో కోల్‌కత్తాలో అక్టోబరు 31వ తేదీ మ్యాచ్‌లు ఆడుతుంది. పాకిస్థాన్ న్యూజిలాండ్‌తో నవంబరు ఐదున బెంగలూరులోను, పాకిస్థాన్ ఇంగ్లండ్‌తో నవంబరు 12వ తేదీ కోల్‌కత్తాలోనూ మ్యాచ్‌లు ఆడుతుందని బిసిసిఐ నివేదికను అన్ని సభ్యదేశాలకు పంపించింది.




# ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా హ్యారీ టెక్టార్

**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ఐర్లాండ్‌కు చెందిన హ్యారీ టెక్టార్ సాధించారు. 2023 మేనెల ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా టెక్టార్ ఎంపికయ్యాడు. మేనెలలో టెక్టార్‌తో పోలిస్తే పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రదర్శన మెరుగ్గా ఉన్నప్పటికీ అవార్డు టెక్టార్‌నే వరించింది. టెక్టార్, బాబర్‌తోపాటు బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హొస్సేన్‌షాంటో ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌రేసులో ఉన్నారు. స్వతంత్ర ఐసిసి ఓటింగ్ అకాడమీతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు టెక్టార్‌కే అధిక ఓట్లు వేసి గెలిపించారు. పురుషుల ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుతోపాటు మహిళల విభాగంలోనూ అవార్డు విజేతనుప్రకటించారు. ఈ అవార్డురేసులో శ్రీలంక ప్లేయర్ చమారి ఆటపట్టు, హర్షిత మాధవి, థాయిలాండ్‌క్రికెటర్ థిపోట్సా పుత్తవాంగ్‌లు ఉంటే 19 ఏళ్ల థాయ్‌క్రికెటర్ థిపోట్సా పుత్తవాంగ్‌ఖు ఈ అవార్డు వరించింది. ప్రతినెలలో అత్యుత్తమ ప్రదర్శన చూపించిన ఆటగాళ్లను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఐసిసి ఎంపికచేస్తోంది. మేనెలలో బాబర్ ఆజమక్ న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్ల వన్డేసిరీస్‌లో మూడు వన్డే మ్యాచ్‌ల్లో వరుసగా 54,107, 117 పరుగులుచేసాడు. బంగ్లాదేశ్ క్రికెటర్‌నజ్ముల్ షాంటో ఐర్లాండ్‌తోమూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 44,117,35 పరుగులుచేస్తే ఐర్లాండ్‌క్రికెటర్ హ్యారీ టెక్టార్ బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో 21,140,45 పరుగులుచేసాడు.

# స్లో ఓవర్‌రేట్

## టీమిండియా, ఆసీస్ జట్లకు ఐసిసి ఝలక్

### మ్యాచ్‌ఫీజులో కోత: గిల్‌కుసైతం భారీ జరిమానా




**దుబాయి:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడిన భారత్ ఆస్ట్రేలియా జట్లకు అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి షాక్ ఇచ్చింది. స్లోఓవర్ రేట్ కారణంగా టీమిండియాకు ఐసిసి భారీగా జరిమానా విధించింది. ఓడిపోయిన భారత్‌తోపాటు టోర్నీ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు కూడా కోత తప్పలేదు. భారత్‌కు మ్యాచ్‌ఫీజులో 100శాతం కోత విదించగా ఆసీస్‌కు 80శాతం కోతవిధించింది. ఈమేరకు ఐసిసి సోమవారం ప్రకటించింది. నిర్ణీత సమయానికి టీమిండియా ఐదు ఓవర్లు తక్కువ వేస్తే ఆసీస్ నాలుగు ఓవర్లు తక్కువవేసింది. అలాగే భారత ఓపెనర్‌శుభమన్‌గిల్‌కు కూడా ఐసిసి భారీ జరిమానా విదించింది. గిల్‌కు టీమిండియా మ్యాచ్‌ఫీజుకంటే ఎక్కువవిధించింది. ఏకంగా 115శాతం జరిమానావేసింది. టీమిండియాకు 100శాం మ్యాచ్‌ఫీజు కోతవిధిస్తే గిల్‌కు 115శాతం విధించింది. డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్‌ఖలో రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ ఔట్ అయిన అంశంపై తీవ్రస్థాయిలో దుమారం చెలరేగిన సంగతి తెలిసిందే. రెండో ఇన్నింగ్స్‌లో బోలాండ్ వేసిన ఎనిమిదో ఓవర్‌లో మొదటి బంతిని గిల్ ఎదుర్కొనగా స్లిప్‌లో ఉన్న కామెరూన్‌గ్రీన్‌క్యాచ్‌పట్టాడు. అంపైర్ దాన్ని ఔట్‌గా ప్రకటించాడు.



దానిపై థర్డ్ అంపైర్‌ను ఆశ్రయించగా ఔట్‌గా నిర్ధారించారు. బంతినేలకు తాకినా ఔట్‌గా ప్రకటించడంతో అఫైర్‌నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. గిల్‌సైతం తనదైనశైలిలో అసమ్మతిని వ్యక్తంచేసాడు. రెండు భూతద్దాలను పెడుతూ కళ్లు కనిపించడంలేదా అనేభావం వచ్చేలా ట్వీట్‌చేసాడు. దీనితో శుభమన్‌గిల్‌కోడ్ ఆఫ్ కండక్ట్‌నుబ్రేక్‌చేసాడని మ్యాచ్‌ఫీజులో 15శాతం కోతవేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో గిల్‌పై మొత్తం 115శాతం జరిమానా విధించినట్లయింది.

# భారత్ జిడిపి 3.75 లక్షల కోట్ల డాలర్లు

**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) ఈ యేడాదిలో 3.75 లక్షల కోట్ల డాలర్ల మార్కుకు చేరుకుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇది 2014లో దాదాపు రెండు లక్షల కోట్ల డాలర్ల నుంచి గణనీయంగా పెరిగిందని మంత్రిత్వ శాఖ అధికారిక ట్విట్టర్‌లో ఖాతా ద్వారా వెల్లడించింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ ఇప్పుడు బ్రైట్ స్పాట్‌గా మారిందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ప్రస్తుత ధరలపరంగా జిడిపి 3,737 బిలియన్ డాలర్ల వద్ద ఉంది. మొదటి మూడు స్థానాల్లో వరుసగా అమెరికా 26,854 బిలియన్ డాలర్లు, 19,374 బిలియన్ డాలర్లు, జర్మనీ 4,309 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. భారత్ తర్వాత ప్రస్తుత జిడిపి ధరల ప్రకారం, యుకే 3,150 బిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 2,924 బిలియన్ డాలర్లు, కెనడా 2,089 బిలియన్ డాలర్లు, రష్యా 1,840 బిలియన్ డాలర్లు, ఆస్ట్రేలియా 1,550 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా జూన్ త్రైమాసికానికి సంబంధించి భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 6శాతం నుంచి 6.3శాతానికి పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తాజా ప్రకటనలో అంచనా వేసిన విషయం విదితమే. ఇది గత వారం ఆర్‌బిఐ అంచనా వేసిన 8శాతం కంటే చాలా తక్కువగా ఉంది.




# భారత్‌లో పన్ను చెల్లింపులు శిక్ష వంటిదే: అష్నీర్ గ్రోవర్

**న్యూఢిల్లీ, జూన్ 12:** దేశంలో అమలవుతున్న ఆదాయపు పన్ను విధానంపై భారత్‌పే మాజీ సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పన్ను చెల్లింపు విధానంలో లోపాలు ఉన్నాయన్నారు. టాక్స్ పేయర్లు తాము సంపాదిస్తున్న దాంట్లో 30-40 శాతం పన్ను రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని, ప్రతిగా వారికి ఎలాంటి ప్రయోజనమూ ఉండడం లేదన్నారు.




భారత్‌లో పన్ను చెల్లించడమంటే శిక్షలాంటిదని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పన్ను చెల్లింపు విధానంపై ఇటీవల వేర్వేరు సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. దేశంలో పన్ను చెల్లింపుదారులు పరులకు ఉపయోగపడుతున్నారు. ప్రతిగా వారికంటే ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదు. రూ.10 సంపాదిస్తే అందులో రూ.4 ప్రభుత్వానికి పన్నుగా చెల్లిస్తున్నారు. అంటే యేడాదికి 3-5 నెలల పాటు ప్రభుత్వం కోసం పనిచేస్తున్నారు. అయినా ఎన్నాళ్లు ఇలా ప్రభుత్వానికి ఊడిగం చేయాలి? అయినా పరిస్థితులు అలా ఉన్నాయి కాబట్టి నడుచుకోవాల్సిందే. తప్పదు. ఒక వ్యాపారవేత్తగా చెబుతున్నా, వ్యాపారులకు పన్ను నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసు. కానీ ఉద్యోగుల పరిస్థితి అలా కాదు. వారి ఆదాయం మూలం వద్దే కోత పడుతుంది. దీనికి తోడు 18 శాతం జిఎస్‌టి చెల్లిస్తున్నారు. కాబట్టి దేశంలో పన్ను చెల్లించడమంటే ఓ శిక్షే అని అష్నీర్ గ్రోవర్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ తానే గనుక రాజకీయ నాయకుడిని అయితే ఆదాయపు పన్ను విధానంలో మార్పులు తీసుకొస్తానని అష్నీర్ అన్నారు. 30-40 శాతం పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం టాక్స్‌పేయర్లకు తిరిగి ఏమీ ఇవ్వడం లేదు. అందుకే వారు పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు. ప్రతి ఒక్కరూ 10-15 శాతం పన్ను చెల్లించేలా చూడాలి. అప్పుడు ప్రతి ఒక్కరూ పన్ను చెల్లిస్తారు. దాని వల్ల ఇప్పటికంటే ప్రభుత్వానికి ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుంది అని గ్రోవర్ అన్నారు.

# పసిడి ధరల్లో అనిశ్చితి


**ముంబై, జూన్ 12:** పసిడి ధరలు సోమవారం కాస్త తగ్గాయి. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై రూ.100, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ.110 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,400, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,450గా నమోదైంది. హైదరాబాద్‌లో మాత్రమే కాకుండా వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్‌లో కూడా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,450లుగా ఉన్నాయి. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,550, 24క్యారెట్ల ధర రూ.60,600లుగా ట్రేడవుతున్నాయి. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,450గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,450లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 60,500 రూపాయలుగా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర 55,400 రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర 60,450 రూపాయలుగా ట్రేడవుతోంది.



చెన్నైలో 22క్యారెట్లధర 55,800రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,900 రూపాయలుగా ప్రస్తుతం ట్రేడవుతోంది.


# వడ్డీరేట్లు పెంచిన ప్రైవేట్ బ్యాంకులు

**న్యూఢిల్లీ, జూన్ 12:** దేశంలో ఇప్పటికీ అనేక మంది తమ డబ్బును దాటుకునేందుకు ఎక్కువగా బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారు. సాధారణంగా బ్యాంకులు 7 రోజుల నుంచి 10 సంవత్సరాల కాలానికి టర్మ్ డిపాజిట్లను ఆఫర్ చేస్తున్నాయి. గతవారం నిర్వహించిన మానిటరీ సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు లేకుండా కొనసాగిస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఈ తరుణంలో దేశంలోని టాప్-5 ప్రైవేట్ బ్యాంకులు ఆఫర్ చేస్తున్న వడ్డీరేట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ కస్టమర్లకు మూడు శాతం నుంచి 7.25శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. 55 నెలల నుంచి 10 సంవత్సరాల వ్యవధి కాలానికి చేసే డిపాజిట్లపై బ్యాంకు అత్యధికంగా 7.25శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 7.75శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. ఐసిఐసిఐ బ్యాంకు సాధారణ కస్టమర్లకు ఏడు రోజుల నుంచి 10 యేళ్ల కాల వ్యవధిలో మూడు శాతం నుంచి 7.10 శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. 15-18 నెలలలోపు, 18 నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు గరిష్టంగా 7.10 శాతం వడ్డీని అందిస్తోంది. యాక్సిస్ బ్యాంకు సాధారణ కస్టమర్లకు 3.50 శాతం నుంచి 7.10 శాతం మధ్య వడ్డీరేట్లను అంది స్తోంది. యేడాది నుంచి 18 నెలల కాలవ్యవధికి 7.10శాతం అత్యధిక వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. ఎస్‌బ్యాంకు సాధారణ కస్టమర్లకు 7 రోజుల నుంచి 10 యేళ్ల వరకు 3.25శాతం నుంచి 7.75శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. అత్యధికంగా 7.75 శాతం 10 నెలల నుంచి 36 నెలల కంటే తక్కువ వ్యవధిలో అందించబడుతుంది. కోటాక్ మహీంద్రా బ్యాంకు 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు సాధారణ కస్టమర్లకు 2.75శాతం నుంచి 7.20 శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. యేడాది నుంచి రెండేళ్లలోపు కాలానికి అత్యధికంగా 7.20శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా పరిమిత శ్రేణిలో కదలాడాయి. మరోవైపు ఈ వారం ప్రారంభం కానున్న అమెరికా ఫెడ్ సమావేశాల నేపథ్యంలో మార్కెట్లు అప్రమత్తంగా వ్యవహరించాయి. చివరికి సెన్సెక్స్ 99.08 పాయింట్లు పెరిగి 62,724.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 38.10 పాయింట్లు పెరిగి 18,601.50 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, మారుతిసుజుకి, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కెనడాలోని పలు ప్రాజెక్టుల పూర్తి కోసం ఫండ్‌మోర్‌తో కోఫోర్జ్ భాగస్వామ్యం కుదుర్చుకొంది. కోఫోర్జ్ షేరు సోమవారం 2.26 శాతం పెరిగి 4,507.60 రూపాయల వద్ద నిలిచింది. మీరా ఇండస్ట్రీస్‌కు 5.7 కోట్ల రూపాయల విలువ చేసే ఆర్డర్ లభించింది. దీంతో ఈ షేరు విలువ 6.56 శాతం పెరిగి 49.70 రూపాయల వద్ద నిలిచింది.




# వాణిజ్యం

## పిఎన్‌బికి గోల్డెన్ ఇయర్: మేనేజింగ్ డైరెక్టర్!

**న్యూఢిల్లీ, జూన్ 12:** సరైన వ్యూహం, స్థిరమైన దృష్టి ద్వారా ప్రభుత్వరంగ పంజాబ్ నేషనల్ బ్యాంకుకు ప్రస్తుత ఆర్థికసంవత్సరం 'గోల్డెన్ ఇయర్'గా మారనుందని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ కుమార్ గోయెల్ అన్నారు. 2023-24లో బ్యాంకు లక్ష్యం స్థిరమైన, లాభదాయకమైన వృద్ధిని సులభతరం చేసేందుకు సామర్థ్యాన్ని పెంచే పనిలో ఉందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో కాసా( కరెంట్ అకౌంట్ సేవింగ్స్ అకౌంట్) వాటాను పెంచడం, ముఖ్యంగా రిటైల్, అగ్రి, ఎంఎస్‌ఎంఇ విభాగాల్లో క్రెడిట్ వృద్ధిని సాధించడం, రికవరీలను పెంచి ఆస్తి నాణ్యతను మెరుగుపరచడం వంటి చర్యలతో పాటు వసూళ్ల సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిసారిస్తున్నామని అతుల్ కుమార్ వివరించారు. అంతేకాకుండా బ్యాంకు వ్యాపార వృద్ధి కోసం డిజిటలైజేషన్, వినియోగదారుల సేవలను పెంచి, ఉత్పాదతకను మెరుగుపరుస్తామన్నారు. ఈ యేడాది మార్చితో ముగిసిన 2022-23 ఆర్థిక ఇయర్‌లో బ్యాంకు రిటైల్, అగ్రి, ఎంఎస్‌ఎంఇలతో పాటు 35 కంటే ఎక్కువ విభాగాలను డిజిటలీకరణ చేపట్టామని, ట్యాబ్ బ్యాంకింగ్ ద్వారా కాసాను గణనీయంగా పెంచామని ఆయన పేర్కొన్నారు.

## యుఎఇతో భారత్ బంధం పటిష్టం..

**న్యూఢిల్లీ, జూన్ 12:** ఒక దేశఆర్థికాభివృద్ధిలో విదేశీ పెట్టుబడుల ప్రాముఖ్యత ఎంతో ఉంటుంది. వివిధ దేశాల నుంచి ఇండియాలోకి భారీగా ఎఫ్‌డిఐలు తరలి వస్తుంటాయి. గతయేడాది మేలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో మన దేశం సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేసింది. తద్వారా 2022-23 మధ్యకాలంలో ఇండియాలో నాల్గవ అతిపెద్ద పెట్టుబడిదారుగా ఆ దేశం ఉద్భవించింది. గత ఆర్థిక సంవత్సరంలో యుఎఇ నుంచి ఇండియాకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మూడు రెట్లు పెరిగాయి. 2021-22లో 1.03 బిలియన్లుగా ఉన్న ఈ మొత్తం 3.35 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం డేటా చెబుతోంది. 2021-22లో ఏడవ స్థానంలో ఉన్న యుఎఇ, 2022-23లో నాల్గవ స్థానానికి చేరినట్లు తెలిపింది. 2023లో 17.2బిలియన్ల పెట్టుబడితో భారత దేశంలో సింగపూర్ అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉంది. మారిషస్ 6.1బిలియన్ డాలర్లతో మరియు యుఎస్ 6 బిలియన్ డాలర్లతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మన దేశంలో యుఎఇ పెట్టుబడులు ప్రధానంగా సేవలు, సముద్ర రవాణా, విద్యుత్ మరియు నిర్మాణ రంగాల్లో ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.